సోమవారం గత వారంరోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 164 పేజీలు: 12 వెల: 6.50

## ఇక నిమిషకు రక్ష 'బ్లడ్ మనీ' ఒక్కటే


పగలు తేనెలూరే మాటలు.. రాత్రి బాంబు దాడులు

9లో



## అలనాటి మేటి నటి, 'పద్మభూషణ్'
# బి. సరోజాదేవి ఇక లేరు
### తెలుగు, కన్నడం, హిందీలోనూ అధిక చిత్రాలు

**బెంగళూరు, జులై 14:** బహుభాషా నటి బి. సరోజాదేవి వృద్ధాప్యసమస్యలతో సతమతం అవుతూ కన్ను మూసారు. మల్లేశ్వరంలోని తన నివాసంలో ఆమె స్పృహ కోల్పోయి ఉన్న స్థితిలో ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే వైద్యులు ఆమె చనిపోయినట్లు ప్రకటించారు. కన్నడ,తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సుమారు 200కిపైగా చిత్రాల్లో సరోజాదేవి నటించారు. చతుర్భాషా తారే (నాలుగుభాషల నటి) అన్న టైటిల్‌ను మొట్ట మొదటి కన్నడ నటిగా ఆమె గెలిచారు. 1953లో ఆమె మొదటి సారిగా శ్రీరామ పూజాచిత్రంతో రంగప్రవేశంచేసారు. మహాకవి కాళిదాస చిత్రంతో ప్రాచుర్యం >>2



## గోవా గవర్నర్‌గా
# అశోక్ గజపతిరాజు
### హర్యానా, లడఖ్‌కూ కొత్త గవర్నర్ల నియామకం

**విజయవాడ.జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి సీనియర్‌నేత, కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతి రాజును గోవా గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు.మూడురాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. హర్యానా గవర్నర్‌గా ఆషిమ్ కుమార్ ఘోష్ నియమితలయ్యారు. లడాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయనస్థానంలో కవీందర్ గుప్తాను నియమించారు. ఈ మేరకురాష్ట్రపతి భవన్ నుంచి ప్రకటన వెలువడింది.వారు బాధ్యతలు స్వీకరించిన తేదీల నుంచే ఈ నియామకాలు అమలులోకి >>2

## జల వివాదాలపై రేపు
# చంద్రబాబు,రేవంత్ భేటీ
### కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో చర్చలు


**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లోని జల వివాదాలపై చర్చించి, పరిష్కరించే దిశలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ అడుగులు ముందుకు వేసింది.పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్‌తో సహా జలవనరులకు సంబంధించి వివిధంశాలపై చర్చించేందుకు ఏపీ,టీజీ సీఎం ఆహ్వానం పంపించింది. ఈ 16న మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఢిల్లీలోని శ్రాంశక్తిభవన్ వేదికగా నిర్వహించనున్న సమావేశానికి వచ్చేందుకు వీలవుతుందా?లేదా? అనేది తెలియజేయాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఇద్దరు ముఖ్యమంత్రులను కోరింది. ఇందుకు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ బేటీ జరిగితే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొంటారంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం, బుధవారం ఢిల్లీలో పర్యటించనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 16, 17 తేదీల్లో ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం.

ఇద్దరు సీఎంలు 16వ తేదీ ఢిల్లీలోనే ఉంటారు. ఈ తరుణంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సమావేశానికి ఇద్దరూ వచ్చేందుకు వీలవుతుందీ, లేనిదీ తెలియజేయాలని సమాచారం పంపించింది. అలాగే చర్చించాల్సిన జల అంశాలకు చెందిన అజెండా వివరాలను కూడా ముందుగానే తమ మంత్రిత్వశాఖకు పంపాలని కూడా సూచించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన కేంద్రజలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో భేటీ అయ్యారు.

పోలవరం ఎడమ, కుడి కాలువల నిర్మాణానికి చేసిన ఖర్చును రీయింబర్స్ చేయాలని, పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతూనే పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200టీఎంసీల వరద నీరు గోదావరిలోని పోలవరం నుంచి బనకచర్లకు పంపేందుకు లింక్ కెనాల్‌ఏర్పాటుపై చర్చించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఏపీకరువు రహితంగా మారడంతో పాటు 80లక్షల మందికి తాగునీరు అందిస్తుందని వివరించారు. 3లక్షల హెక్టార్ల నూతన ఆయకట్టు ఏర్పడుతుందని అన్నారు. 9.14 లక్షల హెక్టార్లకు ఆయకట్టు స్థిరీకరణ జరుగు >>2

# ఫైబర్‌నెట్‌ను గాడిన పెడదాం

### వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత ప్రభుత్వం
### కొత్త విధానాలతో కనెక్షన్లు పెంచుకోవాలి
### భారత్ నెట్‌తో ఫైబర్‌నెట్ అనుసంధానం
### సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ, జూలై 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా 2014-19 మధ్య తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును గత ప్రభుత్వ సర్వనాశనం చేసిందని. దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం సచివాలయంలో అధికారులతో సిఎం సమీక్ష నిర్వహించారు.ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బ తిందని సిఎం అన్నారు. 2019లో 8.70 లక్షల కనెక్షన్‌లు ఉండగా వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం అని సిఎం గుర్తు చేశారు.

నాడు కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపామని సీఎం చంద్రబాబు అన్నారు. 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం, కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగుల కోసం సంస్థలో లేని పోస్టులు సృష్టించింది. 130 మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో వందల,వేల మందిని నియమించి పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడింది. దీనికి కారణమైన వారిని గుర్తించాలి. నాటి నియామకాలపై విచారణ జరిపి అన్ని వివరాలు వెలుగులోకి తీసుకురావాలి. ఇదే సమయంలో నాటి తప్పులను సరిదిద్ది భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి అని సిఎం అన్నారు. ప్రస్తుతం 4,53,525 వరకు ఉన్న కనెక్షన్లను, తిరిగి 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని సిఎం సూచించారు. భారత్‌నెట్‌తో ఏపీ ఫైబర్ నెట్‌ను అనుసంధానించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఏపీ ఫైబర్‌నెట్‌కు 2025నుండి 2035 వరకు రూ.1,900కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల ఫైబర్ నెట్‌వర్క్‌ను లీనియర్‌నుంచి రింగ్ ఆర్కిటెక్చర్‌కు మార్చేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. 480 కొత్త గ్రామ పంచాయతీలకు రింగ్ ఆర్కిటెక్చర్‌తో కనెక్టివిటీ కల్పిస్తారు. ఇందుకోసం మొత్తం రూ.430 కోట్లు కేంద్రం ఇస్తుంది. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

రాష్ట్ర స్థాయి పెట్టుబడి వ్యయం, నిర్వహణ వ్యయం పైనా సమీక్షలో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించారు. 2014-19లో రూ. 149కి ట్రిపుల్ ప్లే (ఫోన్ + ఐపిటీవీ + ఇంటర్నెట్) ద్వారా 150 ఛానెళ్లతో సేవలు అందించగా, 2019-24లో >>2



## మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డికి
# 14 రోజుల రిమాండ్

**గూడూరు, జూలై 14, ప్రభాతవార్త:** అక్రమ మద్యం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి 14 రోజులు రిమాండ్ విధించారు. సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు భారీ బందోబస్తు నడుమ గూడూరు అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుపరిచారు. సుమారు గంటపాటు ఈ కేసుకు సంబంధించి న్యాయమూర్తి సులోచనారాణి వాదనలను విని 14రోజులపాటు రిమాండ్ విధించారు. ప్రభుత్వం తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మినారాయణ, గోవర్ధన్ రెడ్డి తరుపున న్యాయవాదులు రామిరెడ్డి రోజారెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి వాదించారు. ఇప్పటికే గోవర్ధన్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, అక్రమ మైనింగ్ కేసు విషయంలో ఇతను నెల్లూరులోని జిల్లా జైలులో రిమాండ్లో ఉన్నారు. గోవర్ధన్ >>2

## ఎపి స్పేస్ పాలసీని ప్రకటించిన సర్కార్

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ (4.0)ను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. అంతరిక్ష ప్రాజెక్టుల విభాగంలో పెట్టుబడులను ఆకర్షించే వీలుగా ఈ పాలసీని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పెట్టుబడిదారులకు సాయం అందించేందుకు ఎపి స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించింది. పాలసీలో రాష్ట్రంలో స్పేస్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుకూల అంశాలు ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. హైదరాబాద్ బెంగళూరు ఇండిస్ట్రియల్ కారిడార్ పరిధిలో శ్రీ సత్యసాయి జిల్లాలో ఒక స్పేస్ సిటీని అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు తెలిపింది. ఇది అంతరిక్ష రంగంలో పరిశోధన, డిజైన్, ఆవిష్కరణ, నమూనాల తయారీకి కేంద్రంగా మారుతుందని పేర్కొంది. తిరుపతి జిల్లాలోని కాళహస్తి సమీపంలో స్పేస్ సిటీని ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపింది. ఈ రంగంలో మైక్రో, స్మాల్, మీడియం ప్రాజెక్టులకు ఇచ్చే సబ్సిడీ వివరాలను పాలసీలో పేర్కొంది. విద్యుత్ సబ్సిడీ, 100శాతం ఎస్‌జిఎస్‌టి, >>2

# అక్రమ మద్యానికి ఇక చెక్
### లిక్కరు పాలసీలో పారదర్శకత, ఎక్కడా లేని విధంగా మద్యం ధరల తగ్గింపు: సిఎం చంద్రబాబు



సోమవారం సచివాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

**అమరావతి,జూలై 14:** మద్యం విధానంలో పారదర్శకతే ప్రధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎలాంటి రాజీ లేదని ఆయన తేల్చి చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో అబ్కారీ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం విక్రయాలు మాత్రమే జరగాలని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. ప్రజల ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రజారోగ్యంపై ప్రభావం పడకుండా నాణ్యమైన మద్యాన్ని మాత్రమే విక్రయించేలా చూడాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున నకిలీ బ్రాండ్ల విక్రయాలు ఆంధ్రప్రదేశ్ లో జరిగాయని తద్వారా ప్రజల ఆరోగ్య పాడైందని అన్నారు. నకిలీ మద్యం బ్రాండ్ల కారణంగా ట్రేడ్ డైవర్ట్ అయ్యిందని తద్వారా రాష్ట్రం ఆదాయం కోల్పోయిందని అన్నారు. అదే సమయంలో ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతిందని సీఎం అన్నారు. 2014 నుంచి 19 మధ్య అమలైన మద్యం పాలసీ ఎలా ఉంది. గత ప్రభుత్వ హయాంలో అమలుచేసిన విధానం పై అధ్యయనం చేసి నివేదికను ప్రజల ముందు ఉంచాలని సీఎం స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేసిన నూతన మద్యం పాలసీతో ఏపీ రెవెన్యూ పెరిగిందని స్పష్టం చేశారు. గతంలో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ఆదాయం ఇప్పుడు రికవరీ వచ్చిందని అన్నారు. గతంలో జే బ్రాండ్ల కారణంగా గంజాయికి, డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని ప్రజారోగ్యంపై తీవ్రంగా ప్రభావం పడిందని అన్నారు. అలాగే స్వార్థం కోసం గత పాలకులు తెచ్చిన >>2

## నాలుగు విమానాశ్రయాల అభివృద్ధికి
# వెయ్యి కోట్ల రుణం

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా నాలుగు విమానాశ్రయాల అభివృద్ధికి రూ.1000 కోట్లు రుణం తీసుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ కు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది చేసింది. హడ్కో ద్వారా తీసుకోనున్న వెయ్యి కోట్ల రుణానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తూ ఆదేశాలిచ్చింది.కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధి కోసం ఈ రుణాన్ని వినియోగించనున్నారు. భూసేకరణ, మౌలిక సదుపాయాల ఖర్చులు, వయబులిటీ గ్యాప్ ఫండ్, అత్యవసర వినియోగం కోసం రుణాన్ని వినియోగించుకోవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర మౌలిక సదుపాయాలు,పెట్టుబడి విభాగం కార్యదర్శి ఎన్.యువరాజ్ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం 7 విమానాశ్రయాలు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం విమానాశ్రయాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్‌పోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉండగా పుట్టపర్తిలో ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ ఉంది. వీటికితోడు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమవుతోంది. అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరో 7 కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని అన్నవరం, ఒంగోలులో నూతన ఎయిర్ పోర్టులను నిర్మించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు ఎయిర్‌పోర్టుల విస్తరణ, నిర్మాణం, కొత్త విమానాశ్రయాల కట్టడంపై ఇప్పటికే సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అందులో భాగంగా నేడు కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధి కోసం వెయ్యి కోట్ల రుణం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌కు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఏపీలో రెండు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సర్కార్ సన్నాహాలు ప్రారంభించింది. వీటిలో ఒకటి రాజధాని అమరావతిలో కాగా, మరొకటి శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఇందుకు సంబంధించి ప్రీఫీజిబిలిటీని పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల నివేదిక (టీఈఎఫ్ఆర్) రూపొందించేందుకు కన్సల్టెంట్ల నియామకానికి ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ) టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి చేసింది. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అనుకూలమో కూడా కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో తెలిపింది. శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయాన్ని ఈశాన్య దిశలో, నగరానికి 70 కిలోమీటర్ల దూరంలో, సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ఏపీఏడీసీ వివరించింది. ఈ రెండు ఎయిర్‌పోర్టుల నిర్మాణం, నిర్వహణను ప్రభావితం చేసే సాంకేతిక, ఆర్థిక అంశాలను కన్సల్టెన్సీ సంస్థలు గుర్తించాలని పేర్కొంది. తాజా >>2

# అంతరిక్షం నుండి నేడు భూమిపైకి శుక్లా



### మిగిలిన వ్యోమగాములతో కాలిఫోర్నియాకు రాక
### వ్యోమనౌక అన్‌డాకింగ్ సక్సెస్

**న్యూయార్క్,జూలై 14:** యాక్సి ఎం-4 మిషన్‌కింద అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశుశుక్లా మరో ముగ్గురు వ్యోమగాములు మరికొన్ని గంటల్లోనే భూమికి చేరుకోనున్నారు. అంతరిక్ష కేంద్రంతో శుభాంశుబృందాన్ని తీసుకువస్తున్న డ్రాగన్ వ్యోమ నౌక అన్‌డాకింగ్ ప్రక్రియ విజయవంతం అయింది. పలు కసరత్తుల అనంతరం >>2

# తగలబడిందా! తగలబెట్టారా?

### తిరుపతిలో మంటల్లో హిసార్ ఎక్స్‌ప్రెస్ రైలు
### ఒకబోగీ పూర్తిగా దగ్ధం.. రెండు బోగీలకు పాక్షికంగా నష్టం
### రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలపై ప్రమాదం




మంటల్లో దగ్ధమైన హిసార్ ఎక్స్‌ప్రెస్‌రైలుబోగీ, మంటలు అదుపుచేస్తున్న రైల్వే సిబ్బంది

**తిరుపతి,జూలై 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి రైల్వేచరిత్రలోనే ఇంతవరకూ ఎన్నడూ జరగని రీతిలో సోమవారం మధ్యాహ్నం రైల్వేస్టేషన్‌కు సమీపంలోని చింతలచేనుప్రాంతంలో పట్టాలపై షంటింగ్‌లో (పూర్తిగా ఆగిపోయిన)ఉన్న హిసార్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌రైలు (04717)బోగీల్లో మంటలు వ్యాపించాయి. రైలు ఇంజిన్‌కూడా ఆపివేసిన సమయంలో అకస్మాత్తుగా మధ్యాహ్నం సమయంలో మంటలు చెలరేగడంతో అక్కడ ఏం జరుగుతుందో తెలియని ఆందోళనకర పరిస్థితి నెలకొంది. మంటలు ఒక్కసారిగా భారీగా వ్యాపించడంతో హిసార్ ఎక్స్‌ప్రెస్ ఇంజిన్‌కు వెనుకనే ఉన్న స్లీపర్‌క్లాస్ బోగీల్లో ఒకటి పూర్తిగా దగ్ధమైంది. పక్కనే ఉన్న మరో రెండు బోగీలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ రైలుకు పక్కనే మరో పట్టాలపై ఆగిఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజిన్‌వైపు మంటలు వ్యాపించాయి.అయితే అక్కడ రైల్వేసిబ్బంది అప్రమత్తమై అగమేగాలపై అగ్నిమాపకపరికరంతో మంటలు పూర్తిగా ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే రాజస్థాన్ నుండి వచ్చే హిసార్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులను సోమవారం ఉదయం 11.50 >>2

## ద.మ. రైల్వే అదనపు జిఎంగా
# సత్య ప్రకాష్
### సిఎఒ కన్‌స్ట్రక్షన్ రణధీర్‌రెడ్డి
### రైల్వే బోర్డు ఆదేశాలు జారీ

**గుంతకల్లు రైల్వే, జూలై 14,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా భారతీయ రైల్వే ఇంజనీరింగ్ సర్వీసెస్ క్యాడర్‌కు చెందిన సత్యప్రకాష్‌ను,నిర్మాణాల విభాగం ముఖ్యపరిపాలన అధికారిగా ఎం. రణధీర్‌రెడ్డిలను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే సోమవారం ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం అదనపు జీఎంగా పనిచేస్తున్న నీరజ్ అగర్వాల్ ఈ నెల 31న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో సిఏఓ కన్స్‌ట్రక్షన్స్‌గా పనిచేస్తున్న సత్యప్రకాష్‌ను అదనపు జీఎంగా నియమించారు. >>2



సోమవారం ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో శివభక్తులు 'కన్వర్ యాత్ర' నిర్వహించిన దృశ్యం

### నివాసాల నిర్మాణం కోసం రూ.524.70 కోట్లకు

# పరిపాలనా అనుమతి

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల (ఐఎఎస్) అధికారుల నివాసాల కోసం 18 టవర్లలో ఇంకనూ చేపట్టాల్సిన పనుల కోసం రూ.524.70 కోట్లు మొత్తానికి పరిపాలనా అనుమతి ఇస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. 12 అంతస్తుల భవనంలో 432 అపార్ట్‌మెంట్ యూనిట్లతో కూడిన బహుళ అంతస్తుల క్వార్టర్స్‌లో ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్, విద్యుత్, ప్లంబింగ్, శానిటరీ ఫిక్చర్‌లు, అగ్నిమాపక నిబంధనల అంశాలు లిఫ్ట్‌లు, భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నారు. సిఆర్‌డిఎ ఈ పనులను చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో సూచించారు.ఇప్పటికే ఈ నివాస భవనాల నిర్మాణం చాలా వరకు పూర్తయింది. ఏపీ అసెంబ్లీ స్పీకరు అయ్యన్నపాత్రుడు నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాస భవనాలను పరిశీలించారు.త్వరలో ఇవి అందుబాటులోకి వస్తాయని ప్రకటించారు.

# సరోజాదేవి ఇకలేరు

>> పొందారు. కన్నడభాషలోని మొట్టమొదటి రంగుల చిత్రం అమరశిల్పి జకనాచారిలో హీరోయిన్‌పాత్రను పోషించి అందరి దృష్టిని ఆకర్షించారు. అలాగే స్వాతంత్ర్య సమరయోదుడు కిట్టూర్ రాణి చెన్నమ్మ పాత్రపోషించి శక్తివంతమైన హీరోయిన్‌గా నిలిచారు. తమిళంలో సరోజాదేవి జగమెరిగిన నటిగా గుర్తింపుపొందారు.ఎంజి రామచంద్రన్‌తో 26 చిత్రాల్లో నటించారు. అలాగే శివాజీ గణేశన్, జెమిని గణేశన్‌లతోకూడా అనేక చిత్రాల్లో ఆమె కీలకపాత్రలుపోషించారు. ఇక తెలుగు భాషాపరంగాచూస్తే అక్కినేని నాగేశ్వరరావు,ఎన్టీరామారావులతో అనేక సినిమాల్లో కలిసి పనిచేసారు. దిలీప్‌కుమార్, రాజేంద్రకుమార్, షమ్మీకపూర్, సునీల్‌దత్ వంటి ప్రముఖ హిందీనటులతో కలిసి నటించిన సరోజాదేవి మరణం చలనచిత్ర రంగానికి తీరని లోటు అని ఆమె అభిమానులు పేర్కొంటున్నారు. చలనచిత్ర నటనా రంగంలోసరిహద్దులు చెరిపేసిన చతుర్భాషా నటిగా ఆమెకు బిరుదు లభించింది. 1967లో శ్రీహర్షనను వివాహంచేసుకున్నారు. ఆయన 1986లో చనిపోయారు.ఆమెకు ఇద్దరు పిల్లలు. భారత ప్రభుత్వంనుంచి 1969లో పద్మశ్రీ, 1992లో పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. వొక్కలింగ కుటుంబంలో నాలుగో కుమార్తెగా ఆమె జనినమంచారు. మైసూర్‌పోలీస్ అధికారి భైరప్ప,రుద్రమ్మలకు ఆమె జన్మించారు.

# నేడు భూమిపైకి

>> భూవాతావరణంలోకి ప్రవేశిస్తున్నది. ఈ వ్యోమనౌక 21 గంటలు ప్రయాణించి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరానికి చేరువలో సముద్రజలాల్లో దిగుతుంది. అనంతరం వారిని అక్కడినుంచి క్వారంటైన్‌కు తరలిస్తారు. సుమారు వారంరోజులపాటు వ్యోమగాములు ఫ్లైట్ సర్జన్ పర్యవేక్షణలోనే ఉంటారు. యాక్సియం-4 మిషన్‌లోభాగంగా శుభాంశు బృందంగత నెల 25న నింగిలోకి దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. 28 గంటలప్రయాణం తర్వాత ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించింది. సుమారు 18 రోజులపాటు ప్రయోగాలుచేసిన ఈబృందం మంగళవారం భూమికి చేరుతోంది. ఖగోళంలోని జీరోగ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగేనష్టంపై శుక్లా అధ్యయనంచేసారు. ఖగోళంలో మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక విడియోను భారత విద్యార్థులకోసం రూపొందించారు. మానసిక ఆరోగ్యంపైనే పలు అధ్యయనాలు చేసారు.



# పోరాడి ఓడిన భారత్

### 22 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌దే విజయం

**లార్డ్స్(లండన్), జూలై 14:** ఇంగ్లండ్ వేదికగా లార్డ్స్ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగిన మూడో టెస్టులో టీమిండియా ఓటమిపాలైంది. 22 పరుగుల తేడాతో భారత్‌పై ఇంగ్లండ్ విజయం సాధించింది. టీమిండియా తరఫున ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చేసిన ఒంటరి పోరాటం వృథా అయ్యింది. ఈ మ్యాచ్‌లో విజయంతో ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో 21 తేడాతో ఆధిక్యంలోకి ఉన్నది. బెన్ స్టోక్స్ నేతృత్వంలోని జట్టు లీడ్స్ టెస్ట్‌లో భారత్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించింది. శుభ్‌మన్ నేతృత్వంలోని భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 336 పరుగుల తేడాతో గెలిచింది. లార్డ్స్ టెస్ట్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో పది వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. జోరూట్ (104), జేమీ స్మిత్ (51), బ్రైడాన్ కార్స్ (21) పరుగులు చేశారు. టీమిండియా సైతం తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కేఎల్ రాహుల్ (100), రిషబ్ పంత్ (74), రవీంద్ర జడేజా (72) పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 192 పరుగులకు కుప్పకూలింది. టీమిండియాకు 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారతజట్టు కేవలం 170పరుగులకే ఆల్ అవుట్‌అయ్యింది. రవీంద్ర జడేజా (61నాటౌట్), కేఎల్ రాహుల్ (39) మినహా ఎవరూ రాణించలేదు. జడేజా బుమ్రా, సిరాజ్‌తో కలిసి టీమిండియాను గెలిపించేందుకు కష్టపడ్డా అతని శ్రమ అంతా వృథా అయ్యింది. 74.5 ఓవర్‌లో షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సిరాజ్ అవుట్ అవడంతో టీమిండియా పోరాటం ముగిసింది. షోయబ్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ,బంతి బ్యాట్‌పై నుంచి క్రీజులో పడి స్టంప్స్‌ను తాకింది. బంతి వికెట్లను తాకడంతో సిరాజ్ సైతం షాక్‌కు గురయ్యాడు. దాంతో ఇంగ్లండ్ ప్లేయర్స్ సంబరాల్లో మునిగిపోగా టీమిండియా ప్లేయర్స్ అంతా షాక్ అయ్యారు. ఇక ఇంగ్లండ్‌భారత్ మధ్య నాలుగో టెస్ట్ ఈనెల 23,27 తేదీల మధ్య మాంచెస్టర్‌లో ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో జరుగుతుంది.

## ప్రముఖ మోడల్ సాన్‌రేచల్‌గాంధీ ఆత్మహత్య

**పుదుచ్చేరి,జూలై 14:** పుదుచ్చేరికి చెందిన ప్రముఖ మోడల్, సోషల్ మీడియా పర్సనాలిటీ సాన్ రేచల్ గాంధీ (26) ఆత్మహత్య చేసుకున్నారు. ఏడాది క్రితం వివాహం చేసుకున్న రేచల్ పుదుచ్చేరి కారామణికుప్పంలోని ఆమె నివాసంలోనే ఆత్మహత్యకు పాల్పడ్డారు. భారతీయ సినిమా, ఫ్యాషన్ పరిశ్రమలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించడంలో రేచల్ ముందున్నారు. 2022లో ఆమె మిస్ పుదుచ్చేరి టైటిల్‌ను గెలుచుకున్నారు. అలాగే మిస్ బెస్ట్ యాటిట్యూడ్ 2019, మిస్ డార్క్ క్వీన్ తమిళనాడు 2019,క్వీన్ ఆఫ్ మద్రాస్ 2022 వంటి అవార్డులను కూడా సొంతం చేసుకున్నారు. తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి, లెక్కకు మించిన అప్పుల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. సాన్ రేచల్ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భారీ అప్పుల కారణంగా ఆమె మానసిక ఒత్తిడిలో ఉన్నట్టు అనుమానిస్తున్నారు. ఫ్యాషన్ షోలు నిర్వహించడంలో జరిగిన నష్టాలు ఈ ఆర్థిక సమస్యలకు దారితీసినట్టు తెలుస్తోంది. ఆమె ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్నట్టు ఆమె సోషల్‌మీడియా పోస్టులు సూచిస్తున్నాయి. ఇది ఆమె మానసిక ఒత్తిడిని మరింత పెంచి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ లభించినట్టు తెలిసింది. అయితే దాని గురించి ఇంకా వివరాలు వెల్లడి కాలేదు. పుదుచ్చేరి తహసీల్దార్ ఈ ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. రేచల్ గతేడాది వివాహం చేసుకున్న నేపథ్యంలో ఈ ఆత్మహత్యకు ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తున్నారు.

# ఫైబర్‌నెట్‌ను గాడిన పెడదాం

>> నెల వారీ చార్జీలను రూ.350కి పెంచడంతో పాటు నాణ్యత లేని ప్రసారాలు అందించడం వల్ల కనెక్షన్లు తగ్గినట్టు అధికారులు తెలిపారు. ఫైబర్ నెట్‌కు సెట్ టాప్ బాక్స్ సరఫరాదారుల ఎంపికను తక్షణమే పూర్తి చేయాలని, కొత్త బాక్స్‌లను తీసుకున్న స్థానిక కేబుల్ ఆపరేటర్ తో ఆదాయానికి సంబంధించిన విధానాన్ని పునఃసమీక్షించాలని సూచించారు. దూర ప్రాంతాల్లో సెట్ టాప్ బాక్స్ సరఫరా కోసం ప్రైవేట్ సంస్థలను కూడా భాగస్వాములుగా తీసుకోవాలని అన్నారు. వర్చువల్ క్లాస్ రూమ్ వంటి సేవలను తిరిగి ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఏపీ ఫైబర్ నెట్, భారత్ నెట్ నెట్‌వర్క్ నిర్వహణ కోసం కాంట్రాక్టర్‌ను నియమించాలని నిర్దేశించారు. ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీగా నియమించాలని చెప్పారు. ఇది మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలన్నారు. ఏపీ ఫైబర్ నెట్ సామర్థ్యాన్ని వినియోగించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాబోయే కేబినెట్ సమావేశంలో సమర్పించాలని స్పష్టం చేశారు. జూన్ 2024 నుంచి జూన్ 2025 వరకు రూ. 192.5 కోట్లు పెట్టుబడి వ్యయం కింద , రూ. 66.76 కోట్లను నిర్వహణా వ్యయం కింద చెల్లింపులకు నిధులు విడుదల చేయగా, భారత్ నెట్ ఫేజ్ 2లో భాగంగా రూ. 67.14 కోట్ల కేంద్ర నిధులు అందాల్సి ఉంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. 104 ప్రభుత్వ సంస్థలుకార్యాలయాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం 5 ప్యాకేజీల రూపంలో గృహాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు అందిస్తున్నారు. 21,000 కంటే ఎక్కువ సంస్థలు హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్‌ను పొందుతున్నాయి. 175 టెలికాం టవర్స్ తో లింక్ చేశారు. దీనిని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 442 ఉద్యోగులు, అధికారులు ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్నారు. ఫైబర్ నెట్ విస్తరణలో దేశంలోనే టాప్ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 78,355 కి.మీ. మేర ఫైబర్ నెట్ విస్తరించగా, మొత్తం 2 లక్షల కి.మీ. మేర ఫైబర్ నెట్ లైన్ వేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫైబర్ నెట్ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుంది.ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కి.మీ., తమిళనాడు 49,616 కి.మీ., గుజరాత్ 35,246 కి.మీ., తెలంగాణ 29,143 కి.మీ. మేర ఫైబర్ నెట్ కలిగి ఉన్నాయి.

# తగలబడిందా! తగలబెట్టారా?

>> గంటల సమయంలో స్టేషన్‌లో దించేసిన తరువాత కొంతదూరం ముందుకెళ్ళి పట్టాలపై ఆగింది. అక్కడ నుండి వెనక్కు రైల్వే గ్యారేజీ వైపు షంటింగ్‌కు రావల్సిన రైలుబోగీల్లో మధ్యాహ్నం 1.30-2గంటల ప్రాంతంలో మంటలు వ్యాపించడం అనుమానాలకు తావిస్తోంది. ఇదే సమయంలో సమాంతర ట్రాక్‌పై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వెళ్లేసమయంలోనే ఇలా జరగడంతో సిబ్బంది అప్రమత్తతతో స్పందించి ఆ రైలును స్టేషన్‌లోనే కొద్దిసమయం ఆపేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు అగ్నిమాపక వాహనాలతో అక్కడకు చేరుకుని రైల్వే సిబ్బంది, స్థానికుల సాయంతో మంటలను అదుపుచేశారు. రైలు బోగీల్లో ప్రయాణీకులు ఎవరూ లేపోకవడంతో పెద్దప్రాణ నష్టం తప్పింది. సకాలంలో మంటలను అదుపుచేయడంతో ఇతర బోగీలకు మంటలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వెంటనే ఇంజిన్‌ను బోగీల నుండి తప్పించారు. కొంతసమయం తరువాత మరో ట్రాక్‌పై వందేభారత్ రైలుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో బయలుదేరింది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం 5.30గంటలకు తిరుపతి రైల్వేస్టేషన్ నుండి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు యధావిధిగా బయలుదేరింది. **ప్రమాదమా!నిర్లక్ష్యమా!?:** ఇదిలా ఉండగా తిరుపతి రైల్వేచరిత్రలోనే ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదనేది రైల్వేవిభాగం వర్గాల సమాచారం. మధ్యాహ్నం రాజస్థాన్ హిసార్ నుండి తిరుపతిరైల్వేస్టేషన్‌కు వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులను దించేసింది. ఆ తరువాత కొంతదూరం పట్టాలపై రేణిగుంట మార్గంలో చింతలచేను ప్రాంతం వరకు ముందుకెళ్ళింది. అక్కడ పూర్తిగా రైలును ఆపిఉంచారు. ఈ సమయంలో కొద్దినిమిషాలకే బోగీల్లో మంటలు వ్యాపించడంతో ఇది ప్రమాదమేనా?లేక నిర్లక్ష్యంగా జరిగిందా అనేది రైల్వేశాఖ ఇంజనీర్లు, రైల్వే ఉన్నతాధికారులు, ఆర్‌పిఎఫ్ విభాగం దర్యాప్తు చేపడుతోంది. జనసంచారం లేని ప్రాంతంలో పట్టాలకు ఇరువైపులా నివాసముంటున్న ఇళ్ళు,అపార్టుమెంట్లు ఉన్నాయి. మంటలు బాగా వ్యాపించి ఉంటే అక్కడ వరకు వెళ్ళి పెద్దప్రమాదమే జరిగేదని అన్ని శాఖల అధికారులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ సంఘటనకు మాత్రం ఆకతాయిలు పెట్రోల్ పోసి నిప్పుపెట్టారా?లేక విద్యుత్‌లైన్లలో ఏదేని సరఫరాలో సమస్యలతోనేనా అనేది విచారణలో తేలాల్సి ఉంది. కాగా మధ్యాహ్నం సమయంలో జరిగిన ఈ రైలుబోగీలకు మంటలు వ్యాపించడం మాత్రం తగలబెట్టడంతోనేననే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఒకరోజుకు ముందు తమిళనాడుకు సమీపంలోని తిరువళ్ళూరు వద్ద పట్టాలపై పెట్రోల్,డీజిల్ రవాణాచేస్తున్న గూడ్స్‌రైలు బోగీలు మంటలువ్యాపించి భారీగా తగలబడిన ఉదంతం తెలిసిందే. ఆ మరుసటిరోజే తిరుపతిలో ఎక్స్‌ప్రెస్ రైల్లో మంటలు వ్యాపించడం సంచలనంగా మారింది. రైల్వేస్టేషన్‌లో ఉన్న ప్రయాణీకులు మంటలతో భయాందోళనకు గురయ్యారు. అయితే తిరుపతి రైల్వేస్టేషన్‌కు వచ్చే, స్టేషన్‌నుండి వెళ్ళే రైళ్ళకు ఎలాంటి అంతరాయం లేదని రైల్వే అధికారులు తెలిపారు. రైళ్ళ సమయంలోనూ మార్పులేదని, ఎలాంటి ఆలస్యం లేదని వెల్లడించారు.

## నాలుగు విమానాశ్రయాల అభివృద్ధికి వెయ్యి కోట్ల రుణం

>> మార్గదర్శకాలకు అనుగుణంగా విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్‌ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను సిద్ధం చేయాలని తెలిపింది.

## ఎపి స్పేస్ పాలసీని ప్రకటించిన సర్కార్

>> స్టాంపు డ్యూటీ మినహాయింపు, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ సబ్సిడీలు ఇవ్వనున్నట్లు పాలసీలో ప్రకటించింది. భూములు కేటాయించడం, ఇన్‌టివ్‌లను ఇవ్వనున్నట్లు తెలిపింది.

# సామాన్యులకు సైతం డ్రోన్ సేవలు


### డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 14,ప్రభాతవార్తప్రతినిధి:** టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం, ఇన్ఫ్రా, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు. రైతులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులూ వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది. అలాగే డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూర్టీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు. డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను, వివిధ సంస్థలను, సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతికి నిబంధనల మినహాయింపు

### కాంట్రాక్టు ప్రొఫెసర్ల నియామకాన్ని వాయిదా వేయాలని ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ వైద్య సంఘం(ఎన్ఎంసి) నియమాల మేరకు కొత్త,పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసే నిమిత్తం అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించడానికి కనీస అర్హతల్లో మినహాయింపు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. సర్వీసు నియమాల ప్రకారం 3 సంవత్సరాల బోధానానుభవం ఉన్న అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పిస్తారు.ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల కొరత ఉంది. 202526 సంవత్సరానికి వైద్య విద్య ప్రవేశాలకు ఎన్ఎంసి అనుమతి పొందడానికి ఈ కొరతను పూరించాల్సి ఉంటుంది.




ఇందునిమిత్తం ఒక సంవత్సరం బోధనానుభవం ఉన్న అసోసియేట్ ప్రొఫె సర్లకు పదోన్నతి కల్పించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారు. ఈ సడలింపు ఈ ఒక్కసారికి మాత్రమే వర్తిస్తుంది.ఈ నిబంధన సడలింపు నేపథ్యంలో...కాంట్రాక్టు ప్రాతిపదికన ప్రొఫెసర్ల నియామకం చేపట్టాలన్న గత ప్రతిపాదనను వాయిదా వేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. అర్హత నిబంధన సడలింపు మేరకు అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించిన అనంతరం అవసరాల మేరకు కాంట్రాక్టు ప్రొఫెసర్ల నియామకాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారు. విజయనగరం, పాడేరు, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం మరియు నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలతో పాటు కొన్ని పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా ప్రొఫెసర్ల కొరత ఉంది. ఈలోటును పూర్తిచేసేందుకు నిబంధనల్లో సడలింపుతో పదోన్నతులు జరుగనున్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ల లోటును భర్తీ చేయడానికి సర్వీసు నియమాల మేరకు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అవసరాల మేరకు పదోన్నతి కల్పించనున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల కొరతను పూరించడానికి గతంలో చేపట్టిన వాకిన్ రిక్రూట్మెంట్ ప్రక్రియను కొనసాగించనున్నారు.



సోమవారం బెంగళూరులో మహిళలకు ఉచిత బస్ టిక్కెట్లు పంపిణి చేస్తున్న కర్ణాటక సిఎం సిద్దరామయ్య, డి.సిఎం శివకుమార్

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

>> వస్తాయని ప్రకటనలో పేర్కొంది. **ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా** తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ రాజకీయ నేతల్లో అశోక్ గజపతిరాజు ఒకరు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఆయన విజయం సాధించారు. 1978లో తొలిసారి జనతా పార్టీ తరఫున ఎమ్మెల్యేగా విజయం సాధించిన అశోక్, ఆ తర్వాత టీడీపీలో చేరారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో టీడీపీ తరఫున విజయం సాధించారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేసి జయకేతనం ఎగురవేసి కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో అశోక్‌గజపతిరాజు పలు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్టీఆర్ హయాంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల మంత్రిగా, చంద్రబాబు హయాంలో ఆర్థిక, శాసనసభ వ్యవహారాలు, రెవెన్యూ శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. చాలా కాలంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. ఇక పూసపాటి రాజ వంశానికి చెందిన అశోక్ గజపతి రాజు విజయనగరం ఎస్టేట్ కు అధిపతి! సూర్య వంశపు ఉదయపూర్ మహారాజా వారసులు! వీరి తండ్రి విజయనగరం రాజా సాహెబ్ విజయరామ గజపతి రాజు పార్లమెంట్ సభ్యులుగా పని చేశారు. అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి విజయలక్ష్మి ప్రస్తుతం విజయనగరం టిడిపి ఎమ్మెల్యే గా ఉన్నారు! ఎన్నో భూములను పేదలకు దానం చేసిన వంశం! ఎంతో సింప్లిసిటీ జీవితం! తన కారు కూడా తనే తుడుచుకుని తనే డ్రైవింగ్ చేసుకునే అరుదైనవిలక్షణ వ్యక్తిత్వం ఆయనది. ఇక అశోక్ గజపతిరాజుకు గవర్నర్‌హోదా లభించడం స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ తమ,తమ ఎక్స్ ఖాతాల్లో అభినందించారు.

## గవర్నర్ పదవి ఊహించలేదు: అశోక్ గజపతి రాజు

**విజయనగరం, జులై 14 ప్రభాతవార్త ప్రతినిధి :** తాను గవర్నర్ అవుతానని ఊహించలేదని కేంద్ర మాజీ మంత్రి,గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్ గజపతిరాజు వ్యాఖ్యానించారు. గవర్నర్ పదవి ద్వారా తన బాధ్యతలు మరింత పెరిగాయన్నారు. సోమవారం సాయంత్రం తన బంగ్లాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైనా సరే రాజ్యాంగం, చట్ట పరిధిలోనే పని చేయాలని స్పష్టం చేశారు. వీటిని ఎవరూ ఉల్లాంఘించడం, లేదా అతిక్రమించ కూడదన్నారు. ఎన్‌డిఏ కూటమి వల్లనే తనకు గవర్నర్ పదవి వచ్చిందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, కేంద్ర హోమ్‌మంత్రి అమిత్ షాతో పాటు గవర్నర్ పదవికి తన పేరు సిఫారసు చేసిన సీఎం చంద్రబాబుకి అశోక్ గజపతి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారం ఎప్పుడు అనే ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఇంకా నిర్ణయం తీసుకోలేదు అని చెప్పారు. ప్రోటోకాల్ తో పాటు తెలుగు సంప్రదాయం ప్రకారం ప్రమాణ స్వీకారం చేస్తానని అశోక్ స్పష్టం చేశారు. గవర్నర్ పదవి వచ్చినా విజయనగరాన్ని, రాష్ట్రాన్ని, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని వీడవనని ఆయన విస్పష్టంగా పేర్కొన్నారు. ఇకపై తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని కూడా ఆయన అన్నారు.

## అక్రమ మద్యానికి ఇక చెక్

>> సొంత బ్రాండ్లు ఇప్పుడు కనిపించకుండా పోయాయని అన్నారు. ప్రజలు కూడా దీన్ని గుర్తించారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ అమలు అనంతరం అబ్కారీ శాఖ చరిత్రలో తొలిసారి మద్యం ధరలు దిగి వచ్చాయి. మద్యం పై గతంతో పోలిస్తే కనీసం రూ.10 - 100వరకూ ధరలు తగ్గినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పేద ప్రజల జేబులు కొల్లగొట్టేలా ప్రభుత్వం వ్యవహరించకూడదు, దోపిడీ ఉండకూడదు అనే ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా మద్యం ధరలు తగ్గించామని సిఎం అన్నారు. ఈ కారణంగా ప్రతీ నెలా కొనుగోలు దారులపై రూ. 116 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు తో పోలిస్తే ఏపీలో విక్రయిస్తున్న టాప్ 30 బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు.

**ఎక్సైజ్ ఐ ద్వారా డేగకన్ను పెట్టండి**

అబ్కారీ శాఖ లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలు చేసి ట్రేస్ అండ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిస్టిలరీల నుంచి బెవరేజెస్ కార్పోరేషన్ వరకూ అలాగే దుకాణాల వరకూ వాహనాల కదలికలపై రియల్ టైమ్ లో ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జీపీఎస్ పరికరాల ద్వారా మానిటర్ చేయాలని సీఎం స్పష్టం చేశారు.

# చంద్రబాబు, రేవంత్ భేటీ

>> తుందన్నారు. 20 టీఎంసీలు నీరు పరిశ్రమలకు అందించగలుగుతామని సీఎం చంద్రబాబు అప్పుడు పేర్కొన్నారు. ఆ తర్వాత పోలవరం బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రులు, నేతలకు సూచించారు. పోలవరంబనచకర్ల ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదన్నారు. తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదని, పోలవరంబనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారని, ప్రజలకు వాస్తవాలు వివరిద్దామని చంద్రబాబు అన్నారు. తెలంగాణ సీఎం కూడా బనచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఏపీతో చర్చలు జరుపుతామని పేర్కొన్న తరుణంలో కేంద్ర జలశక్తిమంత్రి వద్ద జరగనున్న సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది.ఇరు రాష్ట్రాల నీటి వాటాల అంశాలపైనా చర్చ జరిగే వీలుంది. పోలవరంబనచర్ల అంశాలతోపాటు కృష్ణ, గోదావరి బోర్డు గురించి కూడా చర్చకు వచ్చే వీలుంది. ఇవే కాకుండా ఇరు రాష్ట్రాలు ఏయే విషయాలను అజెండాలో పొందుపరిస్తే వాటిని ప్రాధాన్యప్రకారం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ చర్చకు తీసుకునే అవకాశం ఉంది.

## అదనపు జీఎంగా సత్య ప్రకాష్

>>అలాగే దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయంలో సిబిఇగా పనిచేస్తున్న ఎం.రణధీర్‌రెడ్డిని సిఏఓ కన్స్‌ట్రక్షన్స్‌గా నియమించారు.

## 14 రోజుల రిమాండ్

>> రెడ్డిని కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకురావడంతో ఇక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్‌ను అమలు చేశారు. గోవర్ధన్ రెడ్డిని చూసేందుకు ఎమ్మెల్సీ మేరిగ మురళి, వైసీపీ నాయకులు భారీగా తరలి రావడంతో పోలీసులు వారిని కోర్టు బయటనే నిలిపివేశారు. కోర్టు అనంతరం గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు జైలుకు తరలించారు.

### వారం - వర్జ్యం

15-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
పంచమి రా.10.37
శతభిషం ఉ.6.26
వర్జ్యం : మ.12.38-2.12
దు.ఉ.9.19-9.11, రా.11.57-12.49
శుభసమయం:ఉ.7.30-8.30, సా.6.45-7.30
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కొవలసి వుంటుంది. అంతర్గత శత్రువులు అధికమై సమస్యలు సృష్టించవచ్చు.

**వృషభం :** ఎంత శ్రమించినా ఫలితం అంతంత మాత్రంగా వుంటుంది. రుణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలు ఆలోచించి చేపట్టడం అన్ని విధాల మంచిది. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**కర్కాటకం:** అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**సింహం:** కీలక నిర్ణయాలలో నిదానంగా వ్యవహరించడం మంచిది, తొందరపాటు తగదు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కొత్త విద్యల పట్ల ఆసక్తి చూపుతారు.

**తుల :** దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కోర్టుకేసుల నుండి బయట పడతారు. ధనలాభాలు.

**ధనుస్సు:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. రెండు, మూడు విధాలుగా డబ్బు అందుతుంది.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకొంటారు. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**మీనం :** సన్నిహితులు నుండి సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

Ong 3rd pg 15-07Pg3exHMNWJQETP.qxd:15-07Pg3exHMNWJQETP.qxd 01/01/01 9:48 AM Page 1



# టిటిడిలో మరో అన్యమత అధికారి



- తన కారుపైనే ఏకంగా అన్యమత ప్రార్థన వాక్యాలు
- క్వాలిటీకంట్రోల్ డిఇఇగా గుర్తింపు

**తిరుపతి,జూలై 14ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమతాన్ని ఆచరించే మరో అధికారి ఏకంగా తనకారుపైన అన్యమతప్రార్థ నల వాక్యాలు రాసుకోవడం,చేతిలో ఆ మత గ్రంథాన్ని పెట్టుకుని అందరూ మతాన్ని ఆచ రించాలని బెదిరించడం వెలుగుచూసింది. వారంరోజుల క్రిందట తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో మార్కెటింగ్ విభాగం వేలం విధులు నిర్వహించే అసిస్టెంట్ కార్యనిర్వహణాధి కారి(ఎఇఒ) రాజశేఖరబాబు అన్యమతాన్ని ఆచరిస్తున్నాడని, ప్రార్థనలకు హాజరవుతున్నాడనే సాక్ష్యాధారాలతో సస్పెండ్‌కు గురయ్యాడు. తాజాగా టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వ హిస్తున్న ఇలియాజర్ అన్యమతాన్ని ఆచరిస్తు న్నాడని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయన సోమవారం కర్నూలు లోని టిటిడి కల్యాణమండపంలో జరుగుతన్న పనుల పర్యవేక్షణకు క్వాలిటీ కంట్రోల్ అధికారిగా వెళ్ళడంతో అతని తీరుపై అను మానాలు వెల్లువెత్తాయి. అంతేగాక ఆయన ప్రయాణించిన కారుపై తాను అన్యమతస్థుడని, ఆ మతాన్ని ఆరాధించాలని చెప్పే ప్రచారం చేసుకునే స్టిక్కర్లు వేసుకోవడం సంచలనంగా మారింది. అంతేగాక ఆయన చేతిలో ఆ మతానికి చెందిన గ్రంధాన్ని పట్టుకుని మీరు దీన్ని చదవాలని చెప్పాడని ఆరోపణలు. ఎవరైనా ప్రశ్నిస్తే ఇది నా వ్యక్తిగతమని ఘాటుగా సమాధానమిస్తాడని తెలిపారు. ఈ విషయంపై సోమవారం మధ్యాహ్నం బిజెపి రాష్ట్ర అధికారప్రతి నిధి, తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, హిందూ సంఘాలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి. వెంటనే అన్య మత అదికారిని టిటిడి నుండి తప్పిం చాలని డిమాండ్ చేశారు. అన్యమత స్థులను టిటిడి నుండి తరిమివేయాలని బలంగా వాదనలు వినిపిస్తున్నారు. అంతేగాక మాజీ ఛైర్మన్ భూమన కరు ణాకర్‌రెడ్డి అన్యమత స్థులకు వంతపాడటం ఈ నిదర్శనాలపై ఏమంటారని ఎద్దేవాచేశారు. అన్య మతస్థులను వెంటనే టిటిడి నుండి తరిమివేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ కంపెనీ ఏర్పాటుకు అనుమతి

- డైరెక్టర్లుగా వివిధ శాఖల ఉన్నతాధికారులు

**విజయవాడ,జులై 14,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ (ఎక్యూసీసీ) పేరుతో ప్రభుత్వ కంపెనీ ఏర్పాటును ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ శాఖలకు చెందిన 9 మంది అధికారులను బోర్డు డైరెక్టర్లుగా నియమించింది. రాజధాని అమరావతి పరిధిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యాసంస్థలం ,స్టార్టప్‌లు,ప్రపంచ సాంకేతిక సంస్థలు,క్వాంటం కంప్యూటింగ్,దీని సాంకేతికలపై పరిశోధన ల్యాబ్‌లకు కేంద్రంగా అమరావతిని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం అమరావతిలో 50 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. గత నెల 30న విజయవాడలో భాగస్వామ్యపక్షాలతో సమావేశం నిర్వహించి,క్వాంటం డిక్లరేషన్‌ను ప్రభుత్వం ప్రకటించింది. ఐటీ శాఖ కార్యదర్శి,ప్రత్యేక కార్యదర్శి,ఆర్థిక,పరిశ్రమలు,వ్యవసాయ,ఇంధన, వైద్యారోగ్య నైపుణ్యాభివృద్ధి,రియల్ టైం గవర్నెన్స్ శాఖల కార్యదర్శులు బోర్డులో సభ్యులుగా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది.

# తిరుమల సమాచారం

## ఆణివార ఆస్థానం ముందే కొనసాగుతున్న భక్తుల రద్దీ

- వెంకన్న దర్శనానికి 24గంటలు

**తిరుమల,జూలై 14ప్రభాతవార్తప్రతినిధి:** తమిళభక్తులకు ఎంతో పవిత్రమై ఆణివార ఆస్థానం పర్వదినానికి ముందే తిరుమల కిటకిటలాడుతోంది. సోమవారం ఉదయానికి తిరుమలలో భక్తులు భారీగా చేరారు. ఈ రద్దీ గత మూడురోజుల నుండి కొనసాగుతోంది. వారాంతంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు వచ్చారని భావించినా సోమవారం కూడా ఈ రద్దీ కొనసాగుతోంది. వైకుంఠమ్ 1,2క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి వెలుపల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. ఉదయానికి స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతుండగా సాయంత్రానికి ఈ రద్దీ విపరీతంగా పెరిగింది. టైమ్‌స్లాట్ టోకెన్ భక్తులకు 10-12గంటలు నిరీక్షణ తప్పడంలేదు. సోమవారం సాయంత్రం వరకు 46వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. మరో 25వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. వెలుపల క్యూలైన్లలో, ఆలయంలోపల కంపార్టుమెంట్లలో శ్రీవారిసేవకులు భక్తులకు నిరంతరాయంగా పాలు,టీ, అన్నప్రసాదాలు,తాగునీరు పంపిణీ చేస్తున్నారు.



## తిరుమల క్యాంటిన్లకు ఇఒఐ గడువు మార్పు

**తిరుమల,జూలై 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ఐదు పెద్దక్యాంటీన్లు, ఐదు జనతాక్యాంటీన్లు కేటాయింపుల కోసం టిటిడి ఆహ్వానించిన ఈఓఐ పత్రాల జారీ, సమర్పణ పరిశీలనకు తేదీలను మార్పుచేయడం జరిగిందని టిటిడి తెలిపింది. అనివార్యకారణాల వల్ల ఈ తేదీల్లో మార్పు చేశారు. పెద్దక్యాంటీన్లకు పత్రాల డౌన్‌లోడ్ ముగింపు తేదీని జూలై 15నుండి 26వతేదీ సాయంత్రం 5గంటల వరకు మార్చారు. ఈఐఒ పత్రాల సమర్పణకు 17నుండి 28వతేదీ ఉదయం 11గంటల వరకు మార్చారు. పత్రాలు తెరిచే తేదీని 28వతేదీ మద్యాహ్నం 12గంటలవరకు మార్చారు. ఇక జనతాక్యాంటీన్ల నిర్వహణకు సంబంధించి పత్రాల డౌన్‌లోడ్ జూలై 28వతేదీ సాయంత్రం 5గంటల వరకు, పత్రాల సమర్పణను జూలై 30వతదీ ఉదయం 11గంటలవరకు మార్పుచేశారు. పత్రాల సమర్పణ జూలై 30 మధ్యాహ్నం 12గంటల వరకు మార్పుచేశారు. ఆసక్తిఉన్న దరఖాస్తుదారులు మారిన తేదీలను గమనించి తగిన విధంగా ఏర్పాట్లుచేసుకోవాలని టిటిడి తెలిపింది.

## కృష్ణాజిల్లా జడ్పీ చైర్‌పర్సన్ భర్తపై కేసు నమోదు

**విజయవాడ,జులై 14,ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణాజిల్లా జడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక భర్త రాముపై గుడివాడ ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తెలుగు మహిళా నేత సునీత ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. నాగవం ప్పాడు వంతెన వద్ద సునీతను ఉప్పాల హారిక కారు ఢీ కొట్టింది.గాయపడిన సునీత గుడివాడ ఏరియా ఆస్పత్రిలో చేరారు. కారు ఢీకొన్న సమయంలో వాహనంలో ఉన్న రాము,వైకాపా కార్యకర్తలు తనను అసభ్యంగా దూషించారని ఆరోపించారు. సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాణిపాకంలో వైభవంగా సంకటహర గణపతివ్రతం

**కాణిపాకం, జూన్ 14 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో సోమవారం సంకటహర గణపతివ్రతంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున ఈవ్రతంను నిర్వహిస్తుంటారు. ఈమేరకు దేవస్థానం ఆస్థాన మండపంలో అర్చకులు ఈ వ్రతాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన ఆలయం నుండి అలంకరించిన సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ స్థానిక ఆస్థాన మండపంకు తీసుకువచ్చి వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ వేదపండితులు సంకష్ట చతుర్థి వ్రతం మహాత్యాన్ని గురి ంచి వివరించారు.ఈవ్రతంను ఆచరించడం వల్ల భక్తులకు ఈతిబాధలు, కష్టాలు తొలగి అనుకున్న కోరికలు నెరవేరి అంతా శుభం కలుగుతుందని పురాణాలు స్పష్టం చేస్తున్నాయని వేదపండితులు పేర్కొన్నారు. వ్రతంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం తరపున తీర్థప్రసాదములను అందజేశారు. పవిత్రమైన సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆస్థాన మండపం కిక్కిరిసింది. ఆలయ అధికారులు, ఆస్థాన మండపంలో భక్తులు సకాలంలో వ్రతాన్ని నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, ఆలయ అర్చకులు వేదపండితులు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు,చిట్టిబాబు, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## వరద నిరోధానికి రక్షణ గోడ నిర్మాణం పూర్తి

**విజయవాడ,జులై 14,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరానికి గతేడాది సెప్టెంబరులో బుడమేరు వరద తీరని నష్టం కలిగించింది. భవిష్యత్తులో మళ్ళీ ఇలాంటి వరద వస్తే తమ పరిస్థితి ఏమిటనే భయం నగరవాసుల్లో కల్గింది. దీనిని తొలగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అప్పట్లో విజయవాడ పరిధి లోని శాంతినగర్ వద్ద బుడమేరు వరద ఉధృతికి గట్టు తెగిపోయి విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. అప్పట్లోనే తాత్కాలికంగా రాళ్ళు,వ ట్టి పోసి అడ్డుకట్ట వేసినా నీరు లీకవుతుండటంతో శాశ్వతంగా గోడ కట్టాలని నిర్ణయించారు. మేలో రూ.28 కోట్ల అంచనాతో 11 మీటర్ల లోతు నుండి గట్టుపై 8.6 మీటర్ల ఎత్తు,500 మీటర్ల పొడవునా గోడను నిర్మించే పనులు ప్రారంభించి రికార్డు స్థాయిలో పూర్తి చేశారు.

## భూమిలేని కుటుంబాలకు పింఛన్ పునరుద్ధరణ

విజయవాడ,జులై 14,ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి ప్రాంతంలో భూమి లేని 1,575 పేద కుటుంబాలకు ప్రభుత్వం పింఛన్లు పునరుద్ధరించింది. గృహ సర్వే ఆధారంగా వీరిని అర్హులుగా నిర్ధారించి, పింఛన్ వర్తింపచేయాలని సీఆర్‌డీఏకు అనుమతిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వంలో వీరందరినీ వివిధ కారణాలతో అనర్హులుగా ప్రకటించి పింఛన్లు నిలిపివేశారు.

## ప్రాణాపాయ స్థితిలో గుండె జబ్బుల నియంత్రణకు ఎక్మో సాంకేతికత

**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాణాపాయ సమయంలో గుండె జబ్బుల నియంత్రణకు ఎక్మో సాంకేతికత ఉపయోగ పడుతుందని విదేశాల నుంచి వచ్చిన కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ పూబోణి తెలిపారు.స్థానిక ఆరోగ్య విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వైద్య కళాశాలలకు ఆన్లైన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ పూబోణి మాట్లాడుతూఎక్స్‌ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ ఊపిరితిత్తులు లేదా గుండె విఫలమైనప్పుడు ఎక్మో అనేది ప్రాణాలను రక్షించే సాంకేతికత కలిగి ఉంటుందన్నారు.సాధారణంగా, తీవ్రమైన న్యుమోనియా వంటి ఊపిరితిత్తుల సమస్యల తర్వాత, వెంటిలేటర్ చికిత్స విఫలమైనప్పుడు ఎక్మో అవసరం తలెత్తుతుంది. అదేవిధంగా, గుండెపోటు తర్వాత, కొన్ని సందర్భాల్లో గుండె చాలా బలహీనంగా ఉంటుంది మరియు శరీరానికి తగినంత రక్త సరఫరాను అందించలేకపోవచ్చు. సాధారణ సాంప్రదాయ ఇంటెన్సివ్ కేర్ శారీరక విధులకు మద్దతు ఇవ్వలేని పరిస్థితులలో నిదిలీవీని ఉపయోగించవచ్చు. ఊపిరితిత్తులు లేదా గుండె కోలుకునే వరకు ఇది తాత్కాలిక ప్రక్రియ. పాశ్చాత్య ప్రపంచంలో, ఈ సాంకేతికత విస్తృతంగా ఉపయోగించబడుతోంది. భారతదేశంలో, కొన్ని కార్పొరేట్ ఆసుపత్రులు ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్నాయి. యూనిట్‌ను స్థాపించడానికి, తగినంత సౌకర్యాలు మరియు వైద్యులు, నర్సింగ్ మరియు అలైడ్ హెల్త్ సైన్స్ ప్రొఫెషనల్స్ కు శిక్షణ అవసరం ఎందుకంటే ఇది హార్ట్ లంగ్ బైపాస్ అయినప్పుడు రోగి ప్రాణాలు కాపాడడానికి ఎంతైనా అవసరమని అన్నారు. ప్రభుత్వ రంగంలో శిక్షణ సౌకర్యాలు మరియు ప్రాథమిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం వలన ఖర్చులను గణనీయంగా తగ్గించడం సాధ్యమని మేము చర్చించామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.నిదిలీవీ రన్ సమయంలో రోగికి కొత్త ఇన్ఫెక్షన్ వస్తే, వైఫల్యం చెందే అవకాశాలు పెరుగుతాయి. ఇన్ఫెక్షన్ లేకపోతే, మెరుగైన ఫలితం వచ్చే అవకాశాలు బాగుంటాయి. నిదిలీవీలో రోగులకు చికిత్స చేస్తున్నప్పుడు సమస్యలు తలెత్తుతాయి కనుక శిక్షణ పొందిన వైద్యులు ఈ సమస్యలను చక్కగా నిర్వహించగలరు. ఇన్ఫెక్షన్ లేకపోతే, మరణం ఖచ్చితంగా ఉన్నప్పుడు, శ్వాసకోశ కేసులలో మనుగడ అవకాశాలు దాదాపు 60 మరియు గుండె సంబంధిత కేసులలో 50 . నిదిలీవీ ఏ వయసులోనైనా చేయవచ్చు. ఈ సమావేశం భారత ప్రభుత్వం మరియు అనుకూలత యొక్క అవకాశాన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరియు స్వయంప్రతిపత్తి సంస్థలలో విస్తరణకు అవకాశాలనాలన్నారు.

## విజయవాడలో జూలూరు గౌరీశంకర్ బహుజనగణమన దీర్ఘ కావ్యం ఆవిష్కరణ



విజయవాడలో సుప్రసిద్ధ కవి జూలూరు గౌరీశంకర్ బహుజనగణమన దీర్ఘ కావ్యం ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ, జూలై14,ప్రభాత వార్తప్రతినిధి:** రాజకీయ, ఆర్థిక, సామాజిక, న్యాయరంగాలలో బీసీలకు జరుగుతున్న అన్యా యాన్ని ప్రశ్నిస్తూ సుప్రసిద్ధ కవి జూలూరు గౌరీశంకర్ రాసిన బహుజనగణమన దీర్ఘ కావ్యాన్ని సోమవారం విజయవాడ తుమ్మల పల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం వద్ద వున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ ఆవిష్కరించారు. అనంతరం కలిమిశ్రీ మాట్లాడుతూ బీసీలు పాలితులు కాదు పాలకులుగా నిలవాలన్న బహుజన చైతన్యం ప్రతి బీసీ ఎదలో నింపేందుకు ఈ గ్రంథం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చొప్పా రాఘవేంద్రశేఖర్, సుప్రసిద్ధ కవి, రచయిత చిత్రాడ కిషోర్ కుమార్, సుప్రసిద్ధ చిత్రకారుడు పావులూరి చిదంబరేశ్వరరావు, ప్రసిద్ధ పోటోగ్రాఫర్ వై.డి.ఆనంద్, కడప నుండి వచ్చిన విద్యుత్శాఖ ఉద్యోగి జయన్న పాల్గొన్నారు.ఏపీలో కంచికచర్ల,నందిగామ.నూజివీడు,భీమవరం,రాజమండ్రి,కాకినాడ తదితర ప్రాంతాల్లో బహుజన రచయితల వేదిక ఆధ్వర్యంలో బహుజనగణమన దీర్ఘ కావ్యం ఆవిష్కరణ వరుసగా జరిగింది.బరవే ప్రధాన కార్యదర్శి,సరికొండ నరసింహరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జగ్గయ్యపేట సుప్రసిద్ధ కవి వంశీకృష్ణ ఆధ్వర్యంలో బహుజనగణమన దీర్ఘ కావ్యం ఆవిష్కరణ జరిగింది.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**విజయవాడ జులై 14 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలో రాత్రిజరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## తిరుమల విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ ప్రశంస



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జూలై 14 (ప్రభాతవార్త):** నీట్2025 ఓపెన్ క్యాటగిరీలో ఆల్ ఇండియా 19 ర్యాంకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన రాజమహేంద్రవరం తిరుమల విద్యార్థి డి కార్తీక్ రామ్ కిరీటి ని రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసించినట్లు తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.జేఈఈ అడ్వాన్స్డ్ 2025లో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఆల్ ఇండియా ఎనిమిదవ ర్యాంకు సాధించిన కె యశ్వంత్ సాత్విక్, ఎస్సీ కేటగిరీలో ఆల్ ఇండియా రెండవ ర్యాంకు సాధించిన కె.ప్రణీత్ లను మంత్రి లోకేష్ పుష్పగుచ్ఛంతో సత్కరించారన్నారు. ఈ ఘనతను సాధించిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలలో మంత్రి లోకేష్ అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో తల్లిదండ్రులతో కలిసి ఆయా విద్యార్థులు మంత్రి లోకేష్ ను ఉండవల్లి కార్యాలయంలో కలిశామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ చిన్నచిన్న విషయాలకే నేటి తరం విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని లైఫ్ అంటేనే ఛాలెంజ్ గా స్వీకరించాలని అధైర్య పడకూడదని చెప్పారని విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకుని రాష్ట్ర భవిష్యత్తు మీరేనని ఇది కేవలం ప్రారంభం మాత్రమే నని కలల సాధనకు నిరంతరం శ్రమించాలని దిశ నిర్దేశం చేశారని తిరుమల రావు తెలిపారు.

# 17న హెచ్‌ఎల్సీకి నీటి విడుదల

- అధికారులతో ప్రభుత్వ విప్ కాలవ సమీక్ష

**అనంతపురం, జులై 14 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర ప్రాజెక్టు నుండి ఈ నెల 17న తుంగభద్ర ఎగువ కాలువకు నీటిని విడుదల చేసేలా తుంగభద్ర బోర్డుకు ఇండెంట్ పెట్టాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. హెచ్ఎల్సి లోకలైజేషన్ ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సోమవారం అనంతపురంలోని తన స్వగృహంలో సమీక్షించారు. ముఖ్యంగా 35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కాలువ మరమ్మతు పనులు, నీటి విడుదల అంశాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. మొదట్లో 500 క్యూసెక్కులతో ప్రారంభించి క్రమంగా పెంచుతూ వెళ్లాలన్నారు. ఆంధ్రా సరిహద్దుకు 18న తేదీ చేరుతాయని, ఈలోగా నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా కాలువను సంసిద్ధం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది అత్యవసర మరమ్మతు పనులకు రూ.35కోట్లు మంజూరు చేయించామన్నారు. కాలువ బలహీనగా ఉన్న ప్రాంతాల్లో బెడ్, సైడ్ లైనింగ్, శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిలు, అండర్ టర్నల్ ప్రాంతాల్లో కొత్త స్ట్రక్చర్స్ పనులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టడం జరిగిందన్నారు. ఆయకట్టు సాగుకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, రేయింబవళ్లు కష్టపడి సకాలంలో అన్ని పనులు పూర్తి చేయించారన్నారు. పరివాహక ప్రాంతంలో ప్రస్తుత ఏడాది వర్షాలు ముందే వర్షాలు కురవడంతో తుంగభద్ర ప్రాజెక్టు త్వరగా నిండిందన్నారు. సాధారణంగా గత పదేళ్లలో జూలై నాల్గవ వారం, ఆ తరువాత నీటిని తీసుకోగా ప్రస్తుత ఏడాది వారం రోజుల ముందే తీసుకునే వెసులుబాటు లభించిందన్నారు. ఈనెల 17న ప్రాజెక్ట్ వద్ద ఆంధ్రా వాటా నీటిని విడుదల చేస్తే 18న ఆంధ్రా సరిహద్దుకు వస్తాయని తెలిపారు. ఈలోగా అడ్డంగా ఉన్న మట్టి కుప్పలు, ఇతరత్ర అవాంతరాలన్నింటినీ పూర్తిగా తొలగించి శుభ్రం చేయాలన్నారు. నీటి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాలవ ఆదేశించారు.

## మంత్రి రవీంద్ర పగటి వేషగాడు: పేర్ని నాని

**విజయవాడ జులై 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కేవలం రెడ్‌బుక్ పాలన మాత్రమే సాగుతోందన్నారు మాజీ మంత్రి పేర్ని నాని. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తే అలా చేసిన వారిని న్యాయస్థానాల్లో నిలబెడతాం అని హెచ్చరించారు. కొల్లు రవీంద్ర ఓ పగటి వేషగాడు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మహానటి అంటూ సైటెరికల్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక కుటుంబంపై కూటమి ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోంది. ఉప్పాల హారికపై దాడి చేసి తిరిగి ఉప్పాల రాముపై కేసు నమోదు చేయడం దారుణం దాడి చేసి తిరిగి మా పార్టీ సభ్యులపైనే కేసులు నమోదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన టీడీపీ కార్యకర్త ఏం చేశారో అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు మా దగ్గర ఉన్నాయి. టీడీపీ మహిళా కార్యకర్తతో తప్పుడు ఫిర్యాదు చేసింది. ఆమె కొడాలి నాని ఫ్లెక్సీని చించేశారు.

ఫ్లెక్సీని చించి చేతికి గాయం అయితే కారుతో గుద్దారని తప్పుడు ఫిర్యాదు చేశారు. తప్పుడు కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తే వారిని న్యాయ స్థానాల్లో నిలబెడతాం. చంద్రబాబు హయాం లోనే తప్పుడు కేసుల పరిపాలన కనపడుతోంది.

## చంద్రబాబు పై పేర్ని నాని చేసిన కామెంట్లు తీవ్ర అభ్యంతరకరం : యనమల రామకృష్ణుడు

**విజయవాడ జులై 14 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబుపై వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడుఅన్నారు.జగన్ అయిదేళ్ళ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో విధ్వంసం చేసారన్నారు.కేవలం ఏడాది కాలంలో సీఎం రాష్ట్రాన్ని అభివృద్ధికి దిశలో నడిపిస్తున్నారన్నారు.దాంతో ఆయనకు పెరిగిన అపార ప్రజాబలం చూసి నైరాశ్యంతో వైసిపి నాయకులు మాట్లాడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై మీడియా సమావేశంలో యనమల ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పై పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు పై తీవ్ర అభ్యంతరం తెలిపారు. చంద్ర బాబు ఉన్నంత కాలం తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్న భావన జగన్, వైకాపా నేతలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని ధ్వజమెత్తారు. రాజకీయ ప్రత్యర్థులను తొలగించడం వైఎస్ కుటుంబానికి కొత్త కాదని అన్నారు. తనకు సీఎం పదవి ఇవ్వలేదన్న అక్కసుతో రోశయ్య , కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో జగన్ అనైతిక రాజకీయాలకు పాల్ప డ్డారని మండిపడ్డారు. వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలు అమానుషనమైనవి, నేరపూరిత మైనవి. రాజకీయంగా తీవ్ర నిరాశలో ఉన్న ఆ పార్టీ నేతలు ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారు.

ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడలేకే ఆ పార్టీ దాడులకు ప్రేరేపిస్తూ అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తోంది అని యనమల మండి పడ్డారు. ఉదయం నిద్రలేస్తూనే నాలుగు రకాల మందులు వాడుతూ పది సంతకాలు పెట్టడానికి చేతులు వణికే చంద్రబాబు వయసు గురించి మాట్లాడు తున్నారని హోం శాఖ మంత్రి అనిత మండిపడ్డారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే యాంత్రిక విభాగంలో అధికారుల బదిలీలు

**గుంతకల్లు రైల్వే, జూలై 14,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే యాంత్రిక విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులకు బదిలీలు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ పరిధిలోని తిరుపతి సిఆర్‌ఎస్‌లో డిప్యూటీ సిఎంఇగా పనిచేస్తున్న వి రమేష్‌ను గుంతకల్లు డివిజన్ పరిధిలోని గుత్తి డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుత్తి డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇగా పనిచేస్తున్న ప్రమోద్‌ను నియమించారు. రాయనపాడు వర్క్‌షాపులో డిప్యూటీ సిఎంఇగా పనిచేస్తున్న చంద్రశేఖర్‌ను లాలాగూడ లోని ఎస్‌టిఎస్ ప్రిన్సిపాల్ గాను,జోనల్ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ సిఎంఇ ప్లానింగ్‌గా పనిచేస్తున్న లక్ష్మీనారాయణను హైదరాబాద్ డివిజన్ సీనియర్ డిఎంఇగా,ప్రిన్సిపల్ సిఎస్ఓ కార్యాలయంలో డిప్యూటీ సిఎస్ఓ(మెకానికల్)గా పనిచేస్తున్న స్వరాజ్‌కుమార్‌ను డిప్యూటీ సిఎంఇ ప్లానింగ్‌గా,విజయవాడ డివిజన్‌లో సీనియర్ డిఇఎన్‌హెచ్‌ఎంగా పనిచేస్తున్న కిశోర్‌ను డిప్యూటీ సిఎస్ఓ(మెకానికల్)గా, సదరన్ రైల్వే మెకానికల్ క్యాడర్‌లో పనిచేస్తున్న ఎం వంశీకాంత్‌ను దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ డిఇఎన్‌హెచ్‌ఎంగా పోస్టింగ్స్ కల్పించారు. కాగా హైదరాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఎంఇగా పనిచేస్తున్న కమల్‌కాంత్‌ను ఆగ్నేయ రైల్వే జోన్‌కు బదిలీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం. 05 to 13/TO/EE/R&B/Ongole/2025-26, తేది: 07.07.2025
పని పేరు: 2025-26 సంవత్సరానికి వార్షిక నిర్వహణ పనులు (9 పనులు) అంచనా మొత్తం: రూ.57.75 లక్షలు. బిడ్ డాక్యుమెంట్‌ల డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 18.07.2025 మ.3.00 గం. నుండి 01-08-2025 మ.3.00 గం. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్: tender.apeprocurement.gov.in చూడవచ్చును. ఫోన్ నం.08592-232664.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, R&B డివిజన్, ఒంగోలు
DIPR.No.16978/CL/Advt/1/1/2022-23, తేది: 14.07.2025

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada – 520002 (A.P.)
E Procurement Tender Notice
APCRDA invites tenders for the following works.

| S.No. | NIT Number | Name of the Work |
| --- | --- | --- |
| 1 | 13/MAU61-USIOHB(OTH)/170/2025-HB Dt:02.07.2025 | Providing Comprehensive Annual Maintenance Contract to the seven (07) Nos. of UPS systems installed in the buildings of the High Court of A.P. at Nelapadu, Amaravati, for the period of 1 Year"– Estimate Cost Rs.7,10,000/- |
| 2 | 11/ MAU61-USIOHB(OTH) /139/ 2025-HB /2nd call Dt:08.07.2025 | "Providing Comprehensive Annual Maintenance Contract to VRV and Split based Mitsubishi Make Air Conditioning Units installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh Nelapadu, Amaravati"– Estimate Cost Rs.1,80,000/- |
| The bid can be downloaded on AP e-procurement portal from 16.07.2025 to 31.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 31.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 31.07.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in | | |
| 3 | NIT No. 07/ MAU61-USIOT-T(RCW)/6/2025-IFR1 Dt. 11-07-2025 | "Providing BT Hot mix Road & Central Divider with Street Lighting from Salipeta Road Junction to Ganguru Donka Road (Chapalakundilu road)" Estimate Cost: Rs. 620.00 Lakhs. |
| The bid can be downloaded on AP e-procurement portal from 15.07.2025 to 29.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bids 29.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 29.07.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in | | |

Sd/- Commissioner, APCRDA, Vijayawada

మూర్ఖుడు ఏదో దూరాన సుఖం ఉందని నమ్ముతాడు, వివేకవంతుడు అది తన పాదాల దగ్గరే ఉందని భావిస్తాడు.

-జేమ్స్‌బస్పెన్ హేమ్

# 'కల్తీ'ని ఆపలేమా!

కల్తీకల్లు ప్రాణాలు తీస్తోంది. కాసులకు కక్కుర్తి పడి కలపకూడనివి ప్రాణాంతక, నిషేధిత విషపదార్థాలను కల్తీ చేస్తే జరిగేదిదే. ఈ విషయం తెలియనిదేమీ కాకపోయినా నిర్వాహకులు అధిక సంపాదన కోసం చేసే పనులు పరుల ప్రాణం మీదకు తెస్తున్నాయి. ప్రధానంగా తెలంగాణలో 'కల్లు' సంప్రదాయం శ్రామికజనానికి ఉల్లాసంగా ఉంటుంది. దానినాసరాగా తీసుకుని కల్తీ చేయడం వలన అది గుర్తించలేకపోవడం వారి ఆరోగ్యం పాడవుతోంది. కల్తీ శ్రుతి మించితే అనారోగ్యం వెంటాడుతుంది. కల్లు కంపౌండ్‌లపై కంట్రాక్టర్ల గుత్యాధిపత్యం ఉందని అదొక మాఫియాలా నడుస్తుంటాయని ఎన్ని ఆరోపణలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆ కారణం చేతనే అకారణంగా ఎన్నో ప్రాణాలు హరించుకుపోతున్నాయి. హైదరాబాద్ నగరంలోనే అధికారికంగా 104 కల్లు దుకాణాలున్నాయి. అయితే ఒకరికే ఎక్కువ దుకాణాలుండడం వలన 'కల్తీ'కి సంబంధించి అల్ప్రజోలమ్, సోడియం, బైకార్బొనేట్ అమ్మోనియం, శాఖరిన్ వాటిని కల్తీ చేసేందుకు వీలైన యంత్రాంగం, సరంజామా సమకూర్చుకునేందుకు వీలుంటుందని కల్లుగీత కార్మిక సంఘాల విశ్లేషణ. ఇంతవరకు గ్రేటర్ హైదరాబాద్‌లో కుకట్‌పల్లి దుర్ఘటనలో కల్తీ కల్లుకు పది మంది బలయ్యారు. కల్తీ కల్లు ఎవరికందినా ప్రాణం మీదకు తెస్తోంది. మొన్నటికి మొన్న జీడిమెట్లలో కల్తీకల్లు తాగిన నిజామాబాద్ జిల్లా బోపాల్‌కు చెందిన దంపతులు రామ్‌రెడ్డి నగర్‌లోని కల్లు దుకాణంలో కల్లుతాగి మంచానపడ్డారు. కాళ్లు, చేతులు లాగడం, పిచ్చిపిచ్చిగా ప్రవర్తించడం, పిచ్చిప్రేలాపనలు వారిని నిర్వీర్యుల్ని చేసింది. శరీరంలో సత్తా ఉడిగి మంచాన పడి ఉన్నారు. నేరుగా తాటి చెట్టు నుంచి తీసే 'నీరా' శరీరానికి మంచిదేనని వైద్యులే చెబుతుంటారు. కాగా అందులో 'కల్తీ' జరిగితే ఇంకేముంది? అని కల్తీకల్లు మరణాలు సంభవించినప్పుడల్లా తేటతెల్లమయ్యేదే. కానీ ఇప్పుడున్న పరిస్థితులు వేరుగా ఉన్నాయి. ముడిపదార్థాలు సరఫరా కాకుండా చూడడంలోనూ ప్రభుత్వ వైఫల్యం కనపడుతోంది. ఈ వృత్తి మీద దాదాపు రెండున్నర లక్షల మంది గీతవృత్తి కార్మికులు ఆధారపడి ఉంటారు. కల్తీ కల్లు విక్రయాలు కూడా నెలకు కోట్ల మీదనే ఉంటుంది. ఇంతవరకు పొడిగా లభించే క్లోరల్ హైడ్రేట్, డెజోపామ్, ఆల్ఫాజోలంను లిక్విడ్‌గా మార్చి అసలు సిసలు కల్లులో కలపడం వల్లనే కల్తీ ప్రభావతీవ్రత ఎక్కువ కనపడుతోందని తాజా వ్యవహారంలో ఆరోపణలున్నాయి. ఇలా వచ్చే ఏ రకమైన ఆరోపణలకూ ఇటు ఎక్సైజ్ శాఖ కానీ అటు ప్రభుత్వం కానీ సమాధానమిచ్చే పరిస్థితి లేదు. ఏదో మద్యం ధరలు పెరగడం వల్లనే కల్లుకు గిరాకీ పెరిగిందని కొందరు చెప్పబోతున్నా గిరాకీని ఆసరాగా మరో చుక్కకలిపి కల్తీగా మార్చేయడం ఎలా చూసినా తప్పే అవుతుంది. కల్లులో ఎలాంటి రసాయనాలు కలపకుండా సేవిస్తే ప్రాణాలకు ముప్పేమీ ఉండదు. సామాన్యులకు ఈ విషపూరిత ద్రావకాన్ని అందించే కల్తీకల్లును నిరోధించేందుకు ఎన్నో మార్గాలున్నాయి. 'నీరా'కల్లు తప్ప మరేదీ తాగద్దని చెబుతున్నా అందులో కల్లు కలపకుండా తీసుకోవలసిన ప్రామాణికాలు ఏవీ ప్రభుత్వం దగ్గర ఉన్నట్లు లేదు. ప్రధానంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న తాటి, ఈత చెట్ల నుంచి వచ్చే స్వచ్ఛమైన కల్లుకన్నా ఎక్కువ పరిమాణంలోనే కల్లు అమ్మకాలు జరుగుతున్నాయని ప్రభుత్వం వద్ద లెక్కలున్నాయి. కాగా ఎక్సైజ్‌శాఖ అధికారులకు ఇవన్నీ తెలిసినా కల్లు ప్రియుల పక్షాన కావల్సినంత కల్లుకోసం కళ్లగప్పు కుని కూర్చుంటున్నారా అన్నట్లు వారి అజమాయిషీ ఉంటోంది. ఇదే అభ్యంతరకరం. నిషేధిత మత్తు పదార్థాలు మోతాదుకు మించి కలిపినప్పుడే కల్తీ మరణాలు సంభవిస్తాయి. లేకున్నా వికారాలకు తక్కువేం లేదు. ఆస్పత్రుల పాలవడం, ఆర్థికంగా చితికిపోవడం కూడా ఈ వ్యసన పర్యవసానమే. మిథైల్ ఆల్కహాల్, కూడా కల్లులో కలిపితే బాగా మత్తువస్తుందని, దీనిని కూడా కలుపుతారని వెల్లడి. గత కొద్దికాలంగా జంటనగరాలకు, పరిసర గ్రామాల్లో సైతం ఆధునీకరణ పేరిట రహదార్ల విస్తరణకు, ఇతరత్రా నిర్మాణ కార్యక్రమాల కోసం రోడ్డువారనే ఉన్న తాటి, ఈత చెట్లు నరికివేతతో కల్లు తక్కువగా లభ్యమవుతోందని అంచనాలున్నాయి. 'కల్తీ'కల్లు తాగి బలౌతున్నారన్న విషయం ఇవ్వాళ కొత్తేమీ కాదు. కానీ దానిని నిరోధించాలని, విస్తృత వ్యాప్తిని అరికట్టాలని దృడసంకల్పం లేకపోవడమేఈనాటి దుర్ఘటనలకు కారణమౌతోంది. ప్రధానంగా కోరల్ హైడ్రేట్ నాడీ మండలంపై ప్రభావం చూపుతుంది. పేగును మెలి పెడుతుంది. లివర్ డ్యామేజి అవుతుంది. ఇలా కల్తీకల్లునే మరో రూపంలో సింథటిక్ కల్లు అని కూడా అంటుంటారు. చాలా మందికి ఈ దుర్వ్యసనంలో 'కల్తీ' రకాలు తాగితే ప్రాణం వదిలేయా ల్సి వస్తుందని, తెలుసున్నా కల్తీ ఏదో స్వచ్ఛమైనదేదో పసికట్టలేక కానీ వ్యసనానికి ఆగలేక తాగడం మాన లేకపోతున్నారు. కల్లు ప్రియు లకు ప్రభుత్వం నుంచి స్వచ్ఛ మైన కల్లు సరఫరాకు భరోసా లేకపోవడం దురదృష్టకరం. కల్లు దుకాణాలపై నిఘాలో నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ ఠాణా సిఐని సస్పెండ్ చేశారు. ఎక్సైజ్ సిబ్బందిని విచారణకు ఆదేశించారు. 2014లో కనీసం 20 మంది మృతి చెందారు. తాజా దుర్ఘటనలో ఇంతవరకు 10 మంది మృతి చెందారు. చాలా మంది ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. దుర్ఘటనను ప్రభుత్వం ఛాలెంజ్‌గా తీసుకుని కల్తీకల్లు జనానికి అందకుండా పకడ్బందీ వ్యూహంతో ముందుకు కదిలితే మరో మరణానికి అవకాశం లేని పరిస్థితులను చూడవచ్చు.

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.



జియోర్జ్ ఎలైట్

పాఠకుల తక్కువ సమయం తీసుకొని ఎక్కువ విజ్ఞానం అందించే రచయిత ప్రతిభావంతుడు.



సి.సి.కోల్టన్

# ప్రజావాక్కు



## ఎంత మందికని ఇస్తారు

**మంత్రి** పదవికోసం తరచు ఢిల్లీకిచక్కర్లు కొట్టడం, పైరవీలు చేయడం, మంత్రిపదవి ఇవ్వకపోతే రాజీనామా బెదరింపులు, ఫిరాయింపులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం మంత్రివర్గ విస్తరణ సమయంలో ఎమ్మెల్యేల తీరు ఇలా ఉంటోంది. శాసనసభ స్థానాలను బట్టి మంత్రి పదవులు ఇవ్వవలసి ఉంటుంది. పరిమితులు దాటి పదవులు ఇవ్వటానికి కుదరదు. ఎమ్మెల్యే ఎన్నికయిన వారికి ఈ మాత్రం తెలియదా? మంత్రివర్గ విస్తరణ జరిగే ప్రతీసారి ఎందుకు మొండిగా, మూర్ఖంగా ప్రవర్తిస్తుంటారు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## పరిశోధనలకు కీలకపాత్ర ఇవ్వాలి

**విద్య** అనేది కేవలం పాఠ్యపుస్తకాల పరిమితి కాదు. జ్ఞానాన్ని సృజనాత్మకంగా అన్వేషించడమే నిజమైన విద్య. ఈఅన్వేషణలో పరిశోధనకు కీలకపాత్రఉంది. విశ్వ విద్యాలయాల ప్రతిష్ఠ, విద్యార్థుల మేధోవికాసం అన్నీ పరిశోధనపై ఆధారపడిఉంటాయి. పరిశోధన విద్యార్థుల్లో లోతైన ఆలోచనలను, సమస్యలపై విశ్లేషణాత్మక దృష్టిని పెంపొందిస్తుంది. ఇది నూతన ఆవిష్కరణలకు దారితీసే మార్గం. పైగా, సమాజానికి అవసరమైన పరిష్కారాలను అందించగల సామర్థ్యాన్ని విద్యార్థులకు కలిగిస్తుంది. ఇది కేవలం విశ్వవిద్యాలయాలకే పరిమితం కాకుండా, పాఠశాల స్థాయిలోనే ఈ సంస్కృతిని ప్రారంభించాలి. చిన్న తరగతుల్లో నుంచే పర్యావరణం, సైన్స్, సమాజశాస్త్రం తదితరాల్లో చిన్న ప్రాజెక్టుల రూపంలో పరిశోధనోన్ముఖ ఆలోచనలకు ప్రోత్సాహం ఇవ్వాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## రాజ్యాంగాన్ని అనుసరించి పాలించండి

**విశ్వాసాలు** కలిగి ఉన్న వారిపైన దాడి చేస్తుండడం విషాదం. ఇక్కడ గమనించవలసిన విషయం ఇంకొకటి ఉంది. రాజ్యం తమ సొంత పౌరులపైనే దాడి చేస్తుండడం గమనించవచ్చు. దేశంలో2004లో మొదటి సారి ఉమ్మడి రాష్ట్రంలోచర్చల ప్రయోగం జరిగింది. దానికి ప్రజా మద్దతు కూడా లభించింది. భూ సంస్కరణలు గిరిజనులు 1/70 చట్టం లాంటివి చాలా వరకు చర్చకు వచ్చాయి. ఇవ్వాళ ప్రజా ఉద్యమాల వల్లనే ఉపాధి హామీ చట్టం భూ సేకరణ చట్టం లాంటివి రూపుదిద్దుకున్నాయి.

- భారత శ్రీరాములు, ముత్తరాం

## విమానంలో తెలుగు భాషకు పట్టం

**తెలుగు** రాష్ట్రాలలో తెలుగు భాష వినియోగంపై భాషాభిమానులు ఆందోళనచెందుతున్న వేళ హైదరాబాదునుంచి దుబాయ్ వెళ్లే ఎమిరేట్స్ విమానంలో తెలుగు భాషకు పట్టం కట్టడం భాషా అభిమానులను ఆనందింప చేస్తోంది. ఎమిరేట్స్ విమానంలోభోజన పట్టికను అరబిక్, ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ ముద్రించారు. విమాన భోజన మెనూ కార్డులో తెలుగు అక్షరాలు చూసిన ఆంధ్రులు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. ఇటీవల మహా కుంభమేళాలోనూ తెలుగు బోర్డులు వెలిశాయి. ఇటువంటి వార్తలు వింటుంటే తెలుగు ప్రేమికుల హృదయం ఉప్పొంగుతోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలుగు భాష వినియోగం పట్ల శ్రద్ధ పెట్టాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## చిట్‌ఫండ్ కంపెనీలతో మోసపోకండి

అనేక చిట్‌ఫండ్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టి తర్వాత దివాలా తీసేసే కంపెనీలు కొన్ని. దివాలా తీశామంటున్నారో లేకపోతే మొత్తం డబ్బులుతీసుకుని పారిపోతున్నారో ఎవ్వరికీ తెలియదు. రెండవదే నిజం. యాడ్‌లో చూసి తమ ప్రియతమ సెలబ్రిటీ ఇదిగోగోతిలో దూకమన్నాడు అని దూకి చేతులు కాలాక లోబోదిబో అంటూ రోడ్ ఎక్కేవారు కొందరు. అలాంటిదే మొన్న జరిగిన ఒక రియల్ ఎస్టేట్‌కి ఒక ప్రముఖ నటుడు ఇచ్చిన యాడ్. ఇక్కడ కొనేవారే కాక యాడ్ ఇచ్చే ప్రముఖులు కూడా ఆయా కంపెనీ క్రెడిబిలిటీ చూసి యాడ్ ఇవ్వాలి.

- గార్లపాటి సీతారామయ్య,హైదరాబాద్

## ఇంటి పరిస్థితులను కూడా పట్టించుకోండి

**భారత** ప్రధాని నరేంద్ర మోడీ గత ప్రధానులు ఇతర దేశాల పార్లమెంట్లలో చేసిన 17ప్రసంగాలతోసమానంగా తాను ఒక్కడే గత పదకొండేళ్లలో అన్ని దేశ పార్లమెంట్లలో ప్రసంగించిన ఘనతను పొందారు. దీనితో ప్రధాని పదవిని చేపట్టిన నుండి ఇప్పటి వరకు 27 అంతర్జాతీయ అత్యధిక గౌరవ పురస్కారాలు పొందిన ప్రధాని నరేంద్ర మోడీ ఒకే ఒక్కరు గావచ్చు. ఈయన రచ్చ గెలుస్తున్నారు. ఇంటగెలిచారా అంటే అనుమానస్పదమే. ఐపి ఎస్95లో రిటైరయిన పబ్లిక్ సెక్టార్ఉద్యోగులు గత 11 సం॥రాలుగా నెలకు వెయ్యి రూపాయల ఫించన్ తో బతకలేక వయసు మీద పడ్డా బయట ఏవేవో చిన్నా చితకా పనులు చేస్తూ చావలేక బ్రతకలేక బ్రతుకీడుస్తున్నారు. ఇంటి పరిస్థితులను కూడా పట్టించుకోండి.

- డా. ఎన్. ఎస్. ఆర్. మూర్తి, సికింద్రాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఈసారైనా డీలిమిటేషన్ జరిగేనా?

*ప్రజాస్వామ్యంలో సంఖ్యా బలానిదే పైచేయి. చట్టసభలలో మెజారిటీ సభ్యుల నిర్ణయాలను మైనారిటీ సభ్యులు భరించాల్సిందే. ప్రజలందరికీ సర్వసత్తాక సార్వ భౌమ అధికారం వున్నప్పటికీ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాలకు చెందిన సభ్యులు చేసిన నిర్ణయానిదే పైచేయి అవుతుంది. జనాభా ప్రాతిపదికన లేదా నిష్పత్తి ప్రకారం పునర్విభజన జరిగితే పార్లమెంటులో ఉత్తరాది రాష్ట్రాల ప్రధానంగా ఉత్తరప్రదేశ్, బీహార్ సంఖ్యాబలం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరగక ముందు దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధికంగా 42 స్థానాలు ఉండగా తమిళనాడుకు 39, కర్ణాటకకు 28, కేరళకు 20 స్థానాలు ఉండేవి. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా వున్నసమయంలో కేంద్రంలో కీలకంగా వుండేది.*



అన్నవరపు బ్రహ్మయ్య

మనదేశంలో నిజానికి 1981లో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కార్యక్రమం నిర్వహించాల్సి వుంది. అయితే ఆనాడు దేశ జనాభా విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ముందుగా దేశంలో జనాభా నియంత్రణ కార్యక్రమాలుఅమలు చేయాలన్న తలంపుతో డీలిమిటేషన్ కార్యక్రమాన్ని 2021 సంవత్సరంలో నిర్వహించే జనగణన తర్వాత చేయాలని ఆనాటి పార్లమెంటులో తీర్మానం చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితులు గమనిస్తుంటే ఈసారైనా డీలిమిటేషన్ ప్రక్రియ అసలు జరుగుతుందా? లేదా? అనే అనుమానం కలుగుతోంది. సహజంగా డీలిమిటేషన్ ప్రక్రియను పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన 'డీలిమిటేషన్ కమిషన్' నిర్వహిస్తుంది. స్వాతంత్ర్యం లభించిన తర్వాత 1951, 1961, 1971లలో జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ నిర్వహించారు. ప్రస్తుతం లోక్‌సభలో వున్న 543 నియోజకవర్గాల సీట్ల సంఖ్యను 1971జనాభా లెక్కల ఆధారంగా నిర్ణయించారు. ఆనాటి దేశ జనాభా 54.8 కోట్లు. సహజంగా జనాభా సంఖ్యను బట్టి నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయిస్తారు. కాని ప్రస్తుతం పరిస్థితుల్లో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను నిర్ణయించే పక్షంలో కొన్ని రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరిగే అవకాశం వుంది. అందువల్ల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో సహ పలువురు ముఖ్యమంత్రులు జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజను వ్యతిరేకిస్తున్నారు. 1971 జనాభా లెక్కల సేకరణ తర్వాత దేశవ్యాప్తంగా విస్తృతంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలు చేశారు. అయితే ఆయా రాష్ట్రాల సామాజిక పరిస్థితులను బట్టి కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా అమలయ్యాయి. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి కొన్ని రాష్ట్రాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు చాలా మందకొడిగా అమలయ్యాయి. ఇదే సమయంలో కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు చాలా పగడ్బందిగా అమలయ్యాయి. దాంతో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు సరిగా అమలు కాని రాష్ట్రాలలో జనాభా ఎక్కువగా వుంటే, నియంత్రణ కార్యక్రమాలు సక్రమంగా అమలైన రాష్ట్రాలలో జనాభా తగ్గిపోయింది. ఈ స్థితిలో జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగే పక్షంలో ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి కొన్ని రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలు విపరీతంగా పెరిగే అవకాశం వుండగా, కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని సవ్యంగా అమలు చేసిన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాల సంఖ్య గణనీయంగా తగ్గిపోతాయి. ఉదాహరణకి జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలు పెంచే పక్షంలో ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లోక్‌సభ సీట్ల సంఖ్య 80నుంచి 91కి, బీహార్ రాష్ట్రంలో 40నుంచి 50సీట్లకు పెరుగుతాయి. ఇదే సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వున్న 42సీట్లసంఖ్య 34కి, తమిళనాడులో 39సీట్ల సంఖ్య 31కిపడిపోతాయి. ఈ స్థితిలో డీలిమిటేషన్‌లో లోక్‌సభ స్థానాలను యధావిధిగా కొనసాగించడం మంచిదని కొంతమంది మేధావులు సూచిస్తున్నారు.





ఎందుకంటే జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాలను పెంచడం ఆచరణ సాధ్యం కాదు. ముందుగా చెప్పుకొన్నట్టుగా 1971వ సంవత్సరంలో దేశ జనాభా 54.8 కోట్లు. ఆనాటి జనాభా ప్రకారం 543స్థానాలు వుంటే, నేటి జనాభా దాదాపు 150 కోట్లకు కనీసం 1500 స్థానాలకు పెరగాల్సి వుంటుంది. ఈ స్థానాలకు తోడు మూడోవంతు అంటే500 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలను కూడా కలపాల్సి ఉంటుంది. ఇంతమంది సభ్యులకు పార్లమెంటు భవనంలో సీట్లు కేటాయించడం కూడా సాధ్యంకాదు. కొత్తగా నిర్మించిన పార్లమెంటు భవనంలో లోక్‌సభ, రాజ్యసభలో మొత్తం 1272 సీట్లు మాత్రమే వున్నాయి. అంతేకాకుండా భారత దేశ జనాభా భవిష్యత్తులో అంటే మరో మూడు దశాబ్దాల పాటు పెరుగుతూనే వుంటుంది. భారతదేశ జనాభా సగటున 15 శాతం వంతున రాబోయే మూడు దశాబ్దాలలో దాదాపు 165170 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. (మూడు దశాబ్దాల తర్వాత జనాభా తగ్గడం ప్రారంభం అవుతుంది). ఈ స్థితిలో ప్రతి పది సంవత్సరాలకు లోక్‌సభ స్థానాలు పెంచడం అసాధ్యం. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 1913వ సంవత్సరానికి ముందు ప్రతి పదేళ్లకు జనాభా ప్రాతిపదికన కాంగ్రెస్(పార్లమెంటు)లో సీట్ల సంఖ్య పెంచినప్పటికీ 1913 నుండి ప్రతినిధుల సభలో సీట్లసంఖ్య 435కి పరిమితం చేశారు. అమెరికా జనాభా 1911లో 9.4 కోట్లు వుండగా ప్రస్తుతం అంటే 2024 నాటికి దాదాపు నాలుగు రెట్లు పెరిగి 34 కోట్లకు చేరుకుంది. అయినా అమెరికా కాంగ్రెస్లో ప్రతినిధుల సీట్ల 435 గానే ఉంది. అదే విధంగా భారతదేశంలో కూడా పైన పేర్కొన్న అంశాల నేపథ్యంలో రాష్ట్రాలలో అసెంబ్లీస్థానాలలో మార్పులు చేర్పులు చేసినా, లోక్‌సభ స్థానాల సంఖ్యను యధాతథంగా 543 ఉండే అవకాశం కూడా ఉందని భావిస్తున్నారు. ఇదే జరిగితే దక్షిణాది, ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల మధ్య తలెత్తిన సీట్ల గొడవ కూడా సద్దుమణుగుతుంది. జనాభా ప్రాతిపదికన కాకుండా నిర్ణీత నిష్పత్తిలో 543లోక్‌సభ స్థానాలను 843కి పెంచే పక్షంలో రాష్ట్రాల జనాభాతో నిమిత్తం లేకుండా అన్ని రాష్ట్రాల లోక్‌సభ స్థానాలు పెరుగుతాయనే ప్రతిపాదనను కూడా కొన్ని రాజకీయ పార్టీలు ప్రతిపాదిస్తున్నాయి. నిష్పత్తి ప్రకారం నిర్వహిస్తే అన్ని రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలు పెరుగుతాయి. ఉదాహరణకి పైన తెలిపిన నిష్పత్తిలో లోక్‌సభ స్థానాలు పెంచే పక్షంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో లోక్‌సభ సీట్ల సంఖ్య 80 నుంచి 143కి, బీహార్ రాష్ట్రంలో 40నుంచి 79సీట్లకు పెరుగుతాయి. ఇదే సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న 42 సీట్ల సంఖ్య 54కి, తమిళనాడులో 39 సీట్ల సంఖ్య 49కి పెరుగుతాయి. ప్రజాస్వామ్యంలో సంఖ్యాబలానిదే పైచేయి. చట్టసభలలో మెజారిటీ సభ్యుల నిర్ణయాలను మైనారిటీ సభ్యులు భరించాల్సిందే. ప్రజలందరికీ సర్వసత్తాక సార్వభౌమ అధికారం వున్నప్పటికీ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాలకు చెందిన సభ్యులు చేసిన నిర్ణయానిదే పైచేయి అవుతుంది. జనాభా ప్రాతిపదికన లేదా నిష్పత్తి ప్రకారం పునర్విభజన జరిగితే పార్లమెంటులో ఉత్తరాది రాష్ట్రాల ప్రధానంగా ఉత్తరప్రదేశ్, బీహార్ సంఖ్యాబలం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరగక ముందు దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధికంగా 42 స్థానాలు ఉండగా తమిళనాడుకు 39, కర్ణాటకకు 28, కేరళకు 20 స్థానాలు ఉండేవి. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా వున్నసమయంలో కేంద్రంలో కీలకంగా వుండేది. ఉదాహరణకి కేంద్రంలో ఒక సమయంలో తెలుగుదేశంపార్టీ 36 స్థానాలతో లోక్‌సభలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించగలిగింది. అదే సమయంలో తమిళనాడు, ఆంధ్రప్రాంతానికి చెందిన అధికారులు కూడా కేంద్రంలో ఎక్కువగా వుండేవారు. దాంతో కేంద్రంలో ఏపనైనా వేగంగా జరిగేది. కాని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ 25 లోక్‌సభ స్థానాలకు, తెలంగాణ 17 లోక్‌సభ స్థానాలకు పరిమితం అయ్యాయి. దాంతో కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యత కూడా తగ్గిపోయింది. •

# నైపుణ్యమే యువత భవిష్యత్ మూలధనం

వెంకటరమణ గిలకత్తుల

ప్రపంచ జనాభాలో సుమారు 16 శాతం మంది యువత (15-24 సంవత్సరాల వయస్సు) ఉండటం, మానవ వనరుల పరంగా అపూర్వమైన అవకాశం. అయితే, ఈ సమృద్ధి యువతరం సవాళ్లను ఎదుర్కొంటోంది. నిరుద్యోగం, పేదరికం, 40 యువతకు మార్కెట్ అవసరాలకు తగినట్లు నైపుణ్య శిక్షణ లేకపోవడం వల్ల సామర్థ్యం పూర్తిగా వినియోగించబడట్లేదు. ప్రపంచం వేగంగా డిజిటల్ వైపు ప్రయాణిస్తున్న తరుణంలో, కాలానుగుణ మార్పులకు సన్నద్ధం చేయడం అత్యవసరం. నైపుణ్యాలు కేవలం ఉపాధి మార్గమే కాదు - అవి వ్యక్తిగత అభివృద్ధికి, ఆత్మవిశ్వాసానికి, ఆవిష్కరణలకు పునాది. యువత ఉద్యోగం కోసం ఎదురుచూసే స్థితిలో కాకుండా, స్వయం ఉపాధికి సిద్ధమయ్యే స్థితికి చేరే మార్గం నైపుణ్యమే. సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, డిజిటల్ కంపెటెన్సీలు, వ్యవసాయం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు ప్రతి రంగంలో నైపుణ్యాలతో శిక్షణ పొందిన యువత దేశాభివృద్ధికి కీలకం. ప్రతి నైపుణ్యం ఒక విలువైన సంపదగా మారుతుంది. అది వ్యక్తిని మాత్రమే కాదు సమాజాన్ని కూడా వెలుగులోకి తీసుకురాగలదు. యునెస్కో, ఐఎల్‌వో, యునిసెఫ్, యునిడో వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రపంచ యువత కోసం స్కిల్స్ ఫర్ యూత్, డీసెంట్ జాబ్స్ ఫర్ యూత్, ఫ్యూచర్ ఆఫ్ వర్క్ వంటి కార్యక్రమాల ద్వారా శిక్షణా అవకాశాలు అందిస్తున్నాయి. నైపుణ్యాలను సమాజ సంక్షేమమే పునాదిగా, సమాన అవకాశాల కల్పన దిశగా ఈ సంస్థలు గ్లోబల్ అవగాహన పెంచుతున్నాయి. భారత ప్రభుత్వం



2015 లో ప్రారంభించిన స్కిల్ ఇండియా మిషన్, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా లక్షలాది యువత శిక్షణ పొందుతున్నారు. ప్రత్యేకించి గ్రామీణ యువత, మహిళా యువత, వలస కార్మికులు వంటి వర్గాలకు చేరువయ్యే ప్రయత్నాలు అభినందనీయం. నాణ్యమైన శిక్షణ, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన కార్యక్రమాలు, ఉపాధికి అనుసంధానించే వ్యవస్థలు నెలకొల్పాల్సిన అవసరం ఉంది. నగర, గ్రామం మధ్య నైపుణ్య భేదం తగ్గించేందుకు మొబైల్ డిజిటల్ ట్రైనింగ్ లాబ్‌లు, మెంటార్ కౌన్సిలింగ్ కేంద్రాలు, వర్చువల్, ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లు మరింత విస్తరించడం అత్యావశ్యం. నైపుణ్యం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం, నమ్మకం పెరుగుతుంది. ఈ నైపుణ్యాలు వారిని ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చగలవు. యువతకు తగిన మార్గనిర్దేశం, శిక్షణ, కాలానుగుణ మార్పులను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని అందించడం ప్రభుత్వాలు, విద్యా సంస్థలు, పరిశ్రమల బాధ్యత. నాయకత్వ లక్షణాలపైశిక్షణ, కమ్యూనికేషన్, జట్టు కృషి, భావోద్వేగ నియంత్రణ మొదలగు అంశాలపై శిక్షణ ఇప్పించాలి. యువత దేశ భవిష్యత్తుకు పునాది. సరైన అవకాశాలు కల్పించడం ఓ విధి మాత్రమే కాదు. అది మన భవిష్యత్తు పట్ల నిబద్ధత. నైపుణ్యం లేని సమాజం చైతన్యం లేని భవిష్యత్తుతో సమానం. నైపుణ్యం అనేది వ్యక్తిగత విజయం కోసం మాత్రమే కాదు, సమాజ సుస్థిరతకు, ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శక శక్తి. యువతను సాంకేతికత, సృజనాత్మకత, మానవీయ విలువల మేళవింపుతో తీర్చిదిద్దితే వారి చేతుల్లో ఉండే జ్ఞానం ప్రపంచ సుస్థిర భవిష్యత్తు వైపు నడిపిస్తుంది. •

# ప్లాస్టిక్ బెడద నివారణకు ఓ అద్భుత శిలీంధ్రం!



యేచన్ చంద్రశేఖర్

ప్లాస్టిక్ వ్యర్థాలు, సముద్రాలు, నదులు, భూమితోసహా వివిధ పర్యావరణ వ్యవస్థలలో పేరుకుపోయి, మైక్రోప్లాస్టిక్‌లు, నానోప్లాస్టిక్‌లుగా రూపాంతరం చెందుతాయి. మారుమూల ప్రాంతాలలో సైతం కనుగొనబడే ఈ సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు వాతావరణంలో స్థిరంగా ఉంటాయి. ప్లాస్టిక్ పూర్తిగా కుళ్లిపోవడానికి, మట్టిలో కలిసిపోవడానికి వందల లేదా వేల సంవత్సరాలు పట్టేఅవకాశం ఉంది. ఏటా 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలవడం అత్యంత ఆందోళనకరమైన అంశం. అయితే, అమెజాన్ ఉష్ణమండల వర్షారణ్యాలలో (అమెజాన్ రెయిన్‌ఫారెస్ట్) కనుగొనబడిన "పెస్టలోటియోప్సిస్ మైక్రోస్పొరా" అనే అద్భుతమైన శిలీంధ్రాలు (ఫంగస్) ప్లాస్టిక్ కాలుష్య సమస్యను పరిష్కరించడంలో సహాయపడే సామర్థ్యం ఉన్నందున పర్యావరణ శాస్త్రవేత్తల దృష్టిని అమితంగా ఆకర్షించింది. అమెజాన్ వర్షారణ్యంలో శాస్త్రవేత్తలు ఒక అద్భుతమైన శిలీంధ్రాన్ని (ఫంగస్) కనుగొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన పర్యావరణ సమస్యలలో ఒకటైన ప్లాస్టిక్ కాలుష్యాన్ని పరిష్కరించడంలో సహాయపడుతుంది. యేల్ విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం ప్రకారం, పెస్టలోటియోప్సిస్ మైక్రోస్పొరా అని పిలువబడే ఈ శిలీంధ్రం, ఇన్సులేషన్ నుండి పాదరక్షల వరకు ప్రతిదానిలోనూ ఉపయోగించే సాధారణ రకం ప్లాస్టిక్ అయిన పాలియురేతేన్‌ను విచ్ఛిన్నం చేసే ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది వాయురహిత లోతైన ప్లాస్టిక్ వ్యర్థాల తరలింపు వాతావరణాలలో సైతం మనుగడ సాగించి ప్లాస్టిక్‌ను క్షీణింపజేయగలదు. ప్లాస్టిక్ అత్యంత ప్రబలమైన సముద్ర కాలుష్య కారకంగా మారి ప్లాస్టిక్ ఉపరితలాలు సముద్రంలో వేగంగా పెరుగుతున్న తరుణంలో హవాయి విశ్వవిద్యాలయ పరిశోధకులు ఇటీవల హవాయి సమీప తీర వాతావరణం నుండి అనేక జాతుల శిలీంధ్రాలు ప్లాస్టిక్‌ను క్షీణింపజేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కనుగొనడంతో పాటు కొన్నింటిని వేగంగా అభివృద్ధి చేయవచ్చని తెలుసుకున్నారు. నేటి వాతావరణంలో అత్యధిక కాలంపాటు మనగలిగే ప్లాస్టిక్‌ను ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో అధోకరణం చేయడం దాదాపు అసాధ్యం అని హవాయి విశ్వవిద్యాలయం పరిశోధకులు అన్నారు. ప్రకృతి నుండి ప్లాస్టిక్‌ను పూర్తిగా తొలగించడానికి, పునర్వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కొత్త మార్గాలను అన్వేషించేందుకు సముద్ర శిలీంధ్రాలు ఒక ఆశాజనకమైన అంతగా ఉపయోగించని వనరులుగా వారి పరిశోధన తెలియచేస్తుందన్నారు. ఈ ఆవిష్కరణను ముఖ్యంగా ఉత్తేజపరిచే విషయం ఏమిటంటే, శిలీంధ్రం కార్బన్ ఏకైక వనరుగా ప్లాస్టిక్‌పై జీవించగలదు. ఇతర పోషకాలేవీ అవసరం లేకుండా మనుగడ సాగించే ఈ శిలీంధ్రాలు ప్రత్యేకించి ఆక్సిజన్ లేని వాతావరణాలలో, అంటే చెత్త ప్రదేశాలలో



లోతైన పొరలలో ప్లాస్టిక్‌వ్యర్థాలను క్షీణింపచేస్తాయి. ప్లాస్టిక్‌ను అధోకరణం చేస్తున్నప్పుడు, శిలీంధ్రం దానిని పర్యావరణానికి హానిచేయని సేంద్రీయ సమ్మేళనాలుగా మారుస్తుంది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, సింథటిక్ పాలిమర్‌లలోని కఠినమైన రసాయన బంధాలను విడదీయగల ఫంగస్ ద్వారా ఉత్పత్తి చేయబడిన ఎంజైమ్‌ల ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతుంది. కాలుష్య కారకాలను శుభ్రపరచడానికి జీవులను ఉపయోగించే ప్రక్రియ అయిన బయోరిమిడియేషన్ (బ్యాక్టీరియా లేదా ఫంగస్‌వంటి జీవుల వాడకంద్వారా పర్యావరణం నుండి కాలుష్య కారకాలను తొలగించడం) కోసం సాధనాలుగా శిలీంధ్రాల సామర్థ్యంపై ఈ ఆవిష్కరణ ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. దీనిని వాణిజ్యపరంగా అభివృద్ధి చేయడానికి మరిన్ని పరిశోధనలు అవసరం అయినప్పటికీ, మానవ నిర్మిత పదార్థాల వల్ల కలిగే కొన్ని నష్టాలను తొలగించడానికి ప్రకృతి మనకు ఎలా సహాయపడుతుందో చెప్పడానికి పెస్టలోటియోప్సిస్ మైక్రోస్పొరా ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ఫంగస్‌ను వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడానికి మరింత లోతైన పరిశోధనలు అధ్యయనం అవసరమైనప్పటికీ ఇది ప్లాస్టిక్ కాలుష్యాన్ని పరిష్కరించడంలో అద్భుతమైన సామర్థ్యం చూపే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఉత్పత్తిదారులకు తక్కువ ఉత్పత్తి వ్యయం, వినియోగదారులకు చౌకైనవి, తేలికైనవి, దృఢమైనవి, మన్నికైనవి, బహుళార్థప్రయోజనకరమైనవి, అచ్చు వేసేందుకు లేదా పోత పోసేందుకు అనువైనవి కావడంతో ప్లాస్టిక్ విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఈ విలక్షణ లక్షణాల కారణంగా ప్యాకేజింగ్ నుండి నిర్మాణం ఆరోగ్య సంరక్షణ వరకు వివిధ పరిశ్రమలలో విస్తృత శ్రేణిలో ప్లాస్టిక్ ఉపయోగించబడుతోంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం ప్లాస్టిక్ వినియోగంలో ప్యాకేజింగ్ పరిశ్రమ దాదాపు 40శాతం వాటా కలిగిఉంది. ప్లాస్టిక్‌లతేలికైన స్వభావం, మన్నిక, తక్కువ ఖర్చు, ఉత్పత్తులను సురక్షితంగా ఉంచడంతోపాటు నిల్వ జీవితాన్ని పొడిగించే సామర్థ్యం కారణంగా ప్యాకేజింగ్‌లో వాటికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్లాస్టిక్‌ను ఉపయోగించే పరిశ్రమలలో బొమ్మల పరిశ్రమ ఒకటి. మొత్తం బొమ్మలలో 90శాతం కంటే ఎక్కువబొమ్మలు ప్లాస్టిక్‌తో తయారు చేయబడతాయని ఒక అంచనా. కొన్ని నివేదికల ప్రకారం 80 శాతం వరకు ప్లాస్టిక్ బొమ్మలు కొనుగోలు చేసిన ఒక సంవత్సరంలోపు నిరుపయోగంగా మారి ప్లాస్టిక్ వ్యర్థాలుగా పర్యావరణంలోకి వచ్చి చేరుతాయి. పర్యారణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ సమస్యను పరిష్కరించడానికి ముందుగా ప్లాస్టిక్ ఉత్పత్తిని తగ్గించడం, ప్రత్యేకించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను తగ్గించడానికి ప్రతిష్టాత్మక లక్ష్యాలు అవసరం. వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచడం, పునరుత్పత్తి సేకరణ నిష్పత్తిని పెంచడంసహా సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను అమలుచేయడం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌లకు బదులుగా పునర్వినియోగించదగిన, స్థిరమైన ప్రత్యామ్నాయాల వాడకాన్ని ప్రోత్సహించడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలను గణనీయంగా తగ్గించవచ్చు. గ్లోబల్ ప్లాస్టిక్ ఒప్పందం వంటి అంతర్జాతీయ ఒప్పందాలు ప్లాస్టిక్ మొత్తం జీవిత చక్రాన్ని పరిష్కరించే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆదిశగా కృషి చేస్తు న్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంతో సంభవించే పర్యావరణ, ఆరోగ్య ప్రమాదాలు ప్లాస్టిక్ పై ఆధారపడటాన్ని తగ్గించడం తోపాటు దానిహానికరమైన ప్రభావాలను తగ్గించడానికి తీసుకోవలసిన చర్యల ఆవశ్యకతను నొక్కిచెబుతున్నాయి. వివిధ పరిశ్రమ వర్గాలతో పాటు వ్యక్తిగత వినియోగదారులు కూడా ప్లాస్టిక్ వినియోగం విషయంలో 3ఆర్ సూత్రాన్ని త్రికరణ శుద్ధిగాపాటించి పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించాలి. •

Main tab page 111_Main tab page 111.qxd 7/15/2025 12:34 AM Page 1



## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

### - దర్శి ఏఎంసీ చైర్మన్‌గా దారం నాగవేణి బాధ్యతలు స్వీకరణ

**దర్శి, జులై 14, ప్రభాతవార్త**



దర్శి మార్కెట్ యార్డు చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దారం సుబ్బారావు సతీమణి దారం నాగవేణి సోమవారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డు ఆఫీసులో బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి మస్తాన్‌రావు ఆధ్వర్యంలో బాధ్యతలు తీసుకున్నారు. అదే విధంగా వైస్ చైర్మన్‌గా మస్తాన్‌రావు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగవేణి మాట్లాడుతూ దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ లక్ష్మీ సహకారాన్ని ఎప్పటికి నేను మర్చిపోను అని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో దర్శి ఇన్‌ఛార్జీ డాక్టర్ లక్ష్మీ సహకారంతో రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. మార్కెట్ యార్డులో నిలిచిపోయిన కోల్డ్ స్టోరుజీ నిర్మాణానికి రైతుల పంట కొనుగోలు మార్కెట్ యార్డు లో



జరిగేందుకు అధికారులు సహకారంతో మార్కెట్ కమిటీ సభ్యుల సహకారంతో కూటమి నాయకుల సహకారంతో పెద్దలు నారపుశెట్టి పాపారావు సహకారంతో జిల్లా మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి సహాయ సహకారాలతో దర్శి మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని దారం నాగవేణి వివరించారు. దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఒక మహిళనైన తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెంన్నాయుడుకి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డికి, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీకి, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డికి మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, దర్శి నియోజకవర్గంలోని కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, దర్శి, తాళ్లూరు, మండల పార్టీ అధ్యక్షులు పిడతల నెమిలయ్య, మోడీ ఆంజనేయులు, కూరపాటి శ్రీను, మారెళ్ల వెంకటేశ్వర్లు, మేడగం వెంకటేశ్వరరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా తదితర నాయకులు కూటమి శ్రేణులు, కార్యకర్తలు అందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు , టీడీపీ సీనియర్ నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మంచి చేయగలం

### - సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాష్ట్రంలో నారా సీఎం నారా చంద్రబాబునాయుడుతోనే సుపరిపాలన సాధ్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. సోమవారం ఉదయం 28,29వ డివిజన్లలోని సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం ప్రతి పథకం ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి పథకాలను వివరించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందించాలని కోరారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గం చూపారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను సరిదిద్దుకుంటూ సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న అనేక సంక్షేమ కార్యక్రమాలు అముల చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్నారని గుర్తు చేశారు. ల్యాండ్ యాక్ట్ రద్దు చేశారని, పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, ఉచిత గ్యాస్ సిలిండర్ల అందజేత వరకు అన్ని రకాల పథకాలు అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. తల్లికి వందనం పడని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో పని చేసి సచివాలయాల్లో నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు. కాలువలు, రహదారులను అభివృద్ధి చేస్తానని చెప్పారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో పౌష్టికాహారం అందజేస్తున్నారనిఅన్నారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నారని చెప్పారు. రాష్ట్రానికి పలు కంపెనీలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నామని అన్నారు. ప్రజలు ఇంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, దానిని సరి చేసి త్వరలోనే ఇంటి స్థలాలు కేటాయించేలా ప్రయత్నిస్తామన్నారు. టీడీపీ నినాదమే కూడుగూడు గుడ్డ వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అంతా మంచి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఒంగోలు ఏఎంసీ చైర్మన్ వెంకటరావు, నగర టీడీపీ అధ్యక్షులు బండారు మదన్‌మోహన్, నగర మహిళ అధ్యక్షురాలు పెద్దిశెట్టి వరలక్ష్మీ, పెద్దిశెట్టి చంద్ర, కోటా రాంబాబు, కోటా అజయ్‌బాబు, నాయకుడు మిరియాల కృష్ణ, తెలుగుదేశం మహిళా నాయకురాలు కుసుమకుమారి, కార్పొరేటర్ శాండిల్య, పలువురు మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత రాజాపానకాల రోడ్డులోని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఘనంగా నివాళులర్పించారు.


## ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో అడ్మిషన్లు

**కొత్తపట్నం, జూన్ 14, ప్రభాతవార్త**

కొత్తపట్నం మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్, బాలుర 1 హాస్టల్ నందు అన్ని కులాల వారికి వసతి గృహంలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు హాస్టల్ వార్డెన్ అరుణ ఒక ప్రకటనలో తెలియజేశారు. బాలబాలికులకు వేరువేరుగా ప్రభుత్వ భవనాలు కార్పొరేట్ సంస్థలకు దీటుగా మెరుగైన వసతులతో రూపురేఖలు దిద్దుకున్నాయి. విద్యార్థులకు సన్నబియ్యము, పౌష్టిక విలువలతో కూడినటువంటి మెనూ ఇవ్వడం జరుగుతుంది. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా డాక్టర్ల పర్యవేక్షణ, మరియు నిరంతరము వార్డెన్ల సంరక్షణ. ప్రతిరోజు ట్యూటర్ తో స్టడీ అవర్, మెరుగైనటువంటి సౌకర్యాలతో హాస్టల్ వసతులు కలవు. కావున విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాస్టల్ సంరక్షకురాలు అరుణ కుమారి తెలిపారు.

## వ్యవసాయ వార్షిక ప్రణాళిక తయారు

**కొత్తపట్నం, జులై 14, ప్రభాతవార్త**



కొత్తపట్నం గ్రామం నందు కొత్త పట్నం 6 గ్రామ సంఘంలో ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక తయారి కోసం పకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేజర్ సుభాషిని ఆధ్వర్యంలో గ్రామ సంఘ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .అందులో బాగంగ కొత్త పట్నం 6 గ్రామ సంఘం సమావేశం ఏర్పాటు చేసి ఈ సంవత్సరం వెయ్యబోవు పంటలు ప్రతి రైతు కూడా పూర్తిగా ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేయాలని సూచించడం జరిగింది .ఇలా చేయడం ద్వారా మన ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని తెలియజేసారు. అంతేకాకుండా పెట్టుబడులు తగ్గించుకోవచ్చు అని సూచించడం జరిగింది. కనుక రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించడం జరిగింది. భూమి లేని వాళ్ళు కనీసం ఇంటి దగ్గర కిచెన్ గార్డెన్ వేయాలి అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల సమైక్య అధ్యక్షురాలు ఏసమ్మ వివో ఏ ప్రత్యూష, మహిళా సంఘాల సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నరసింహులు, రెడ్డప్ప, పట్టపు ఇందిరా, ప్రవీణ్, సురేష్, రాజశేఖర్ హాజరు కావడం జరిగింది.

## ఈనెల 15నుంచి ఏపీపీఎస్సీ పరీక్షలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షలకు ఎలాంటి పొర పాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తమ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సంబంధిత అధికారులతో సమావేశమై ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీల్లో జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లుపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ ఆన్‌లైన్ ద్వారా పరీక్ష నిర్వహించనుందని తెలిపారు. ఉదయం 9.30గంటల నుంచి 12గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుంచి 5గంటలు వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. జిల్లాలోని మొత్తం 6 సెంటర్స్‌లో పెద్దారవీడు మండలంలోని దేవరాజుగట్టు వద్ద గల కృష్ణచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ నందు, మార్కాపురంలోని డాక్టర్ సామ్యూల్ జార్జ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు, ఒంగోలు నగరంలోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు, వల్లూరులోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూపు ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ నందు, రైజ్ కృష్ణ సాయి గాంధీ నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా నందు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ప్రకాశం వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

## క్వారీలను సందర్శించిన గుంటూరు ఐజి

**చీమకుర్తి, జూలై 14, ప్రభాతవార్త**




చీమకుర్తి పోలీస్ స్టేషను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాటి సోమవారం సందర్శించారు. వారి వెంట జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్, ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు లో ఉన్నారు. చీమకుర్తి సీఐ సుబ్బారావు, స్టేషన్ సిబ్బంది వారికి గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్లో సాధారణ తనిఖీలను నిర్వహించిన ఐజి విలేకరులతో మాట్లాడారు. అక్కడ నుంచి నేరుగా ఆనంద్ గ్రానైట్స్ క్వారీకి వెళ్లి క్వారీ చేసే విధానాన్ని రాయి తవ్వకాలను పరిశీలించారు. ఆ తర్వాత ఓరియంట్ గ్రానైట్ను పరిశీలించారు అక్కడి నుంచి నేరుగా కృష్ణ సాయి గ్యాంగ్ సా గ్రానైట్ ఫ్యాక్టరీని, ఆర్ఎస్ నాయుడు కంకర మిల్లులో పని తీరును పరిశీలించారు.

## అభివృద్ధికి అర్థం తెలియనివారు ముఖ్యమంత్రిని విమర్శిస్తారా

*- ఐదేళ్లలో జగన్ కూల్చటం తప్ప చేసింది ఏమిటీ*

*- రూ.1000 పెన్షన్ పెంపుకే జగన్‌కు ఐదేళ్లు పట్టింది*

*- రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్*

**బల్లికురవ, జులై 14, ప్రభాతవార్త**

అభివృద్ధికి అర్థం తెలియని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నేడు అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చిన ఘనపాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి ఉందా అని ప్రశ్నించారు. మండలంలోని ముక్తేశ్వరం గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎన్నికల హామీలను అన్నింటిని నెరవేర్చిందో ప్రతిపక్ష పార్టీలు లెక్క వేసుకోవాలన్నారు. నాలుక ఎటు తిరిగితే అటు మాట్లాడటం, మాటలతో ప్రజలను మభ్య పెట్టాలనుకోవడం, జగన్‌మోహన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతిపక్ష హోదా కూడా లేని పార్టీ విధానాలను దుయ్యబట్టారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సరే.. ప్రజా సంక్షేమం కోసం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే మరో వైపు వైసీపీ నేతలు అబద్దాలు, అసత్య ప్రచారాలతో కూటమి ప్రభుత్వంపై బురద బురద చల్లటం పరిపాటిగా మారిందని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముక్తేశ్వరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మరో వైపు గత 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. పేదలకు ఇచ్చే సామాజిక భద్రతా



పెన్షన్‌ను వెయ్యి పెంచడానికి జగన్‌కు ఐదేళ్లు పెట్టిందని.. రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమకు ఇంత కంటే నిదర్శనమేమి కావాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవ చేశారు. రోడ్డుపై వెళ్తుంటే ఏదైనా ప్రమాదం జరిగితే..ఎవరైనా ఆగి బాధితులకు సహాయం చేస్తారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం సొంత పార్టీ కార్యకర్త.. తన కారు కింద పడి నలిగి పోయినా బాధ్యత లేకుండా క్షతగా త్రుడిని రోడ్డున పక్కన పడేసి, అతని మరణానికి కారణమయ్యాడని ఆరోపించారు. అటువంటి జగన్‌మోహన్‌రెడ్డికి ఇక రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

**ఒకే ఒక్క సంతకంతోః**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో సంక్షేమానికి నూతన అధ్యాయం మొదలైందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేవలం ఒకే ఒక సంతకం పెట్టి.. రూ. 3వేల పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచారని తెలిపారు. దివ్యాంగులకు రూ.1000, శాశ్వతంగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.15వేలు అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 64 లక్షల పెన్షనర్ల కోసం ఏడాదికి రూ.34వేలు కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అదే విధంగా




67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో వారి బంగారు భవిష్యత్తు కోసం తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గొట్టిపాటి వివరించారు. అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. అదే విధంగా లోకేష్ పాదయాత్ర సందర్భంగా యువతకు ఇచ్చిన మాట కోసం త్వరలోనే 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూడా ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కేంద్రం ఇచ్చే రూ.6వేలకు, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.14వేలకు కలిపి అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతున్నా.. సంక్షేమ పథకాలు అమలవుతున్నా.. వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలు కూడా వీటిని గమనించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో క్లస్టర్ ఇన్‌ఛార్జీ మలినేని గోవిందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షుడు కొండేటి ఇజ్రాయిల్, పోగుల కృష్ణ పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనపై ప్రజల హర్షం..

*- తొలి అడుగు కార్యక్రమంలో నేతలకు ఘనస్వాగతం పలికిన ప్రజలు*

**మార్కాపురం జూలై 14 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వ స్నేహశీలత కు ప్రజలు జే జేలు పలుకుతున్నారని శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు, సోమవారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో జరిగిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా వార్డు ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులపై పూల వర్షం కురిపిస్తూ డీజే వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి తెలుగుదేశం ప్రభుత్వం పథకాలను చేరవేసిందని అన్నారు, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం చేరవేసే విషయంలో వార్డు ఇన్చార్జీలు కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిందని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ అదనపు హామీలను అమలుపరుస్తూ ప్రజల చేత చంద్రబాబు శభాష్ అనిపించుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు, గత ప్రభుత్వ పాలనలో వైకాపా ప్రభుత్వ శాఖలన్నిటిని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందని రాష్ట్రాన్ని ఆర్థిక ఊబిలోకి నెట్టిందని ఈ కారణంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, రాష్ట్రాన్ని ఆర్థిక ఊబి నుండి రక్షించి గాడిలో పెట్టేందుకు తెలుగుదేశం పార్టీ చేసిన కృషి ఫలితమే అభివృద్ధి అని అన్నారు, ప్రధాని నరేంద్ర మోడీ ప్రోత్సాహం కూటమి ప్రభుత్వ నేతృత్వం అభివృద్ధికి సోపానమైందని ప్రజలు గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి భేరీజు చేసుకొని చంద్రబాబు అనుభవం ఏ పాటిదో గుర్తించాలన్నారు, పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత సిలిండర్లు, ఆగస్టు నెల నుండి మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు ఉద్యోగాలు, లాంటి ఎన్నో పథకాలు అమలులో ఉన్నా యని అన్నారు, మరెన్నో పథకాలు మునుముందు అమలులోకి రానున్నాయని రాష్ట్ర అభివృద్ధి ప్రధాన అజెండాగా తెలుగుదేశం పార్టీ పాలన సాగిస్తోందని అన్నారు, రాష్ట్ర ప్రజలు రానున్న రోజులలో నవ్యాంధ్రను చూడనున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఇబ్రహీం మైనార్టీ నాయకులు డాక్టర్ మోలాలి బి మల్లికార్జున్, గులాబ్ ఖాన్, సయ్యద్ వలి, మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి, ఏం జాబీర్ బేగ్, తదితరులు పాల్గొన్నారు,

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి డోల

**చీమకుర్తి, జూలై 14, ప్రభాతవార్త**



అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతోందని రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయులు అన్నారు. చీమకుర్తి పట్టణంలో 14, 15 వార్డ్ ల నందు రామ్ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డోల కు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. తెలుగుదేశం జనసేన నాయకులు మంత్రి డోల ఎమ్మెల్యే బిఎన్ లకు పార్టీ కండువాలు వేసి జిందాబాద్ లు కొడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని చెత్త శుద్ధితో అమలు చేయడానికి తమ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే బిఎన్ మాట్లాడుతూ అభివృద్ధి ఫలాలను ప్రతి గ్రామానికి ప్రతి పేదవానికి అందించేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మద్దిపాడు ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్, టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పురి చల్లమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య,యూనిట్ ఇంచార్జి కందిమల్ల గంగాధరావు, సెక్రటరీ శేషయ్య, జనసేన టౌన్ అధ్యక్షులు తాతినేని రాము,ఉప్పుగుండూరి నాగేశ్వరావు, మద్దినేని హరిబాబు, అబ్బురి శ్రీనివాసరావు,గొల్లపూడి సుబ్బారావు,యడ్లపల్లి రాంబ్రహ్మం, గొల్లపూడి కోటేశ్వరరావు,ఈర్ల నారాయణ, కౌన్సెలర్స్ గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజలి, నియోజకవర్గ మహిళ పార్వతి,పాపిరెడ్డి, బీజేపీ అధ్యక్షులు శంకర్,జానీ, రాయపాటి శ్రీనివాసరావు, రావిపాటి రాంబాబు, ఉన్నం సుబ్బారావు,చంద్ర, అనిల్, శ్రీను, మండల నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధిలను సమతూకంగా భావిస్తున్న ప్రభుత్వం మనది

*- రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి*

**కురిచేడు, జులై 14, ప్రభాతవార్త**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలను రెండు కళ్లుగా భావించి పరిపాలన సాగిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కురిచేడు మండలంలో జరిగిన పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవితో పాటు స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురిచేడు నుండి మర్లపాలెం వరకు రూ.2 కోట్ల 80లక్షల వ్యయంతో తారు రోడ్డు పునర్‌నిర్మాణానికి శంకుస్థాపనచేశారు. అనంతరం కల్లూరులో రూ.3కోట్ల 80లక్షల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రులు మాట్లాడారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ చిత్తశుద్ధితో పని చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, గత ప్రభుత్వం ప్రజలందరిని తీవ్ర ఇబ్బందులు పాలు చేసిందని, కేవలం దోచుకోవడమే లక్ష్యంగా భావించా పరిపాలన సాగించారని పేర్కొన్నారు. అతి త్వరలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. గత ముఖ్యమంత్రి పరదాలు కట్టుకుని మాత్రమే బయటకు వచ్చేవారని, రామతీర్థంలో శ్రీరాముని తలను తొలగించిన ఘటనను పరిశీలించేందుకు వెళ్లిన చంద్రబాబును అక్కడికి చేరనీయలేదని, కానీ మన ప్రభుత్వం ప్రశాంతంగా పరదాలు కట్టడం, చెట్లు నరికివేయడం లాంటి కార్యక్రమాలను పక్కన పెట్టి ప్రజాస్వామ్యయుతంగా పూర్తి స్వేచ్ఛను ప్రజలందరికి ఇస్తూ పరిపాలన సాగిస్తుందన్నారు. త్వరలో ఎస్సీ,ఎస్టీ బీసీలు ఇల్లు కట్టుకునేందుకు రూ.3లక్షల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. అమరావతి, పోలవరం పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు సాగుతున్నాయని తెలిపారు. ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం సృష్టించిన విధ్వంసాన్ని సరిచేసుకుంటూ ప్రస్తుతం వికాసం వైపుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ బాబుల నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ఒక్క కిలోమీటరు కూడా రోడ్డు వేసిన పాపాన పోలేదన్నారు. ప్రతీకారం అనేటువంటి మాటలకే అవకాశం లేకుండా అభివృద్దే పరమావధిగా ప్రజల సర్వతోముఖాభివృద్దిని దృష్టిలో ఉంచుకుని మన పరిపాలన సాగుతుందన్నారు. రాష్ట్రమంతా నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని, రైతులకు 75వేల విద్యుత్ కనెక్షన్లను మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఏడాదిలో ఇవ్వడం జరిగిందన్నారు. దర్శి నియోజకవర్గంలో దొనకొండ మండలంలో గల రుద్రసముద్రంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ఆ వ్యవస్థను సర్వనాశనం చేసి గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు రాకుండా చేసిందన్నారు. కానీ మన ప్రభుత్వం 1200 బస్సులను కొనుగోలు చేసి పల్లెలకు సైతం ఆర్టీసీ బస్సులను నడుపుతుందని తెలిపారు. ఎన్నడు లేని విధంగా నల్లబర్లీ పొగాకు ఉత్పత్తి అయిన నేపథ్యంలో పొగాకును ప్రస్తుత ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిందన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు బకాయిలు ఉంచి పోతే మన ప్రభుత్వం బకాయిలు తీర్చేసి ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యంకు రూ.48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుందన్నారు. మనది ప్రజా ప్రభుత్వం అని, మనసున్న ప్రభుత్వం అని కొనియాడారు. జగన్ పాలన రంగుల పిచ్చితో వందల కోట్లు దుర్వినియోగం చేసిందని, వాటిని తొలగించేందుకు కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పుడు తొలగించడానికి అంతే ఖర్చు అయిందని, అందుకే ఆ ప్రభుత్వాన్ని తుగ్లక్ ప్రభుత్వం అని పేరొందన్నారు. దర్శి నియోజక వర్గ ఇన్‌చార్జీ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రజలకు సేవచేయడమే పరమావధిగా తీసుకుని ముందు కెళ్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ల్యాంట్ టైటిలింగ్ యాక్టు, తల్లికి వందనం లాంటి అనేక పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తుందన్నారు. దర్శిలో అన్న క్యాంటీన్‌కు ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు. టీటీడీ కళ్యాణ మండపం సైతం శరవేగంగా నిర్మితమువు తుందన్నారు. ఏదీ ఏమైనా దర్శిలో మళ్లీ టీడీపీ జెండా ఎగురవేసే దాక కష్టపడతానని తమకు అందరూ సహకరించాలని ఆమె పేర్కొన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాపారవు, నాయకులు లలిత్ సాగర్, ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, కురిచేడు మండల టీడీపీ మండల అధ్యక్షుడు పిడతల నెమిలయ్య, మాజీ అధ్యక్షుడు నాగరాజు, గడ్డం బాలయ్య, కందిమళ్ళ ఆంజనేయులు, కిలారి కొండయ్య, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, మొగల్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సాంబిరెడ్డి మృతి



**అద్దంకి , జులై 14,(ప్రభాతవార్త**
అద్దంకి మండలం, రామయపాలెం మాజీ సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పలూరి సాంబిరెడ్డి , సోమవారం మృతిచెందారు. ఈయన గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. 1998 నుండి 2003 వరకు రామాయపాలెం సర్పంచ్‌గా పనిచేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు వారి స్వగ్రామం రామయపాలెం నందు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## సాంబిరెడ్డికి పలువురు నివాళి



**అద్దంకి ,జులై 14, (ప్రభాతవార్త**
రామాయపాలెం మాజీసర్పంచ్ ఉప్పలూరి సాంబిరెడ్డి సోమవారం మృతిచెందారు. ఆయన పార్థివదేహానికి వైసిపి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, స్థానిక నాయకులు నివాళులర్పించారు.జిల్లా రైతువిభాగ అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి,రాజకుమార్,మురహరియాదవ్, పోలవరం ప్రశాంతరెడ్డితోపాటు పలువురు వైసిపి నాయకులు సాంబిరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రెండవ రోజున కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె



**అద్దంకి , జులై 14 ,(ప్రభాతవార్త**
మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె రెండవ రోజుకు కొనసాగింది. గత రెండు రోజుల నుండి మున్సిపల్ ఇంజనీర్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె ప్రారంభించిన విషయం విదితమే. అద్దంకి మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు గత రెండు రోజుల నుండి ఆఫీసు వద్ద శిబిరం ఏర్పాటు చేసుకుని అక్కడే వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టి, తమ నిరసనను తెలియజేస్తున్నారు. సోమవారం నిరసన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఆఫీసు నుండి ర్యాలీగా, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు వెళ్లి అక్కడ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని కార్మికులు అడుగుతున్న డిమాండ్స్ పరిష్కారం చేయదగినవేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలకు వేల కోట్లు ఖర్చుపెట్టి ఆర్భాట ప్రచారాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ మధ్యకాలంలో యోగా డే సందర్భంగా 300 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెప్పు పొందడానికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపార్ట్మెంట్ అధికారులను ఉరుకులు పరుగులు పెట్టించి గిన్నిస్ బుక్ రికార్డు నమోదు చేయడం కోసం కార్యక్రమాన్ని చేపట్టారని ఈ విషయం మున్సిపల్ కార్మికులపట్ల ఎందుకు ఖర్చుపెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్మికులు న్యాయమైన డిమాండ్ ని పరిష్కరించాలి అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు కార్మికులను బెదిరింపులకు గురి చేయటం ఎంతవరకు సమంజసం అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికులతో చర్చలు జరిపి ఈ సమస్యని పరిష్కారం చేయడం కోసం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో మున్సిపల్ కార్మికులను ప్రజా సంఘాల మద్దతు కూడగట్టి, ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం. ఇంజనీర్ విభాగం నాయకులు వి జాన్. ఉసురుపాటి శామ్యూల్. మారుతి, మార్కు రాజేశ్వరి. జాషువా. ఫ్రూట్ వెండర్స్ యూనియన్ నాయకులు తేళ్ల వెంకటేశ్వర్లు, ఎస్ కే కరీమ్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## మణికేశ్వరం పిఏసిఎస్ కమిటీకి సత్కారం



**అద్దంకి , జులై 14, (ప్రభాతవార్త**
మండలంలోని మణికేశ్వరం సహకార సంఘం కమిటీ చైర్మన్ గా నియమితులైన కొంగపాడు వాసి నల్లా బ్రహ్మానందం, సభ్యులుగా షేక్ మస్తాన్ వలి (మణికేశ్వరం), వెలవాటి వీర రాఘవయ్య (వేలమూరిపాడు)లను మణికేశ్వరం గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ కరిముల్లా, మోషే,మధ్యాన్,రవి, ప్రసాద్, రహీం, రవీంద్ర, తిమోతి, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అడ్డు తొలగించడంలో ఎస్సై 'పట్టా'భిరామయ్య పోలీస్ సిబ్బంది

### - ప్రజలతో మమేకమై సేవలలో చేయి కలుపుతున్న సంతమాగులూరు పోలీస్




**సంతమాగులూరు, జులై 14 ,(ప్రభాతవార్త**
పోలీసులు యూనిఫామ్ అంటే గతంలో ప్రజల్లో ఒకింత భయం ఉండేది, పోలీసులు కూడా జనంలో ప్రత్యేకంగా కనిపించేలా ప్రవర్తనలు ఉండేవి. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఉన్నతాధికారుల ఆదేశాలు సమాచార సేకరణ, నేర నియంత్రణకు ముందస్తు చర్యల్లో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలని ప్రజల్లో మమేకమై పనిచేయాలని వారికి ఉన్నతాధికారులు ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు వీటన్నింటితో పాటు ఎక్కడ కక్కడ స్థానిక అధికారుల కలుపుగోలు తనం వెరసి పోలీసులు ప్రజల్లో మమేకమై ప్రజా సేవల్లోనూ , నేర నియంత్రణలోనూ , నేర పరిశోధనల్లోనూ త్వరితగతిన ఫలితాలు సాధిస్తున్నారు. ఈ మార్గంలో సంతమాగులూరు సీఐ కె.వెంకట్రావు, ఎస్సై ఎం.పట్టాభిరామయ్య ఇద్దరికి ఇద్దరూ ప్రజల్లో మమేకమై పోయేవారు కావడంతో ప్రజలు కూడా వారికి దగ్గరై వారికి అవసరమైన సమాచారాన్ని వేగంగా అందిస్తూ నేర నియంత్రణలోనూ, నేర పరిశోధనలోనూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారు.

**పుట్టవారిపాలెం కూడలిలో ఆగిపోయిన లారీని ప్రజలతోకలసి నెట్టిన ఎస్సై పట్టాభిరామయ్య**

పుట్టవారిపాలెం కూడలిలో చెన్నై నుండి హైదరాబాద్ వెళుతున్న లారీ సెల్ఫ్ ఆగిపోవడంతో ఒక్క సారిగా నాలుగు వైపులా ట్రాఫిక్ నిలచి పోయింది. అదే సమయంలో పోలీస్టేషన్‌కు వెళుతున్న ఎస్సై గమనించి ట్రాఫిక్ ఆగిపోవడానికి కారణమైన లారీని అడ్డు తొలగించాలని సూచించారు. అయితే ఆ లారీ మొరాయించడంతో అక్కడ ఉన్న ప్రజలను పిలిచి తానుకూడా కలసి లారీని ప్రక్కకు నెట్టి అడ్డు తొలగించి ట్రాఫిక్ పునర్దరించారు. అది గమనించి ట్రాఫిక్‌లో ఉన్న ప్రజలు పోలీస్ అంటే ఆదేశాలు ,హుకుంలు జారీ చేస్తారనుకున్నాం కాని ఇక్కడ పోలీసులు మాత్రం చేయికి చేయి కలిపి సేవలు చేయడం గురించి చర్చించుకోవడం కనిపించింది.

## మధ్యలో ఆగిపోయిన శాశ్వత గృహనిర్మాణాల బిల్లులు చెల్లించాలి

### - గ్రీవెన్స్‌లో తహశీల్దార్, ఎంపీడీఓలకు అర్జీలు



**సంతమాగులూరు, జులై 14 ,(ప్రభాతవార్త**
గత ప్రభుత్వం హయాంలో శాశ్వత ఇంటి నిర్మాణాలు ప్రారంభమై వివిధ స్థాయిలలో ఆగిపోయిన నిర్మాణాల ఇంటి బిల్లులను వెంటనే చెల్లించాలని మండల సీపీఐ కన్వీనర్ ఖాదర్ భాషా సోమవారం గ్రీవెన్స్‌లో సంతమాగులూరు మండల ఎంపీడీఓ జ్యోతిర్మయి, తహశీల్దార్ రవిబాబులకు స్థానిక లబ్ధిదారులతో కలసి అర్జీలు అందజేశారు.గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణాలపై అధికారులచేత పరిశీలన చేయించి అర్హులైన వారికి వెంటనే బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు.

## రసాయనిక ఎరువులు వాడని కూరలు - ఆరోగ్య సోపానాలు - ఎం.టీ.శిరీష



**సంతమాగులూరు,జులై 14,(ప్రభాతవార్త,**
రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా కేవలం సేంద్రియ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన కూరగాయలతో ఆరోగ్యకర జీవనం మన సొంతం అవుతుందని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ శిరీష అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఏల్చూరు క్లస్టర్ రైతులు పండించిన కూరగాయలను మంగళవారం సంతమాగులూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి విక్రయాలు చేశారు. ఈసందర్భంగా శిరిష మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకుని తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులను పండిస్తూ మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఇందుకోసం అన్నిరకాల సలహాలు ,సూచనలు ఇచ్చేందుకు ప్రతి గ్రామంలోనూ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాచురల్ ఫార్మింగ్ నక్కాఆంజనేయులు,వి.పద్మావతి, టి.హంసలేఖ, సయ్యద్ మహాబూ, కె.సునీల్‌తదితరులుపాల్గొన్నారు.

## తమ్మవరంలో మంత్రిచే నేడు పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొరిశపాడు , జులై 14,(ప్రభాతవార్త**
మండలంలోని తమ్మవరం గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్‌చే పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు మంత్రి కార్యాలయం నుండి విడదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటి

### - నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సిద్ధమౌతున్న వేదిక

### - రేపే ప్రమాణ స్వీకారం - హాజరు కానున్న అతిరధ మహారధులు



**సంతమాగులూరు,జులై 14 ,(ప్రభాతవార్త**
సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్స వానికి వేదిక సిద్ధమౌతుంది. ఈనెల 16 బుధవారం ఉదయం 10 గంగటలకు జరుగన్ను పాలక వర్గ ప్రమాణ స్వీకారాన్ని నూతన అధ్యక్షులు తేలప్రోలు రమేష్,మండల టీడీపఈ నాయకులు చేవూరివాసురెడ్డి మండలంలోని కూటమి నాయకులు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పుట్టవారిపాలెంలోని మార్కెట్ కమిటి ఆవరణ లో జరిపేందుకు భారీ వేదికను సిద్ధం చేస్తున్నారు.ఈ కార్యయక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెంనాయుడు,రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ , సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రాద్, ప్రభుత్వ ఛీఫ్ విప్ జీవీ ఆంజనేయులులతో పాటు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, విజయకుమార్, ఏలూరి సాంబశివరావు, ముత్తమల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, చదలవాడ అరవిందబాబు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జున, టూరిజం బోర్డ్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటోరియం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య,దర్శి నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జులు గొట్టిపాటి లక్ష్మి,యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపఈ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు లు పాల్గొననున్నారు.ఈ వేదికపై నూతన కమిటి చైర్మన్‌గా తేలప్రోలు రమేష్, వైస్ చైర్మన్‌గా నరేంధ్ర పాలక వర్గ సభ్యులుగా బుల్లా పెదనాగేశ్వరరావు, గుమ్మనవలి సుభాని, గుంజి అంకమ్మ, కాట్రగడ్డ వరలక్ష్మి ,జొన్నలగడ్డ లక్ష్మి, సన్నెబొయిన నాగేశ్వరమ్మ, మేడా రేణుకేశ్వరరావు, కుంచపు నాగేశ్వరమ్మ, మాదావత్ మీరాబి, షేక్ రిజ్వానా,పులి అంజమ్మ, తాళ్ళ గోవిదమ్మల, ఎక్స్ అఫిషియో సభ్యులుగా పుట్టవారిపాలెం గ్రామ సర్పంచ్ మండలసర్పంచుల సంఘ అధ్యక్షులు సన్నెబొయిన గురుబ్రహ్మం ప్రమాష్వీకారం చేయనున్నారు.కార్యక్రమానికి మంత్రులు,శాసనసభ్యులు హాజరవుతున్నందున బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి, చీరాల ఆర్డీఓ చంద్రశేఖరనాయుడు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు.ఈ వేడుకలో పాల్గొనేందుకు మార్కెట్ పరిధిలోని సంతమాగులూరు, బల్లికురవ మండలాలతో పాటు అద్దంకి, వినుకొండ, నరసరావుపేట నియోజకవర్గాల నుండి కూడా కూటమి క్యాడర్ పాల్గొనే అవకాశం ఉన్నందున సభా వేదిక వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఏర్పాట్లు పరీసీలించిన రమేష్ , వాసురెడ్డి

సంతమాగులూరు వ్యవసాయమార్కెట్ కమిటి నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారానికి సిద్ధమౌతున్న ఏర్పాట్లను సోమవారం నూతన అధ్యక్షులు తేలప్రోలు రమేష్, మండల టీడీపీ నాయకులు చేవూరి వాసురెడ్డి స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో 10వేల మందికి అన్ని రకాల వసతులు ఉండే విధంగా ఏర్పాట్లు జరుగుతన్నట్లు తెలిపారు.

## విద్య ద్వారానే సాధ్యం మన.. ఓట్లు మనమే వేసుకుందాం



**మార్టూరు, జులై 14, ప్రభాతవార్త**
ఈనెల 4వ తేదీ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఈనెల 13న రాత్రి మండలంలోని అనంతరం గ్రామంలో బుర్రకథ పితామహుడు షేక్ నాజరు కుమారుడు జ్ఞానపీఠ అవార్డు గ్రహీత షేక్ బాపూజీ కళాబృందంచే సీతారామరాజు జీవిత చరిత్రను బుర్ర కథ ద్వారా చెప్పించారు. బుర్ర కథను ముందు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు విజయమ్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పంతగాని రమేష్ మాట్లాడుతూ విద్య ద్వారానే పేదల అభివృద్ధి సాధ్యం అన్నారు. పేద ప్రజలు తమ పిల్లలను విద్యావంతలుగా చేయాలన్నారు. తమ పిల్లలు మత్తు పానీయాలకు, దుర వ్యసనాలకు దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పర్చూరు నియోజకవర్గ ఎస్‌సీఆర్‌పీ సొసైటీ కన్వీనర్ రాము మాట్లాడుతూ మన ఓటు మనకే వేసుకుని రాజ్యాధికారంలోకి రావాలి అన్నారు. అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు మైలా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించాలన్నారు. సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు షేక్ మహబూబ్ భాషా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ పేదలకు అన్యాయం చేస్తుందన్నారు. విద్యావంతులు ఉద్యోగములకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రధాన కథకుడు షేక్ బాబూజీ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను చెప్పి గ్రామ ప్రజలను అలరించారు. ఈ కార్యక్రమంలో దయారత్నం, డిఎస్ బాబు, రాజేంద్ర ప్రసాద్, ఎస్‌ఏ సలీంబాబు,రాహేలు,గ్రామ యువకులు వందనం,రవి, రత్నకిషోర్, కిషోర్‌బాబు, ఆనంద్, పాల్గొన్నారు.

## రెండవరోజు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

### - మోకాళ్లపై నిల్చుని వినూత్న నిరసన




**మార్కాపురం రూరల్, జులై 14, ప్రభాతవార్త**
స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 2వ రోజు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలియజేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, జిఓ నెంబర్ 36ప్రకారం వేతనాలు పెంచాలని,సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్లారని తెలిపారు. ప్రజారోగ్యం, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి మస్తాన్, ఎం మౌలాలి, నాగయ్య, పుల్లయ్య, రంగస్వామి, శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### - గేదెను ఢీకొట్టి పల్టీలు కొట్టిన కారు.. ఇరువురు మృతి



**మార్కాపురంరూరల్, జులై 14, ప్రభాతవార్త**
మార్కాపురం మండలం మిట్టమీదిపల్లె గ్రామ సమీపంలో సోమవారం అమరావతి - అనంతపురం జాతీయ రహదారిపై మార్కాపురం వెళ్తున్న ఓ కారు అతివేగంగా వెళ్తూ రహదారిపై ఉన్న గేదెలను ఢీకొట్టి పల్టీలు కొట్టింది. దీంతో మార్కాపురం నుండి కంభం వైపు వస్తున్న ద్విచక్రవాహనంను కూడా కారు ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. అక్కడి పరిస్థితిని గమనించిన కారులో ప్రయాణిసునతన్న వారు అక్కడి నుండి కారు ఆపకుండా పరారీ అయ్యారు. స్థానికులు మార్కాపురం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం తీరును పరిశీలించారు. మృతిచెందిన వారు అర్ధవీడు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఆకవీటి విజయ్, బొల్లుపల్లికి చెందిన బెజవాడ దావీదుగా స్థానికులు తెలిపినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెద్దారవీడు మండలంలో రూ.1.50 కోట్లతో

## మరో నూతన రోడ్డు నిర్మాణం



**పెద్దారవీడు, జులై 14, ప్రభాతవార్త**
పెద్దారవీడు మండలం మద్దలకట్ట గ్రామం నుండి చాట్లమాడ అగ్రహారం గ్రామానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రూ.1.50కోట్లతో నూతన తారు రోడ్డు (3కల్వర్టులు, సిమెంట్ రోడ్డుతో కలిపి) సోమవారం టిడిపి నాయకులు తారు రోడ్డును వేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ఎరిక్షన్‌బాబుకు ఇరు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఇటీవల రూ.60లక్షలతో కర్రోల గ్రామానికి నేడు రూ.1.50కోట్లతో మద్దలకట్ట చాట్లమడ అగ్రహారం రోడ్డు వేయించారు. దీంతో కూటమి ప్రభుత్వానికి ఎరిక్షన్ బాబుకు మద్దలకట్ట చాట్లమడ అగ్రహారం గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. దశాబ్దాలుగా నిలిచిపోయిన రోడ్లను కూటమి ప్రభుత్వం పూర్తిచేసి అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తుందని వారన్నారు.


## సంజీవని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంధ సంస్థలో

## తిరువీధి సుస్మిత పుట్టినరోజు వేడుకలు



**గిద్దలూరు, జులై 14,(ప్రభాతవార్త**
గిద్దలూరు మండల కేంద్రంలోని పిఆర్ కాలనీలో ఉన్నటువంటి సంజీవని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంధ సేవా సంస్థలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులతో కలిసి తిరువీధి సుస్మిత తన పుట్టినరోజు వేడుకలను సోమవారం నిర్వహించు కున్నారు.ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్‌కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, మిఠాయిలు, బట్టలు పంపిణీ చేశారు. సంజీవని అనాధ వృద్ధాశ్రమంలో అవ్వతాతలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తిరువీధి అభిరామ్ మాట్లాడుతూ తెలియకుండా ఎంతో ఖర్చు చేస్తుంటామని అలా ఖర్చు చేయకుండా పేద విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవని స్వచ్ఛంధ సేవాసంస్థ నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది కొరతతో రెవెన్యూ కార్యాలయంలో సమస్యలతో కిటకిట



**సంతనూతలపాడు, జులై 14, ప్రభాతవార్త**
సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరతతో ముఖ్యంగా ఒక పక్క సమస్యలు పేరుకుపోవడం మరొకపక్క ప్రజలు అర్జీలు పెండింగ్‌కులోన్ అవుతున్నాయి. సంతనూతలపాడురెవెన్యూ కార్యాలయం లో పలు పోస్టుల్లో పేరుకు ఉద్యోగాల్లో ఉన్నారా తప్ప చాలా మంది డిప్యూటేషన్‌పై జిల్లా కలెక్టర్, ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో పని చేస్తున్నారు. ముఖ్యంగా డిప్యూటీ తహశీల్దార్ షేక్ రఫీ, ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో అదే విధంగా సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌రెడ్డి ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్, రీ సర్వే డీటీ పోస్టులలో ఉద్యోగులు లేక ఆయా సీట్లు ఖాళీగా ఉన్నవి. దీంతో ఎక్కడికక్కడో సమస్యలు పేరుకు పోతున్నవి. ఇక వీఆర్వోలకు సంబంధించి గుమ్మలంపాడు, బొడ్డువారిపాలెం, ఎనికపాడు, మద్దులూరు, పేర్నమిట్ట 4, పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఆయా గ్రామాలకు వీఆర్వోలు లేక ఇతర గ్రామాల వీఆర్వోలను ఇన్‌ఛార్జీలుగా నియమించారు. మంగమూరు వీఆర్వో వినోద్ డిప్యూటేషన్ పై కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్నారు. అదే విధంగా ఇద్దరు అటెండర్లకు ఒకరు మాత్రమే ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. రెండవ అటెండర్ కొండయ్య ఒంగోలు ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో ప్రధానంగా కోర్టు కేసులు, సమాచార హక్కు ఫిర్యాదులు అధికంగా ఉన్నవి. మండలంలోని పేర్నమిట్ట పరిదిలో జిల్లా, హైకోర్టు కేసులు అధికంగా ఉన్నాయి. ఒంగోలు సమీపంలోని పేర్నమిట్ట, మంగమూరు ఏరియాలలో భూములు కోట్ల రూపాయలు విలువ పలకటం, దీనికి తోడు గత ఎంతో కాలం నుండి ఆన్‌లైన్ పాస్ పుస్తకాలు, ఎండార్స్, కన్వెన్షన్, సర్వే కొలతలు నిమిత్తం లక్షలు, వేలు రూపాయలు వాటి ధరలు పలుకుతున్నాయి. దీనిపై ఆయా భూములకు సంబంధించి రెండో వ్యక్తి జిల్లా, హైకోర్టులలో కేసులు వేస్తున్నారు. పూర్తి వివరాలకు సమాచార హక్కుపై ఫిర్యాదులు చేస్తున్నారు. ఇటీవల బాధ్యతలు తీసుకున్న సంతనూతలపాడు తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి గతంలో పెండింగ్‌లో ఉన్న 100కు పైగా మ్యూటేషన్ అర్జీలను వీఆర్వోలతో స్పీడ్ అప్ చేసి వాటిని పరిష్కరించారు.ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగుల కొరత సమస్యనుపరిష్కరించి ప్రజలఇక్కట్లును పరిష్కరించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.ప్రధానంగా సంతనూతలపాడు అంటే ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయంలో కోర్టు కేసులు అధికమని కొందరు ఉద్యోగులు ఇక్కడికి రావడానికి ఇష్టం చూపడం లేదు.

## రెవెన్యూ కార్యాలయంలో మీ కోసంకు రెండు అర్జీలు

### - మీ కోసం కార్యక్రమానికి డుమ్మా కొడుతున్న పలువురు మండల స్థాయి అధికారులు



**సంతనూతలపాడు, జులై 14, ప్రభాతవార్త**
సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన మీ కోసం పీజీఆర్ఎస్‌కు రెండు అర్జీలు దాఖలు అయ్యాయి. ఒకటి సర్వే, మరొకటి ఆధార్ లింకుకు ప్రజల నుంచి అర్జీలు వచ్చినట్లు సంతనూతలపాడు తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి తెలిపారు. మీ కోసం కార్యక్రమానికి డుమ్మా కొడుతున్న పలువురు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయాల్లో సమస్యలు పరిష్కారానికి మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మండల స్థాయిలో అధికారులందరూ ఈ మీకోసం కార్యక్రమంలో పాల్గొనవలసి ఉండగా గత ఎంతో కాలం నుండి చాలా మంది అధికారులు డుమ్మా కొడుతున్నారు. కొందరు మండల స్థాయి అధికారులు ఈ మీ కోసం కార్యక్రమానికి రాకుండా రకరకాల కారణాలతో వారి కింది స్థాయి ఉద్యోగులను పంపుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల కోసం మీ కోసం కార్యక్రమం మండల స్థాయిలో రెవెన్యూ కార్యాలయాల్లో ఆయా మండలాల అధికారులతో ఏర్పాటు చేయగా దీనికి పలువురు అధికారులు డుమ్మా కొట్టడంతో చివరిగా అది నీరుగారిపోతున్నది. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో మీకోసం కార్యక్రమానికి ప్రతి సోమవారం పలువురు అధికారులు డుమ్మా కొడుతున్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి మీ కోసం కార్యక్రమానికి మండల స్థాయిలో అందరూ అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకుని ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందిగా పలువురు కోరుతున్నారు. సోమవారం నాడు సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో జరిగిన మీ కోసం కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, ఎంఈఓ డి.వెంకారెడ్డి, వెలుగు ఏపీఎం టి.బాబురావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.సావిత్రి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ ప్రతినిధి మేళం సుబ్బారావు పాల్గొన్నారు.

## జాతీయ కౌన్సిల్ సభ్యుడు వెంకటరమణారావుకు ఘన సన్మానం



**చీరాల, జులై 14, ప్రభాతవార్త**
చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ హాల్ నందు భారతీ జనతా పార్టీ అధిష్టానం జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నియమించిన మువ్వల వెంకట రమణారావు ని ఘనంగా సన్మానించారు. రమణారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో క్రింద స్థాయి నుండి అంచెలంచలుగా ఎదిగి రైల్వే జెడ్ఆర్‌యుసీ మెంబర్‌గా చీరాల ఏరియా హాస్పిటల్ చైర్మన్‌గా, ప్రకాశం, బాపట్ల జిల్లాల పార్టీ అధ్యక్షుడిగా ఉండి, శాసన సభ్యునిగా కూడా పోటీ చేశానన్నారు. అధిష్టానం నన్ను గుర్తించి జాతీయ కౌన్సిల్ సభ్యుడుగా నన్ను నియమించినందుకు బీజేపీ అధిష్టానంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, బి.హేమంత్ కుమార్, వలివేటి మురళికృష్ణ, డీవీ సురేష్, కరణం శ్రీనివాసబాబు, శ్రీరాం రమేష్, గుర్రం రాఘవరావు, డాక్టర్ బాబూరావు, శ్రీనివాసరావు, సురేష్, శివ రంగనాయకులు, కుమార స్వామి, రఘు కుమార్, స్వామి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం బాగుందా..?

### - మీ ఇంట్లో సంక్షేమం అందాయా..?

### - ప్రజల మధ్యకు ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, జులై 14, ప్రభాతవార్త**
ఈ ప్రభుత్వం బాగుందా..? మీ ఇంట్లో సంక్షేమ పథకాలు అందాయా..? ఏమైనా ఇబ్బందులు ఉంటే నాకు చెప్పండి.. అంటూ ప్రజల మద్దతు కోసం ఇంటింటికి తిరిగిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సోమవారం కాశిరెడ్డి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ స్థానికులతో మమేకమై తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ, సామాజిక పింఛన్లు, రేషన్ బియ్యం, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య, అంతర్గత రహదారుల వంటి మౌలిక వసతుల ప్రభుత్వ పథకాల అమలు గురించి ఆరా తీశారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, సామాజిక పింఛన్లు, రేషన్ బియ్యం సరఫరా నీటి సరఫరా విద్యుత్ సమస్యలు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలు సేకరించి వాటిని ట్యాబ్‌లలో నమోదు చేశారు. కుటుంబ సాధికార సారధులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరేలా పని చేస్తోంది. రాష్ట్ర అభివృద్ధిలో పాలు కనిగిరి నియోజకవర్గాన్ని కూడా పురోగతి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ ఫారూక్, షేక్ రెహమాన్, మాజీ కౌన్సిలర్ పుల్లా బాబు, బాబు నాగ, కేఎస్ఎస్ సభ్యులు నడిమూర్ల సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం ద్వారా పాలనను ప్రజలకు చేరువచేయడమే లక్ష్యంగా ఈ వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే ఉగ్రను ప్రజలందరూ ప్రశంసిస్తున్నారు.

7_7.qxd 7/15/2025 12:23 AM Page 1



## రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన ఇరువురు వ్యక్తులు మృతి





**అర్ధవీడు, జూలై 14, ప్రభాతవార్త**




మార్కాపురం మండలం మిట్టమీదిపల్లె గ్రామ సమీపంలో అమరావతి - అనంతపురం జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన ఇరువురు వ్యక్తులు మృతిచెందారు. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఆకవీటి విజయ్, బొల్లుపల్లె గ్రామానికి చెందిన బెజవాడ దావీదు ద్విచక్రవాహనంపై జాతీయ రహదారిపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వస్తున్న ఇరువురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారమందుకున్న మార్కాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం తీరును పరిశీలించారు. అనంతరం చనిపోయిన వారి మృతదేహాలను మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. దీంతో రంగాపురం, బొల్లుపల్లె గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని మృతిచెందిన వారి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను, బంధువులను పరామర్శించి ఓదార్చారు.

## రెండవరోజు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

**గిద్దలూరు, జూలై 14, ప్రభాతవార్త**




స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా 2వ రోజు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలియజేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని, జిఓ నెంబర్ 36ప్రకారం వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్లారని తెలిపారు. ప్రజారోగ్యం, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.మస్తాన్, ఎం మౌలాలి, నాగయ్య, పుల్లయ్య, రంగస్వామి, శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలి

**- పొంతన లేని రికార్డులు.. అంకెల గారడీకి పరిమితమైన మెనూ..**

**- విద్యాకమిటీ ఛైర్మన్ నాగూర్ ఖాన్ వెల్లడి**



**మార్కాపురం రూరల్, జూలై 14 ,ప్రభాతవార్త**









విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ సక్రమంగా అమలు చేయని మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవీపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ నాగూర్ ఖాన్ సోమవారం ఆరోపించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలను సోమవారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. 802మందికి మధ్యాహ్న భోజనం వండటానికి 120కిలోల బియ్యం ఇవ్వాలని కేవలం 70కిలోల బియ్యం మాత్రమే ఇచ్చారని తెలిపారు. గుడ్లు కూడా 450మాత్రమే ఇచ్చారని తెలిపారు. రికార్డులు పరిశీలిస్తే 120కిలోల బియ్యం, 450గుడ్లు ఇచ్చినట్లు రికార్డులో రాశారని తెలిపారు. తనముందే రికార్డులు తారుమారు చేసినట్లు వెల్లడించారు. పాఠశాలలో ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని దీంతో విద్యార్థులు పాచిపట్టిన వాటర్ ట్యాంక్ నీరు త్రాగి వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. ఈ ప్రధానోపాధ్యాయురాలిపై అధికారులు సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు మెరుగైన భోజనం, మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు.

**హెచ్.ఎం ను విచారించి ఆమె పనితీరుపై ఆగ్రహం వ్యక్తపరచిన సబ్ కలెక్టర్ త్రివినాగ్**

విద్యాకమిటీ చైర్మన్ పఠాన్ నాగూర్ ఖాన్ చేసిన ఆరోపణలకు స్పందించిన అధికారులు సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ మరియు తహశీల్దార్ చిరంజీవి పాఠశాలకు తనిఖీ చేపట్టారు. మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుపై విద్యాకమిటీ ఛైర్మన్ చేసిన అవినీతి ఆరోపణల నిమిత్తం వెంటనే స్పందించిన అధికారులు అవినీతి వివరాలతో భాగంగా తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్, తహశీల్దార్, విద్యాశాఖ అధికారులు పాఠశాలకు చేరుకొని హెచ్ఎం శ్రీదేవీ అవినీతిపై విచారిస్తున్నారు. ఏమి జరుగుతుందో అధికారికంగా పూర్తి వివరాలు ఉన్నతాధికారులు వెల్లడి చేయాల్సి ఉంది.

## మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వైసిపి నాయకుల నిరసన

**పెద్దారవీడు, జూలై 14, ప్రభాతవార్త**



మార్కాపురం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్‌ను పెద్దారవీడు మండలం వైసిపి నేతలు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు రోడ్డువిస్తరణలో భాగంగా పెద్దారవీడు మండలం హనుమాన్ జంక్షన్ కుంట సర్కిల్లో రోడ్డుపై ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహం ప్రక్కకు తొలగించడానికి నిరసనగా వైసిపి నేతలు ఆందోళన చేసి అనంతరం వైఎస్సార్ విగ్రహాన్ని యథాస్థానంలో ఉంచాలని కోరుతూ సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్‌కు వినతిపత్రం అందజేశారు.

## అట్టహాసంగా కటిక యోగానంద్ జన్మదిన రోజు వేడుకలు

**రాచర్ల, జూలై 14 ,ప్రభాతవార్త**



మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్ 48వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన రాచర్లలోని సనావుల్లా ఖాన్ గెస్ట్ హౌస్‌లో సోమవారం తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాల నడుమ జన్మదిన కేకును కటిక యోగానంద్ కట్ చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఆయనకు పుష్పగుచ్ఛాలు శుభాకాంక్షలు తెలిపి మున్ముందు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు పాల్గొని యోగానందుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధిపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**- టిబి సూపర్‌వైజర్ రవీంద్రారెడ్డి**

**రాచర్ల, జూలై 14, ప్రభాతవార్త**



టిబి వ్యాధిపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలని టిబి సూపర్ వైజర్ రవీంద్రారెడ్డి అన్నారు. టిబి వ్యాధి నిర్మూలనకు [illegible] గ్రామ ప్రజలకు [illegible] గురుకుల పాఠశాల బాలికలకు సోమవారం ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం, ధూమపానం బాధితులు వయస్సు తగ్గిన వారు వ్యాధిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. టిబి వ్యాధి సోకిన వెంటనే పరీక్షలు చేయించుకొని మందులను వాడాలని వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం చికిత్సలు అందిస్తుందని తెలిపారు. వ్యాధిపట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ముత్యాల ప్రసాద్, స్టాఫ్ నర్స్ సత్యనారాయణ, సిహెచ్‌ఓలు ఎన్ రామాంజనేయులు, బి ప్రీతి, బి శ్రీనివాసులు, పి నారాయణమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ మేరీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా వెంకటరెడ్డి

**సీఎస్‌పురం, జూలై 14, ప్రభాతవార్త**



సీఎస్‌పురం మండలం సింగిల్ విండో చైర్మన్‌గా మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన [illegible] వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులువచ్చాయి. సింగిల్ విండో నూతన చైర్మన్‌గా నియమితులైన వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు సింగిల్ విండో ద్వారా సేవలు అందించి సీఎస్‌పురం పీఏసీఎస్‌ను నియోజకవర్గంలో అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతానన్నారు. తనను సింగిల్ విండో చైర్మన్‌గా నియామకానికి కారకులైన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, సహకరించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్యకు, మండల టిడిపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు పోడియం బహుకరించిన పూర్వ విద్యార్థులు

**రాచర్ల, జూలై 14 ,ప్రభాతవార్త**




మండల కేంద్రమైన రాచర్లలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.15వేల విలువగల పోడియంను పాఠశాలకు సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిఎల్ రామనాయక్ మాట్లాడుతూ పాఠశాలకు పూర్వవిద్యార్థులు సహకారమందించి పోడియంను బహుకరించడం అభినందనీయమని అన్నారు. ప్రతిఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకొని చదువుకున్న పాఠశాలకు సహకార మందించే విధంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పి శేఖర్, రమణారెడ్డి, పూర్వ విద్యార్థులు పి గోపాల్, ఎం వీరాంజనేయులు, పి కేశవ్, బ్రహ్మయ్య, చాంద్ బాషా, హసీనా, సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 45 రోజులు జైలు శిక్ష

**కంభం, జూలై 14, ప్రభాతవార్త**




కంభం మండలంలో లైసెన్స్ లేకుండా మద్యం సేవించి ద్విచక్రవాహనం నడిపిన వ్యక్తికి గిద్దలూరు కోర్టు 45రోజులు జైలు శిక్ష, రూ.15వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చింది. మద్యం సేవించి వాహనం నడుపుతున్న సమయంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి మద్యం సేవించిన వ్యక్తిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి భరత్ చంద్ర నిందితునికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## డిప్లమా కోర్సుల ద్వారా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు

**- సిదార్థ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి . శేఖర్‌బాబు**

**కంభం, జూలై 14 ,ప్రభాతవార్త**




విద్యార్థులకు డిప్లమా కోర్సులు ఎంపిక చేసుకోవడం ద్వారా మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శేఖర్ బాబు సూచించారు. పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పాలిటెక్నిక్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ జంకె సాయిబాబు ఆధ్వర్యంలో సోమవారం డిప్లమా మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు డిప్లమా కోర్సు అయిన పాలిటెక్నిక్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా అనంతరం చేరబోయే ఇంజనీరింగ్ విభాగంలో సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని తెలిపారు. తద్వారా ఇంజనీరింగ్ విద్య అభ్యసించడం సులభతరమవుతుందన్నారు. విద్యార్థులు సమయం విలువ తెలుసుకొని సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి సారించాలన్నారు. ఇంజనీరింగ్ కోర్సులలో సబ్జెక్టు బేసిక్స్ పాలిటెక్నిక్ కోర్సులో వస్తాయని కాబట్టి పాలిటెక్నిక్ విద్యార్థులు సబ్జెక్టులలో ఆసక్తికనబరచి ఏకాగ్రతతో చదివి విద్యలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ పాలిటెక్నిక్ కళశాల డైరెక్టర్ పాలకొలను జయరామిరెడ్డి,రావూరి స్నేహిత్‌శెట్టి, కాలెశ్రీనివాసులు, ముబీనా, చిట్టిబాబు, పార్వతీశం, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొమరోలు, జూలై 14, ప్రభాతవార్త**



విద్యుత్ కొత్తలైన్లు ఏర్పాటు కారణంగా నేడు (మంగళవారం) మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొమరోలు మండల విద్యుత్ శాఖాధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొమరోలు సబ్ స్టేషన్ పరిధిలోని కొమరోలుటౌన్,చింతలపలి, సూరవారిపల్లి గ్రామాలలో ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు, రాజుపాలెం సబ్ స్టేషన్ పరిధిలోని ముక్తాపురం అగ్రికల్చర్ ఫీడర్ ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. కావున ఆయా గ్రామాలలోని ప్రజలు విషయాన్ని గమనించి విద్యుత్‌శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పేద ప్రజల సంక్షేమే టిడిపి ధ్యేయం - టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్‌బాబు





**పెద్దారవీడు,జూలై 14,ప్రభాతవార్త**



పేద ప్రజల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు.పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామఎస్సీ పాలెంలో సోమవారం సాయంత్రం మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం,అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.మద్దెలకట్ట గ్రామంలో కూడా జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్లు గొట్టం శ్రీనివాసరెడ్డి చంద్ర గుంట్ల నాగేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి,జనసేన నాయకులు,టిడిపి బీసీ నాయకులు గుమ్మ గంగరాజు, టిడిపి నాయకులు దొడ్డ విజయభాస్కర్‌రెడ్డి వెన్న వెంకటరెడ్డి,సత్యంరెడ్డి,కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## హక్కుల సాధన, సిబ్బంది సంక్షేమం, సంఘం పటిష్టత లక్ష్యంగా కృషి

**- పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా హజరత్తయ్య వెల్లడి**

**టంగుటూరు టౌన్, జులై 14, ప్రభాతవార్త**

నిరంతర సమాజ సేవతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి రక్షణ కల్పిస్తున్న పర్యవేక్షణ చేస్తున్న పోలీసు సిబ్బంది హక్కుల సాధన , సంక్షేమం పోలీసు అధికారుల సంఘ పటిష్టత ప్రధానంగా సేవలు అందించేందుకు సంపూర్ణంగా కృషి చేస్తానని పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చావా హజరత్తయ్య పేర్కొన్నారు. ఆదివారం ఎన్నిక జరిగిన సందర్భంగా అయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజల ప్రభుత్వ రక్షణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పని చేసే పోలీసు సిబ్బంది, కుటుంబాల సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సంఘం నాయకులు, సభ్యుల సహకారంతో ప్రభుత్వం నుండి అవసరమై మేరకు హక్కులు సాధించుకునేందుకు తన వంతు బాధ్యత తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. పోలీసు సిబ్బందికి హక్కుల సాధనతో పాటు బాధ్యతలు నిర్వహించడం ప్రజలకు రక్షణ కల్పించడం కూడా ప్రధానమేనని ఆయన గుర్తు చేశారు. పోలీసు అధికారుల సంఘం అభివృద్ధి, పటిష్టతకి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని హజరత్తయ్య పిలుపునిచ్చారు. వీధుల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సంఘం అభివృద్ధి కూడా ప్రధానమేనని అన్నారు. రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం తనపై పెట్టిన భారాన్ని బాధ్యతగా తీసుకుని సేవలు అందిస్తానని మీడియాకి స్పష్టం చేశారు. పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీఐ హజరత్తయ్యని పలువురు అభినందించారు.

## ఆవుల షెడ్లులో పని చేస్తున్న కార్మికులకు కౌన్సిలింగ్


**తాళ్లూరు, జులై 14, ప్రభాతవార్త**




మండలంలోని పలు గ్రామాల్లో ఆవుల షెడ్లు(డైరీ ఫామ్స్) వద్ద పని చేస్తున్న ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులు, యజమానులకు ఎస్సై ఎస్.మల్లికార్జునరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆవుల షెడ్లలో పని చేస్తున్న కార్మికులు , యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి జీవన ఉపాధి కోసం బీహార్, ఒడిస్సా తదితర రాష్ట్రాల నుండి వచ్చి పాడి పరిశ్రమ షెడ్లలో పని చేస్తున్న వారు మత్తు పదార్థాలు, గంజాయి నిషేధం గురించి తెలియజేసి మంచి ప్రవర్తనతో ఉండేలా చూసుకోవాలని చెప్పారు. అదే విధంగా నెంబర్ ప్లేట్స్‌లేని మోటారు సైకిల్, డాక్యుమెంట్స్ లేని వాహనాలు ఉపయోగించకుండా చూడాలని కోరారు. కల్తీ పాల తయారీ దారులపై ప్రత్యేక నిఘా ఉందని ఎవరైనా అటువంటి కల్తీ చేస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వలస కార్మికుల విషయంలో యజమానులు వారికి ఇక్కడ చట్టాలపై అవగాహన కల్పించి మంచి ప్రవర్తన ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత యజమానులదే అని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో యజమానులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఓబన్నపాలెం సహకార సంఘం అధ్యక్షులుగా మండవ ఆంజనేయులు నియామకం

**నాగులుప్పలపాడు, జులై 14, ప్రభాతవార్త**



ఓబన్నపాలెం సహకార సంఘం అధ్యక్షులుగా మండవ ఆంజనేయులు నియమాకం చేస్తూ ఉత్తర్వులు నిలబడ్డాయి. ఆయనతో పాటు మరో ఇద్దరు డైరక్టర్లు కూడా నామినేటెడ్‌గా నియమించారు. మండవ ఆంజనేయులు కోఆపరేటీవ్ వివిధ శాఖల్లో 36 సంవత్సరాలు పని చేసిన అనుభవం కలదు. ఆయన తండ్రి రామయ్య కుమారుడు విజయ్ కుమార్ మాజీ సర్పంచ్‌లుగా పని చేసిన అనుభవం ఉంది. రాజకీయ కుటుంబం నుండి ఆంజనేయులు వారసులుగా ఎంతో అనుభవంతో పాటు సహకార సంఘాల్లో రైతులకు హితోదికంగా సేవలు అందించిన వారిలో ఆయన ఒకరు.

**అభినందనలు :**

ఓబన్నపాలెం సహకార సంఘం త్రిబెన్ కమిటీ చైర్మన్‌గా మండవ ఆంజనేయులు నియామకానికి సహకరించిన సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్‌కి ఆంజనేయులు అభినందనలు తెలిపారు. రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలియజేశారు.

## పొదిలిలో ఎస్సీ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాలవీరాంజనేయస్వామి**

**కొనకనమిట్ల, జులై 14, ప్రభాతవార్త**



పొదిలిలో ఎస్సీ బాలికలు,బాలుర వసతి గృహాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.కనిగిరి నియోజకవర్గంలో జరిగిన పలుఅభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని వస్తూ మార్గమధ్యలోని పొదిలి పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. తొలుత బాలికల వసతి గృహంలో పనులను పరిశీలించి అధికారులు కాంట్రాక్టర్లకు పలు సూచనలు ఇచ్చారు. పనుల సమయంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వసతి గృహాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, నిధులు కేటాయించి పనులు వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం బాలికలతో మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ భాగా చదువుకోవాలని, మంచి మార్కులు సాధించాలి, భోజనం ఎలా ఉంటుంది, కూరలు ఎలా ఉంటున్నాయి, సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారా అంటూ విద్యార్థినీలతో ఆప్యాయంగా మాట్లాడారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు ఎన్ని మార్కులు వచ్చాయని వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి బాలికలు ఎంత మంది ఉన్నారని స్వయంగా పిల్లల్ని అడిగారు, 9 మంది చదువుతున్నట్లు తెలిపారు. మంచి మార్కులు సాదించి మీ హాస్టల్‌కి మంచి పేరు తేవాలన్నారు. మీకు మంచి భోజనం పెడుతుంది ఎవరు తెలుసా అంటూ మంత్రి విద్యార్థినీలను అడగగానే బాలికలు ముఖ్యమంత్రి చంద్రబాబు తాతయ్య అని పెద్దగా కేకలు వేశారు. మంత్రి స్వామి, అనంతరం బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసి అక్కడ విద్యార్థులతో కూడా ఆప్యాయంగా మాట్లాడి మీకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా మంచి భోజనం పెడుతున్నారా అంటూ విద్యార్థులను అడిగారు. వంట రూమును, మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించారు. వసతి గృహంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించి నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీకు ఈ వసతులు, మంచి భోజనం పెట్టడానికి కారణం ఎవరు మీకు తెలుసా అని అంటూ మంత్రి అడిగారు, ముఖ్యమంత్రి తాతయ్య, లోకేష్ మావయ్య అంటూ విద్యార్థులు కేకలతో సంతోషంగా వ్యక్తపరిచారు. మంత్రి డాక్టర్ స్వామి వెంట వెల్ఫేర్ ఈడీ వెంకటేశ్వర నాయక్, వార్డెన్ హరిబాబు, పొదిలి, మర్రిపూడి, మండలాలకు గిరిజన టీడీపీ నాయకులు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు తుళ్లూరి నరసింహారావు, వైస్ ఎంపీపీ గొంటు హనుమారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రేగుల వీర నారాయణ, లెక్కల భాస్కర్ నాయుడు, పాలడుగు రమేష్‌చౌదరి, గుండపనేని శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీల మోసం.. ఆదుకున్న సీఎం చంద్రబాబు

**- రైతుల పరిస్థితి విని బాధపడ్డ సీఎం - రైతులపై ఆప్యాయతతోనే సీఎం అంగీకారం**

**- ప్రత్యామ్నాయ పంటల వైపు అన్నదాతలు కదలాలి - ఒప్పంద పత్రాలు ఇస్తేనే పొగాకు వేయండి**

**- రైతులంతా సంఘటితంగా ఉండాలి - చరిత్రలో మొదటి సారిగా ప్రభుత్వం బర్లీ కొనుగోలు**

**- రైతు చివరాకు కొనుగోలు చేసేలా చర్యలు - ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**- మరిన్ని గోడౌన్లు అందుబాటులోకి తీసుకొస్తాం**

**- మార్టూరు, అడుసుమల్లి పొగాకు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి**

**మార్టూరు, జులై 14, ప్రభాతవార్త**





బర్లీ పొగాకు రైతులను కంపెనీలు నమ్మించి మోసం చేశాయని, రైతుల పరిస్థితి తెలుసుకున్న సీఎం చంద్రబాబు బాధపడ్డారని, రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చి దేశ చరిత్రలో ఎన్నడూ ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారి ప్రభుత్వమే బర్లీ కొనుగోలు చేపట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం మార్టూరు మార్కెట్ యార్డులో మార్టూరు మండల పొగాకు కొనుగోలు కేంద్రాన్ని, పర్చూరు మండల అడుసుమల్లిలో యద్దనపూడి మండలం పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ఆయా మండలాల్లోని రైతులు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికారు. జై ఏలూరి జైజై ఏలూరి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అభిమాన నేతకు పుష్పగుచ్చాలు అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రైతులకు భరోసాగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఏలూరికి చప్పట్లతో అర్షధ్వనాలు పలికారు. ఈ సందర్భంగా మార్టూరు ఏఎంసీ, అడుసుమల్లి పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద జరిగిన సభలలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగించారు. రైతులపై ఆప్యాయతతోనే సీఎం చంద్రబాబు చరిత్రలో మొట్టమొదటి సారిగా ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేలా అంగీకారం తెలిపారన్నారు. పొగాకు కంపెనీలు రైతులకు ఆశ చూపి నిలువునా మోసం చేసిన ప్రభుత్వం మాత్రం రైతు ప్రయోజనాలే రైతు సంక్షేమం కోసం రూ.273 కోట్లను విడుదల చేసి మార్క్‌ఫెడ్ ద్వారా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొనుగోలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతులు పొగాకు కంపెనీల వలలో పడ్డారని, మార్కెట్లో డిమాండ్ కంటే అత్యధికంగా సాగు చేసేలా రైతులకు ఆశ చూపి నిబంధనల పేరుతో తమ అవసరాలకు మాత్రమే కొనుగోలు చేసేలా ధరలు తగ్గించి రైతులను ఇబ్బందుల్లోకి నెట్టాయన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉంచాలన్నదే ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అన్నారు. కంపెనీలు అంగీకార పత్రాలు ఇస్తేనే రైతులు సాగు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. ఈ ఏడాది పొగాకు మార్కెట్ డిమాండ్ కంటే అత్యధికంగా ఉందని, మళ్లీ సాగు చేస్తే తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని, రైతుల ప్రత్యామ్నాయ పంటలు దిశగా కదలాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. మార్కెట్లో మొక్కజొన్నకు ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.2400 ప్రకటించిందని రానున్న రోజుల్లో ఇంకా ధర పెరిగే అవకాశం ఉందన్నారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పొగాకు రైతుకు అండగా ఉండటమే తమ ప్రథమ కర్తవ్యం అని, చివరి రైతు ఆకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా సంయమనం పాటించాలన్నారు. రైతులకు రానున్న రోజుల్లో మరిన్ని కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 20శాతం లోపు నిమ్ము ఉండేలా చూసుకోవాలని రైతులకు ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణ శ్రీ మాట్లాడుతూ రైతులు సహకరించాలని నిబంధనలు మేరకు పొగాకును కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతుల శ్రేయస్సు సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే ఏలూరి సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంజి వెంకటరావు, ఆర్డీఓ గ్లోరియా, తహశీల్దార్లు ప్రశాంతి, బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు, శంషుద్దీన్, తొండపు ఆదినారాయణ, కామేపల్లి హరిబాబు, జనార్ధన్, రజాక్, శ్రీనివాసరావు, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, తారక రామారావు, కే.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేతపురిలో సమస్యల తోరణం

**- విచ్చలవిడిగా ఆక్రమణలు - స్పందించని రెవెన్యూ అధికారులు**

**వేటపాలెం, జులై 14, ప్రభాతవార్త**



వేటపాలెం మండలంలోని కొణిజేటి చేనేతపురి కాలనీలో ఖాళీ స్థలాలఆక్రమణలతోస్థానికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో కాలనీనిర్మాణం చేపట్టిన సమయంలో మంచినీటి పైపుల నిర్మాణం కారణంగా కొన్ని ఖాళీస్థలంపై కొందరి అక్రమార్కులు కల్లుపడ్డాయి.కాలనీలో 14వ నెంబరు ప్లాట్‌లో నివసిస్తున్న చిన్నం రాఘవ, 36వ నెంబరు ప్లాట్‌లో నివసిస్తున్న అందే గోవర్ధన్‌లు ఖాళీ స్థలాలను ఆక్రమించడంతో నిలదీసిన స్థానికులను పోలీసు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. గతంలో రాఘవ పడుగ పేరుతో రెండు ప్లాట్లు ఇంటి స్థలం ఆక్రమించడమే కాకుండా పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మంచినీటి పైపులు కారణంగా వదిలిన ఖాళీ స్థలాన్ని ఆక్రమించి పడుగు పాకా ఏర్పాటు చేసుకున్న రాఘవ పక్కనున్న ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన విషయమై పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి స్పందించలేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కొండపిలో వైఎస్ఆర్ సీపీకి ఎదురుదెబ్బ

**- 60 కుటుంబాలు రాజీనామాపార్టీ లోపాలపై మండిపడిన మాజీ నేతలు**

**- ఆదిమూలపు సురేష్ ఆచరణపై తీవ్ర ఆరోపణలు**



**సింగరాయకొండ, జూలై 14,ప్రభాతవార్త**

కొండపి నియోజకవర్గంలోని సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీకి రాజీనామా చేశారు. వైఎస్ఆర్ సీపీ సింగరాయకొండ మండల S.C. సెల్ మాజీ కన్వీనర్ పంతగాని నరసింగరావు, దేవస్థానం బోర్డు మెంబర్ ఆది పోగు మాలకొండయ్య, గ్రామ మాజీ కన్వీనర్ మాదాల నారాయణ, మాజీ సచివాలయ కన్వీనర్ ఆడకా శ్రీరాములు, యువ నాయకుడు మాదాల శివతో పాటు 60 కుటుంబాలు సోమవారం ఒక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పదవులకు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.వారు మీడియాతో మాట్లాడుతూ, 2011లో పార్టీ స్థాపన నాటి నుండే సమర్థవంతంగా పని చేశామని, తమ ఖర్చులతో అనేక కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, పార్టీ తమ సేవలను గుర్తించలేదని వాపోయారు. ముఖ్యంగా ప్రస్తుత ఇన్‌ఛార్జ్ ఆదిమూలపు సురేష్ పై తీవ్ర ఆరోపణలు చేస్తూ పార్టీ కోసం పని చేసిన తమను పక్కన పెట్టి, టీడీపీ కోవర్టులకు పదవులు కట్టబెట్టారని ఆరోపించారు.కొండపి లో టీడీపీకి చెందిన కీలక నేత అనుచరుడికి సింగరాయకొండ మండల S.C. సెల్ పదవి ఇవ్వడమేగాక, గతంలో మాలల ఓట్లకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన వ్యక్తికి నియోజకవర్గ S.C. సెల్ చీఫ్‌గా బాధ్యతలు అప్పగించడాన్ని తీవ్రంగా ఖండించారు. "ఇదంతా ఆదిమూలపు సురేష్ ఒంటెద్దు పోకడల ఫలితం. మాలల గౌరవాన్ని తుంగలో తొక్కిన తీరు మాకు క్షమించరాని బాధ కలిగించింది," అని వారు వ్యాఖ్యానించారు.ఈ పరిణామం కొండపి వైఎస్ఆర్ సీపీకి గట్టి ఎదురు దెబ్బగా భావించి,పార్టీ నాయకత్వం ఎలా స్పందించనున్నదో చూడాలి.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మానవతా సంస్థ ముందడుగు



**సింగరాయకొండ, జూలై 14,ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మద్దతుగా మానవతా స్వచ్ఛందసేవా సంస్థ ముందడుగు వేస్తుందని జి.రామలక్ష్మమ్మ చెప్పారు. సోమవారం మండలంలోని బింగినపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దన్నపాలెం, పెద్దపల్లెపాలెం,బింగినపల్లి గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీకార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా రూ.30,000 విలువైన నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు,మరియు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (TLM) విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కె. నారాయణ అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా మానవతా సంస్థ చైర్మన్ గుంటక రామలక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి మా సంస్థ తమవంతు సహకారం అందిస్తోంది. విద్యార్థులకు అవసరమైన వనరులు అందించటం ద్వారా విద్యా ప్రమాణాలు పెరగాలన్నదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు సహకరించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి మహంకాళి నరసింహరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యవసరం. పిల్లల ప్రగతిపై ప్రతి రోజు దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు,మానవత సభ్యులు ఎం.వి. రత్నం, జె.వి.సుబ్బారావు,ప్రధానోపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య,రమణారెడ్డి, శ్రీనివాసులు,ఉపాధ్యాయులు మాలిరావు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమం




**ఒంగోలు - ప్రభాతవార్త**

న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న వ్యాజ్యాల పరిష్కారం నిమిత్తం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల నిమిత్తం ప్రకాశంజిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 14.07.25 సోమవారం ఒంగోలు జిల్లా న్యాయస్థానంలోని బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం వలన ఇరువర్గాలు గెలిచినట్లే భావించబడతాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కక్షి దారులు ఇరువురు తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యవర్తిత్వం మీద శిక్షణ పొందిన న్యాయవాదులు విట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమకు ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని కక్షి దారుల మధ్య మధ్యవర్తిత్వం చేసి వ్యాజ్యాల పరిష్కారానికి ఎంతో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మీడియేటర్స్ నల్లూరి సత్య శ్రీనివాసులు, పి.సంజీవరెడ్డి, నాయుడు ఈశ్వరరావు, ఆయినా బత్తిని సుబ్బారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన కక్షి దారులకు సమయము మరియు డబ్బు ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొడ్డు భాస్కరరావు మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కనిగిరి గార్లపేట రోడ్డులో రూ.3.80 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన



**కనిగిరి, జూలై 14, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గార్లపేట రోడ్డులో రూ.3.80 కోట్ల వ్యయంతో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమాల అనంతరం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా కనిగిరి పట్టణం, పరిశ్రమలు, జగనన్న కాలనీలు, తదితర పరిసర ప్రాంతాలకు మంచి నాణ్యత కలిగిన విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఇది అభివృద్ధికి చిహ్నం అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇది కనిగిరి అభివృద్ధిలో మరో కీలక మెట్టు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తాం అన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ అలవల నరసింహారెడ్డిని పరామర్శించిన ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్


**కనిగిరి, జూలై 14, ప్రభాతవార్త**

పీసీపల్లి మండలం పెద్ద ఇర్లపాడులో అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు అలవల నరసింహారెడ్డిని కనిగిరి వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నరసింహారెడ్డి గతంలో విద్యారంగంలో చేసిన సేవలు గుర్తు చేస్తూ అతని ఆరోగ్యం త్వరగా మెరగవ్వాలన్న ఆశాభావం వ్యక్తం చేశాడు.మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు గోవపరపు బోర్రారెడ్డి, జడ్పీటీసీ లక్ష్మీకాంతం, పెద్దిరెడ్డి ఒకే రెడ్డి,భూమిరెడ్డి కొండారెడ్డి, నరసింహారావు, భాస్కర్‌బాబు, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు రమణమ్మ, సరస్వతి, గోపిరెడ్డి రోశిరెడ్డి, జానకిరామయ్య, గోపిరెడ్డి మాలకొండయ్య, లెక్కల రమణారెడ్డి, లంకిరెడ్డి సుబ్బయ్య, మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్, లెక్కల ఎరుకల రెడ్డి,ఆవులభాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సైకం ఏడుకొండలరెడ్డి, అత్యాల ఇసాక్, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను, మోటు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ చంద్రబాబు మోసాలను ఎండగడదాం

**- దద్దాల నారాయణ యాదవ్**





**కనిగిరి, జూలై 14, ప్రభాతవార్త**

అధికారం కోసం సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అలవాటేనని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు. సోమవారం పీసీపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన 145 హామీల్లో ఒక్కటి చంద్రబాబు నెరవేర్చలేకపోయాడు. ఇప్పుడు ప్రజలకు మళ్లీ మాయ మాటలు చెప్పడం సిగ్గుచేటు, ఈ మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఉందని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పథకాలు అమలయ్యాయి. ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగింది. ఇప్పుడు నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైంది. ప్రజలు గత పాలనను, ప్రస్తుత పాలనను పోల్చుకుని ఆలోచించేలా చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ అనే పేరుతో రూపొందించిన క్యూఆర్ కోడ్ ఉన్న పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముందు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు మండల పార్టీ అధ్యక్షుడు గోపవరపు బొర్రారెడ్డి,జడ్పీటీసీ సభ్యురాలు ఒకేరెడ్డి లక్ష్మీకాంతమ్మ,వైస్ ప్రెసిడెంట్ యేరువ నరసింహచౌదరి, భూమిరెడ్డి కొండారెడ్డి,ఆవుల భాస్కర్‌రెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, మేకల మాల్యాద్రి, తాళ్లూరి మరియమ్మ, మోత్కూరు నరేంద్ర, గుంటగాని భాస్కర్, శీలం సుదర్శన్, పరుచూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఒకటే సంవత్సరం గడిచినా.. వాగ్దానాలు అమలవ్వలేదు. బాబు మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాబోయే ఎన్నికల్లో దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. జగనన్న 2.0లో కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు.

## నారాయణస్వామి ఆరాధనకు దారపనేని ఆధ్వర్యంలో వడ్లమూడి రూ.1,01,116 విరాళం



**కనిగిరి, జూలై 14, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గం సీఎస్‌పురం మండలం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో జరుగుతున్న 175వ ఆరాధన కార్యక్రమానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సౌజన్యంతో వడ్లమూడి నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు రూ.1,01,116నగదుతో అన్నదానం నిర్వహించనున్నారు. అంతే కాకుండా ఆలయంలో సొంత నిధులతో గర్భగుడిలో పుష్పాలంకరణ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి గిరిరాజు నరసింహరాజు దేవస్థాన చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకటరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌కు, రెడ్డిగారి కొత్తపల్లె మాజీ సర్పంచ్ చావా సుబ్బయ్యకు ఘనంగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# కుటుంబాలే శక్తి టీడీపీకి కొత్త దిక్సూచి కేఎస్ఎస్





**కనిగిరి, జూలై 14, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కుటుంబ సాధికార సారధులు(కేఎస్ఎస్) ప్రధాన శక్తిగా మారుతున్నారని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్,డోలా బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు.శనివారం అమరావతి గ్రౌండ్స్ లో నిర్వహించిన సమీక్షా సమావేశం లో వారు మాట్లాడారు. ఈ సమావేశానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షత వహించగా, క్లస్టర్, యూనిట్, బూత్ కేఎస్ఎస్ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతి బూత్ స్థాయిలో ప్రతి రోజు అమలు చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి చేరుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యాలు సమయాను కూలంగా చేరుకోవడమే విజయం వైపు తొలి అడుగని స్పష్టం చేశారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి నిరంతర కృషిని మంత్రులు కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం చురుగ్గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. కేఎస్ఎస్ సభ్యులు పార్టీ వ్యూహాల్లో కీలకంగా మారుతారని, భవిష్యత్తులో వారికి తగిన గుర్తింపు లభిస్తుందని మంత్రులు హామీ ఇచ్చారు. ప్రజల కోసం జీవించే నేత చంద్రబాబు, అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని నెట్టిన నేత జగన్, అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టిందని, జగన్ పాలనలో వెనకడుగు వేసిందని విమర్శలు గుప్పించారు. ఈ సమీక్షలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరి నియోజకవర్గ మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకత్వం, కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి అమలు చేయాలి

**- నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలి**

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రభాకర్ డిమాండ్**




**కనిగిరి, జూలై 14, ప్రభాతవార్త**

నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపేఆధ్యక్షులు పి.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేలు భృతి వెంటనే చెల్లించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలపై స్పష్టమైన రోడ్ మ్యాప్ ప్రకటించాలన్నారు. అమరావతిని ఫ్రీజోన్ కేంద్రంగా అభివృద్ధి చేసి, 26 జిల్లాల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వం మళ్లీ యువతను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. హామీల అమలుపై ప్రభుత్వ స్పందన లేకపోతే, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని అన్నారు. అవసరమైతే అసెంబ్లీముట్టడికి కూడా ఏఐవైఎఫ్ సిద్ధమే అని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షులు ఆర్.కరుణానిధి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కనిగిరిలో నిమ్జ్ పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. దొనకొండలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగిత తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.రాంబాబు, ఒంగోలు నగర నాయకులు గోపి, మత్తయ్య, శ్యాంబాబు, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4 వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**చీరాల, జూలై 14, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మున్సిపాలిటీ 4వ వార్డు నందు పేరాల మసీద్ సెంటర్ నుండి జక్కా వారి స్ట్రీట్ వరకు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య , కూటమి నాయకులు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబునాయుడు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్,మున్సిపల్ కమీషనర్ రషీద్,కూటమి నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానమే అనంతసేవ - స్నేహహస్తం మానవతా మాధుర్యం



**కనిగిరి, జూలై 14, ప్రభాతవార్త**

కనిగిరి ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాధారణ రోగులు,గర్భిణీలు,బాలింతలు, డయాలసిస్ చికిత్స పొందే రోగులు,వారి సహాయకులకు నాణ్యమైన భోజనం అందించబడింది.ఈ కార్యక్రమం సంస్థ కన్వీనర్ సుధీర్‌బాబు నేతృత్వంలో కొనసాగుతుండగా, ప్రతి సోమవారం జరిగే ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. అన్నదాత సుఖీభవ అంటూ రోగులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ అన్నంపరబ్రహ్మ స్వరూపం,రోగులకు,అనాధలకు, అన్నార్తులకు భోజనం అందించడం మాకు పుణ్య కార్యంగా అనిపిస్తోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, వార్తవిలేకరి మీరా మొహిద్దిన్,స్నేహహస్తం చారిటబుల్ ట్రస్టు శ్రేయోభిలాషులు శ్రీనివాసులు, ప్రసన్న, సభ్యులు మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోలమారి వెంకటేశ్వరరెడ్డి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం,జూలై 14, ప్రభాతవార్త**

నరసరావుపేట హాస్పిటల్ నందు చికిత్స పొందుతు మ్మార్కాపురం పట్టణం తూర్పువిధికి చెందిన గోలమారి వెంకటేశ్వరరెడ్డి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీ సమన్వయకర్త అన్నారాంబాబు వెంకటేశ్వరరెడ్డి సోమవారం పరామర్శించారు. అనారోగ్యానికి గురైన వెంకటేశ్వర రెడ్డి నరసరావుపేటలో చికిత్స పొందుతున్నారని సమాచారం తెలుసుకున్న రాంబాబు నర్సాపేటకు వెళ్లి పరామర్శించారు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను అన్నా రాంబాబు కోరారు.

## మృతుల కుటుంబాలు అన్నా రాంబాబు ప్రగాఢ సానుభూతి



**మార్కాపురం,జూలై 14, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం మిట్టమీద పల్లె వద్ద ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరిగినరోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితకుటుంబ సభ్యులను గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైకాపా సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు సోమవారం పరామర్శించి తనప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఆకవీటీ విజయ్,బొల్లుపల్లె గ్రామానికి చెందిన దావీదు భౌతికాయాలకు అన్నా రాంబాబు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఓదార్చారు...

# గంజాయి రవాణా కేసులో ముగ్గురు అరెస్ట్

**- 3.1 కేజీల గంజాయి, రూ.10 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**

**- ముద్దాయిలను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు**




**సింగరాయకొండ, జూలై, 14ప్రభాతవార్త**

జిల్లాలో జాతీయ రహదారిని అడ్డాగా చేసుకొని గంజాయి రవాణా చేస్తున్న ముఠా ను జరుగుమల్లి మండలం,వావిలేటిపాడు గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి 3.1 కేజీలు గంజాయి, దాదాపు రూ.10 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ హాజరత్తయ్య తెలిపారు.ఈ మేరకు సోమవారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐ సిహెచ్.హాజరతయ్య వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వ గంజాయి నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్,డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు సీఐ హాజరతయ్య,జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర నేతృత్వంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముఖేష్ కుమార్ గత నాలుగు సంవత్సరాలుగా మద్దిపాడు ప్రాంతంలో డీజిల్ అక్రమ రవాణా చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. లాభాలు తగ్గడంతో గంజాయి వ్యాపారంలోకి అడుగుపెట్టి, ఒరిస్సా నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ప్యాకెట్లుగా మారుస్తూ, ఒంగోలు, మేదరమెట్ల ప్రాంతాల్లో 200 నుండి 500లకు విక్రయిస్తున్నాడు. అధికంగా డబ్బులు సంపాదించి హోటల్ పెట్టి వ్యాపారం చేయాలని నిర్ణయించాడు.ఇటీవల అతని వద్దకు గుంటూరు జిల్లా అంకిరెడ్డిపాలెంకి చెందిన శివారెడ్డి 65 కేసుల్లో ముద్దాయి గా ఉండి హెచ్.ఎం పాడు, పొన్నలూరు, జరుగుమల్లి, కొండపి, చీమకుర్తి, ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదై జైలుకు వెళ్లి రావడం జరిగిందని అదేవిధంగా ఒంగోలు జాషువా నగర్ కు చెందిన కార్తీక్ ఇద్దరు కలిసి వచ్చి గంజాయి కోసం ఆర్డర్ ఇచ్చారు. దీంతో ముకేశ్ మరోసారి ఒరిస్సా వెళ్లి 3.1 కేజీలు గంజాయి ను 30వేలు కు కొనుగోలు చేసి ఒక్కొక్క కేజీ 12 వేల రూపాయలకు ముందే ఒప్పందం చేసుకున్న రేటుకు తెచ్చి జరుగుమల్లి మండలం, వావిలేటిపాడు అడ్డా రోడ్డు వద్ద అప్పగించేందుకు ముగ్గురు ముద్దాయిలు అక్కడికి వచ్చారు.ఆ సమయంలో పోలీసులు వారిని గమనించిన అరెస్ట్ చేశారు.వీరి వద్దనున్న 3.1కేజీ గంజాయి, తొమ్మిది గ్రాముల బంగారం, 57 వెండి కడ్డీలు,మోటార్ సైకిల్, ఇనుప కట్టరు,బంగారు వెండి కరిగించే మిషన్లను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరపరిచినట్లు సీఐ వెల్లడించారు.ఈ కేసులో నిందితులను పట్టుకునేందుకు సీఐ హాజరతయ్య, ఎస్ఐ మహేంద్ర నేతృత్వంలోని బృందం చూపిన నైపుణ్యాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# డీఎంహెచ్ఓ వేధింపులపై ఫిర్యాదు

**- పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన శ్రీకామాక్షి కేర్ ఎండీ**

**- రెంట్ అగ్రిమెంట్ వివాదంలో హాస్పిటల్ భవనం**

**- భవన యజమాని బుర్ల వెంకటరావు నుండి బెదిరింపులు**

**- సన్న కారు రైతుకు 8 కోట్ల విలువైన భవనం**







**చీరాల, జూలై 14, ప్రభాతవార్త**

చీరాల పట్టణంలోని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ భవన యజమాని బుర్ల వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ నుండి నాకు రక్షణ కల్పించమంటూ హాస్పిటల్ ఎండీ డాక్టర్ తాడివలస దేవరాజు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలోఫిర్యాదు చేశారు. హాస్పిటల్ బిల్డింగ్ యజమాని అయిన బుర్ల వెంకటరావుకు హాస్పిటల్ ఎండీ దేవరాజులకు బిల్డింగ్ రెంట్ అగ్రిమెంట్ వ్యవహారంలో ఏర్పడిన వివాద వ్యవహారంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి విజయమ్మ ఏకపక్షంగా వ్యవహరిస్తూ హాస్పిటల్ భవనం ఖాళీ చేయమని తనపై ఒత్తిడి చేస్తున్నట్లు దేవరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఏడాది ఆగష్టులో బిల్డింగ్ రెంట్ అగ్రిమెంట్ రెన్యువల్ చేస్తానని చెప్పిన బుర్ల వెంకటరావు అగ్రిమెంట్ చేయడానికి తిరస్కరించి, అధిక మిత్తంలో రెంట్‌తో పాటు అడ్వాన్స్ చెల్లిస్తే అగ్రిమెంట్ చేస్తానని, లేదంటే భవనం ఖాళీ చేయాలంటూ బ్లాక్ మెయిల్ చేయడమే కాకుండా డీఎం హెచ్ఓ సమక్షంలోనే బెఇరింపులకు ప్లాపడినట్లు ఆరోపించారు. తప్పనిసరి పరిస్థితుల్లో చీరాల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ వివాదం సంబంధించి కోర్టు కేసు పెండింగ్‌లో ఉండగా బుర్ల వెంకటరావు, అతని భావ పమిడి భాస్కరరావులు డీఎంహెచ్ఓ సహకారంతో నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల చీరాల సముద్ర తీరంలో తలెత్తిన సిమౌత్ వివాదంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బుర్ల వెంకటరావును జిల్లా రెవెన్యూ అధికారులు సన్నకారు రైతుగా గుర్తించి మూడు ఎకరాలు 40 సెంట్లు అసైన్డ్ భూమి పట్టా మంజూరు చేసిన విషయం తెలిసిందే. సన్నకారు రైతు బుర్ల వెంకటరావు చీరాల పట్టణంలో 8 సెంట్లు స్థలంలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనం ప్రస్తుం మార్కెట్ రేటు ప్రకారం 8 కోట్లు ఉండటం పట్ల స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## దివ్యాంగులకు భవిత కేంద్రం ద్వారా ట్రై సైకిల్, వీల్ చైర్స్ పంపిణీ




**వేటపాలెం, జూలై14, ప్రభాతవార్త**

వేటపాలెం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేయుచున్న వేటపాలెం దివ్యాంగులకు భవిత కేంద్రం నందు ఇద్దరు చిన్నారులకు ట్రైసైకిల్,వీల్‌చైర్స్ మండల విద్యాశాఖ అధికారులు జేవీ సుబ్బయ్య, ఐ.పురుషోత్తములు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు ఆర్.శ్రీధర్,ఎస్.దనలక్ష్మీ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇక నిమిషకు రక్ష 'బ్లడ్‌మనీ' ఒక్కటే!




## ఆమె మరణశిక్ష ఆపేందుకు అవకాశాలు అతితక్కువ

### సుప్రీంకోర్టులో జరిగిన విచారణ, 18కి వాయిదా

### నర్సు ప్రాణాలు కాపాడాలని జైశంకర్‌కు లేఖరాసిన సిఎం విజయన్

**ఢిల్లీ:** జులై 16న యెమెన్‌లో ఉరిశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా హత్య కేసులో మరణశిక్ష ఎదుర్కొంటున్న నిమిషను కాపాడేందుకు భారత ప్రభుత్వం వద్ద ఉన్న అవకాశాలు అతితక్కువని కేంద్రం తరపున భారత అటార్నీ జనరల్ సుప్రీం ధర్మాసనానికి నివేదించారు. ప్రియ ఉరిశిక్ష ఉత్తర్వును నిలిపివేయడానికి భారత ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. అయితే, బ్లడ్ మనీ సెటిల్‌మెంట్ మాత్రమే నిమిషను కాపాడగలిగే ఏకైక మార్గం అని ఏజీఐ వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలియజేశారు. నిమిష ప్రియను ఉరిశిక్ష నుంచి దౌత్యపరమైన చర్చల ద్వారా రక్షించేలా భారత ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఆమె తరపు న్యాయవాది సుప్రీంకోర్టులో జులై 10వ తేదీన అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ పై విచారణ జరిపింది. కేంద్రం తరపున భారత అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి తన వాదనలు వినిపించారు. జులై 16న కేరళ నర్సు మరణశిక్షను ఆపేందుకు లేదా వాయిదా వేయించేందుకు భారత ప్రభుత్వం వద్ద మిగిలి ఉన్న అవకాశాలు అతి తక్కువని తెలిపారు. భారత్ యెమెన్‌ల మధ్య దౌత్యపరంగా సత్సం బంధాలు లేకపోవడమూ ఒక కారణమని అన్నారు. యెమెన్ సున్నితత్వాన్ని దృష్టిపెట్టు కుని కేంద్ర ప్రభుత్వం ఈవిషయంలో పెద్దగా చేయగలిగిందేమి లేదన్నారు. ఇక బ్లడ్ మనీ మాత్రమే నిమిషను కాపాడేందుకు ఉన్న చిట్టచివరి అవకాశమని, అది కూడా ప్రైవేటు ఒప్పందం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నిమిష తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత సుప్రీంకోర్టు ఈ కేసు తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. కేసు స్థితి గురించి ఇరువర్గాల తదుపరి విచారణలో కోర్టుకు తెలియజేయవచ్చు అని బెంచ్ తన ఉత్తర్వులో పేర్కొంది. ఈ సందర్భంగా జస్టిస్ సందీప్ మెహతా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ లోగా ఆమె ప్రాణాలు కోల్పోతే అది అత్యంత విచారకరమని అన్నారు. అయితే, ఇప్పటికే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నిమిషను ప్రధాని కాపాడాలని కోరుతూ నిన్న విదేశాంగ శాఖ మంత్రి జై జైశంకర్‌కు లేఖ రాశారు. కేరళకు చెందిన నిమిష ప్రియ నర్సు కోర్సు పూర్తి చేసి 2008లో యెమెన్‌లో ఉద్యోగంలో చేరింది. 2011లో ఆమెకు థామస్ అనే వ్యక్తితో వివాహమైంది. ఆ తర్వాత ఇద్దరూ కలిసి క్లినిక్ తెరవాలనుకున్నారు. యెమెన్‌లో ఇతర దేశస్థులు సొంతంగా వ్యాపారం చేయడం కుదరదు. అందుకని స్థానికుడైన తలాల్ అదిబ్ మెహదితో కలిసి అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను మొదలుపెట్టారు. అయితే, 2014లో నిమిష భర్త, కూతురు ఆర్థిక కారణాల కారణంగా ఇండియాకు తిరిగొచ్చేశారు. నిమిష మాత్రం యెమెన్ అంతర్యుద్ధంలో చిక్కుకుని ఇంటికి తిరిగి రాలేకపోయింది. ఆ తర్వాత నుంచి మెహది ఆమె పాస్ పోర్టు, డబ్బు లాక్కుని చిత్రహింసలకు గురిచేశాడు. దీంతో 2016లో ఆమె పోలీసులకు కంప్లైంట్ చేసింది. అయినా ఫలితం దక్కకపోవడంతో 2017లో ఓ రోజున తన పాస్ పోర్టు తీసుకునేందుకు మెహదీకి మత్తుమందు ఇచ్చింది. దురదృష్టవశాత్తూ డోసు ఎక్కువై మెహదీ చనిపోవడంతో అతడి మృతదేహాన్ని వాటర్ ట్యాంకులో పడేసి సౌదీకి పారిపోయేందుకు ప్రయత్నిస్తూ పోలీసులకు పట్టుబడింది. అనూహ్యంగా హత్య కేసులో ఇరుక్కున్న కేరళ నర్సు నిమిషను కాపాడేందుకు బ్లడ్ మనీ మాత్రమే చివరి అవకాశం. అంటే, మృతుడి కుటుంబం నిమిష కుటుంబం ఇవ్వజూపుతున్న రూ.8.6 కోట్ల మొత్తాన్ని పరిహారంగా తీసుకుని క్షమించేందుకు అంగీకరించాలి. యెమెన్ చట్టాల ప్రకారం అలా ఒప్పుకుంటే నిందితుడిని వదిలేసే అవకాశం ఉంది.

# పగలు తేనెలూరే మాటలు.. రాత్రి బాంబు దాడులు



### రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై ట్రంప్ ధ్వజం

**వాషింగ్టన్, జూలై 14:** ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి రావాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా తోసిపుచ్చింది. దీంతో ఆగ్రహించిన అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై మరోసారి మండిపడ్డారు. ఆయన తీరు తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్న ట్రంప్.. మాస్కోపై ఆంక్షలకు సిద్ధమయ్యారు. మరోవైపు, ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఆయుధాలను అందించేందుకు అంగీకరించారు. 'ఆయన (పుతిన్) ఉద్దేశమేంటో అర్థమవుతోంది. పగలు ఆయన చాలా అందంగా మాట్లాడుతారు. రాత్రయితే ప్రజలపై బాంబులతో విరుచుకుపడతారు. అలాంటి ప్రవర్తన మాకు నచ్చట్లేదు' అని ట్రంప్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మాస్కోపై ఆంక్షలను విధించే అంశాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. 'రష్యాపై కొత్త, కఠిన ఆంక్షలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దీనిపై ఏం చేద్దామో సోమవారం (అమెరికా కాలమానం ప్రకారం) చూద్దాం' అని అన్నారు. కాగా మాస్కోపై ఆంక్షల కోసం ఓ ద్వైపాక్షిక బిల్లును యుఎస్ సెనెటర్లు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రష్యాకు సాయం చేసే దేశాలపై 500 శాతం టారిఫ్‌లు విధించేలా ఈ బిల్లును రూపొందించినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ తెలిపారు.


**ఉక్రెయిన్‌కు ఆయుధాలు:** మరోవైపు, రష్యాతో సుదీర్ఘంగా పోరాటం చేస్తోన్న ఉక్రెయిన్‌కు మరిన్ని ఆయుధాలు అందించేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు. పేట్రియాట్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను కీవ్‌కు పంపించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి ఆ దేశానికి చాలా అత్యవసరమన్నారు. అయితే, ఎన్ని ఆయుధాలను పంపిస్తామన్న విషయాన్ని మాత్రం ఆయన చెప్పలేదు. ఉక్రెయిన్‌కు కీలక ఆయుధాల సరఫరాను నిలిపివేస్తామని ఇటీవల ప్రకటించిన ట్రంప్ కొద్ది రోజులకే తన నిర్ణయాన్ని మార్చుకున్న సంగతి తెలిసిందే. ఆ దేశానికి రక్షణాత్మక ఆయుధ వ్యవస్థలను అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే, ఈ ఆయుధాలను తాము ఉచితంగా ఇవ్వబోమని తెలిపారు. వీటికి 100 శాతం చెల్లింపులు జరుగుతాయని, మేం వ్యాపారం చేస్తామని స్పష్టం చేశారు.



## యునెస్కో వారసత్వ సంపదలో 'మరాఠా కోటలు'

**ప్యారిస్, జూలై 14:** పారిస్‌లో జరిగిన 47వ యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో భారతదేశం మరో చారిత్రక విజయాన్ని సాధించింది. 'మరాఠా సైనిక కోటలు' యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేరాయి. దీంతో భారతదేశంలో ఉన్న యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ల సంఖ్య 44కు చేరింది. ఈ గుర్తింపు మరాఠా సామ్రాజ్యం యొక్క సైనిక చాతుర్యం మరియు కోటల నిర్మాణ కళను ప్రపంచానికి చాటిచెప్పింది. 17వ శతాబ్దం నుంచి 19వ శతాబ్దం వరకు నిర్మితమైన 12 కోటల సమూహం ఈ సీరియల్ నామినేషన్‌లో భాగం. మహారాష్ట్రలోని 11 కోటలు సల్హేర్, శివనేరి, లోహగఢ్, ఖండేరి, రాయగఢ్, రాజగఢ్, ప్రతాపగఢ్, సువర్ణదుర్గ్, పన్హాలా, విజయదుర్గ్, సింధుదుర్గ్ మరియు తమిళనాడులోని జింజీ కోట ఈ జాబితాలో ఉన్నాయి. ఈ కోటలు మరాఠా రాజులు, ముఖ్యంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ యొక్క వ్యూహాత్మక సైనిక దృష్టిని మరియు స్వరాజ్య భావనను ప్రతిబింబిస్తాయి.

## అమెరికా, సౌదీలకు దీటుగా బహ్రెయిన్ గోల్డెన్ రెసిడెన్సీ వీసా



**మనామా, జూలై 14:** గల్ఫ్ దేశాల్లో శాశ్వత నివాసం కోసం చూస్తున్న వారికి బహ్రెయిన్ గోల్డెన్ రెసిడెన్సీ వీసా ఒక బంపర్ ఆఫర్ అనొచ్చు. 2022లో ప్రవేశపెట్టిన ఈ వీసా, యూఏఈ గోల్డెన్ వీసా మరియు సౌదీ అరేబియా ప్రీమియం రెసిడెన్సీ కంటే ఎక్కువ స్వేచ్ఛ, తక్కువ ఖర్చుతో కూడిన ఆకర్షణీయ ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. ఈ వీసా ప్రొఫెషనల్స్, ఇన్వెస్టర్లు, రిటైర్ అయినవారికి అనువైనదిగా ఉంది. సులభమైన అర్హతలతో, సరళమైన దరఖాస్తు ప్రక్రియతో అందుబాటులోకి తెచ్చారు. బహ్రెయిన్ గోల్డెన్ రెసిడెన్సీ వీసా యొక్క ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, ఉద్యోగ స్పాన్సర్‌షిప్ లేకుండా పనిచేసే స్వేచ్ఛ. గల్ఫ్ దేశాల్లో సాధారణంగా రెసిడెన్సీ వీసా ఒక నిర్దిష్ట యజమాని లేదా ఉద్యోగ ఒప్పందంతో ముడిపడి ఉంటుంది. కానీ, బహ్రెయిన్ వీసా హోల్డర్లు ఏ యజమాని వద్దనయినా పనిచేయవచ్చు, సొంత వ్యాపారం ప్రారంభించవచ్చు లేదా ఫ్రీలాన్స్‌గా పనిచేయవచ్చు. గల్ఫ్ దేశాల్లో ఇటువంటి వెసులుబాటు చాలా అరుదైన విషయం. ఇది ప్రొఫెషనల్స్‌కు ఆకర్షణీయంగా ఉంటుంది. బహ్రెయిన్‌లో జీవన వ్యయం యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. గృహ, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు రోజువారీ ఖర్చులు చవక అని చెప్పాలి. అయినప్పటికీ ఉన్నత జీవన ప్రమాణాలు పొందవచ్చు. ఈ అంశం కుటుంబాలకు ఆర్థిక ఒత్తిడి లేకుండా దీర్ఘకాల నివాసం కోసం బహ్రెయిన్‌ను ఆకర్షణీయ గమ్యస్థానంగా చేస్తుంది. అదనంగా, ఈ వీసా కుటుంబ సభ్యులను స్పాన్సర్ చేసే సౌలభ్యాన్ని కలిగి ఉంది. ఇతర గల్ఫ్ దేశాల్లో రెసిడెన్సీని కొనసాగించడానికి నిర్దిష్ట సమయంలో దేశంలో ఉండాల్సిన అవసరం ఉంటుంది. బహ్రెయిన్ గోల్డెన్ రెసిడెన్సీ వీసాదారులకు ఈ ఇబ్బంది లేదు. వీసా హోల్డర్లు విదేశాల్లో ఎంత కాలం ఉన్నా రెసిడెన్సీ స్థితిని కోల్పోకుండా ఉండేలా చేస్తుంది. ఈ సౌలభ్యం గ్లోబల్ ప్రొఫెషనల్స్‌కు బహ్రెయిన్‌ను ఒక స్థిరమైన ఎంపికగా చేస్తుంది. బహ్రెయిన్ గోల్డెన్ రెసిడెన్సీ వీసాకు అర్హత సాధించడం సులభం మరియు సరళమైనది. ఇన్వెస్టర్లు, ప్రొఫెషనల్స్ లేదా రిటైర్ అయిన వాళ్లు ఈ వీసాకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్థిక స్థిరత్వం, ఆరోగ్య బీమా మరియు నేర చరిత్ర లేని నేపథ్యం వంటివి అర్హతలుగా ఉంటాయి. దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్ ద్వారా లేదా బహ్రెయిన్ ఇమ్మిగ్రేషన్ అథారిటీ ద్వారా జరుగుతుంది, ఇందులో ఆర్థిక పత్రాలు, గుర్తింపు పత్రాలు సమర్పించాలి. ఈ ప్రక్రియ యూఏఈ లేదా సౌదీ అరేబియా కంటే సరళమైనది మరియు వేగవంతమైనది. బహ్రెయిన్ యొక్క ఆర్థిక వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా, విజన్ 2030 కింద ఈ వీసా ప్రవేశపెట్టారు. యూఏఈ యొక్క అధిక ఖర్చులు లేదా సౌదీ అరేబియా యొక్క కఠిన సామాజిక నిబంధనలు అడ్డంకిగా ఉన్నవారికి, బహ్రెయిన్ స్వాగతం చెపుతోంది. భారతీయులకు ఈ వీసా ఒక అందివచ్చిన అవకాశం. ఇది గల్ఫ్‌లో స్థిరమైన, సౌకర్యవంతమైన జీవనాన్ని వాగ్దానం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## ఆ స్విచ్‌లతో జాగ్రత్త.. పైలట్లకు ఎతిహాద్ ఎయిర్‌వేస్ అలర్ట్



**అబుదబి, జూలై 14:** అహ్మదాబాద్‌లో ఎయిరిండియాకు చెందిన ఎఐ-171 విమానం కూలిన ఘటనలో ఇంధన స్విచ్‌ల వైఫల్యం వల్ల ఇంజిన్లకు ఇంధనం సరఫరా నిలిచిపోయిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిన విషయం తెలిసిందే. దీంతో బోయింగ్ విమానాల్లో ఇంధన సరఫరా స్విచ్‌లపై చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఎతిహాద్ ఎయిర్‌వేస్ తమ పైలట్లకు పలు సూచనలు జారీ చేసింది. బోయింగ్ 787 విమానాల్లో ఇంధన స్విచ్‌ల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని ఎతిహాద్ ఎయిర్‌వేస్ తమ పైలట్లకు సూచించినట్లు పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. ఎయిర్‌లైన్స్ చెందిన అన్ని విమానాల్లో స్విచ్‌లు పనిచేస్తున్న విధానంపై కూడా విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదిక వెలువడిన తర్వాత ఎతిహాద్‌దక్షిణ కొరియాకు చెందిన విమానయాన సంస్థలు కూడా తమ పైలట్లకు ఇదేవిధమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) సంస్థ 2018లోనే బోయింగ్ 737 జెట్‌లలోని ఇంధన స్విచ్‌ల వినియోగంపై హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. పలు బోయింగ్ 737 విమానాల్లో లాకింగ్ ఫీచర్‌తో ఉన్న ఇంధన నియంత్రణ స్విచ్‌లు పనిచేయట్లేదని పేర్కొంది. అయితే దీని దర్యాప్తుపై 'ఎయిర్ వర్తీనెస్ బులెటిన్' నుంచి ఆదేశాలు రాకపోవడంతో దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇటీవల ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానంలో కూడా అదే స్విచ్ డిజైన్లు ఉన్నట్లు సమాచారం.

## ఖైదీ కడుపులోంచి సెల్‌ఫోన్ బయటకు తీసిన వైద్యులు



**బెంగళూరు,జూలై 14:** కర్ణాటకలో ఓ ఖైదీ కడుపు నుంచి సెల్‌ఫోన్ బయటపడింది. కడుపునొప్పి అంటూ ఫిర్యాదు చేసిన బాధితుడిని జైలు అధికారులు ఆస్పత్రికి తరలించగా అతడి కడుపులో సెల్‌ఫోన్ కనిపించింది. వైద్యులు శస్త్రచికిత్స చేసి సెల్‌ఫోన్ బయటికి తీశారు. భారత న్యాయ సంహితలోని పలు సెక్షన్ల ప్రకారం ఖైదీపై పోలీసు కేసు నమోదు చేశారు. కర్ణాటకకు చెందిన దౌలత్‌ఖాన్ గంజాయి అక్రమ రవాణా కేసులో దోషిగా తేలటంతో పదేళ్ల శిక్ష పడింది. అతను శివమొగ్గ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. గతనెల23న కడుపునొప్పి వస్తోందని అధికారులకు ఫిర్యాదు చేశాడు. దౌలత్‌ఖాన్‌ను జైలు వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లారు. అతడిని ఏం తిన్నావని అడగగా, రాయిని మింగినట్లు చెప్పాడు. ఆ తర్వాత తీవ్రమైన కడుపు నొప్పి రావడంతో 24న శివమొగ్గలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎక్స్‌రే నిర్వహించిన వైద్యులు ఖైదీ కడుపులో సెల్‌ఫోన్ ఉన్నట్లు గుర్తించారు. సెల్‌ఫోన్ బయటికి తీయాలంటే శస్త్రచికిత్స చేయాలన్నారు. ఏదో అనుకుంటే మరేదో అయిందనుకున్న ఖైదీ దౌలత్ ఖాన్ చేసేది లేక శస్త్రచికిత్సకు అంగీకరించాడు. శస్త్రచికిత్స చేసి ఖైదీ కడుపు నుంచి కీప్యాడ్ ఫోన్‌ను బయటికితీశారు. ఈ నెల 8న జైలు అధికారులకు సీల్డ్ కవర్‌లో దాన్ని అప్పగించారు. అదే రోజున ఖైదీని కూడా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. సిబ్బంది సహకారంతో జైల్లో సెల్‌ఫోన్ వాడిన ఖైదీ అధికారుల సోదాల సమయంలో ఆ విషయం బయటపడకుండా మింగినట్లు తెలుస్తోంది. ఆ విషయం చెప్పకుండా కడుపు నొప్పి అంటూ దృష్టి మరలించేందుకు ప్రయత్నం చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. భారత న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల కింద సదరు ఖైదీపై కేసు నమోదు చేశారు. నిషేధిత వస్తువుల జాబితాలో ఉన్న సెల్‌ఫోన్ కట్టుదిట్టమైన భద్రత ఉండే జైల్లోకి ఎలావచ్చిందనే అంశాన్నితేల్చనున్నట్లు చెప్పారు. జైలుసిబ్బందే ఖైదీకి సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి.ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తు న్నట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మిథున్ కుమార్ తెలిపారు.

## 'నేరాల రాజధాని'గా బీహార్: రాహుల్

**పాట్నా, జులై 14:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలు విమర్శలకు పదునుపెడుతున్నాయి. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న వరుస హత్య ఘటనలపై కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్రంగా స్పందించారు. 'నేరాల రాజధానిగా బీహార్' మారిందని విమర్శించారు. నిరుద్యోగ యువత హత్యలు చేస్తూగూండాలుగా మారుతుంటే సిఎం నితీశ్ కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకు తాపత్రయపడుతున్నారని ఆరోపించారు. ఈసారి ఓటు అనే ఆయుధాన్ని ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాకుండా బీహార్‌ను కాపాడేందుకువినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టపగలు ఓ లాయర్‌ని, అంతకుముందు ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా, బిజెపి నేత సురేంద్రకేవాట్‌లు హత్యకు గురయ్యారు. ఈ క్రమంలోనే ప్రభుత్వఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, వచ్చే అయిదేళ్లలో కోటిమందికి ఉద్యోగాలు కల్పిస్తామని రాహుల్ కీలక ప్రకటన చేశారు.

## శవమై తేలిన అదృశ్యమైన ఢిల్లీ విద్యార్థిని



**న్యూఢిల్లీ, జూలై 14:** ఆరు రోజులుగా అదృశ్యమైన ఓ విద్యార్థిని యమునా నదిలో శవమై తేలింది. ఈ ఘటన దేశ రాజధాని ఢిల్లీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురకు చెందిన 19 ఏళ్ల స్నేహ దేబ్‌నాథ్ తన ఫ్యామిలీతో కలిసి ఢిల్లీలోని పర్యవరణ్ కాంప్లెక్స్ ప్రాంతంలో నివాసం ఉంటోంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆత్మ రామ సనాతన్ ధర్మ కళాశాలలో బీఏ మ్యాథమెటిక్స్ చదువుతోంది. అయితే, స్నేహ జులై 7వ తేదీ ఉదయం నుంచి కనిపించకుండా పోయింది. స్నేహితురాలు పిటునియాను కలిసేందుకు సరాయ్ రోహిల్లా రైల్వే స్టేషన్‌కు వెళ్తున్నానని చెప్పి ఈనెల 7న ఉదయం 5:15 గంటలకు స్నేహ ఇంటి నుంచి క్యాబ్‌లో బయల్దేరింది. 8:45 గంటల సమయంలో కుటుంబ సభ్యులు స్నేహను సంప్రదించగా ఫోన్ స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో వారు స్నేహ స్నేహితురాలు పిటునియాకు ఫోన్ చేయగా తన వద్దకు రాలేదని చెప్పింది. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులను సంప్రదించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్నేహ కోసం తీవ్రంగా గాలించారు. ఈ క్రమంలో స్నేహ సిగ్నేచర్ బ్రిడ్జి వద్ద కనిపించినట్లు స్థానికులు తెలిపారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం పోలీసులు ఎన్డీఆర్ఎఫ్ సాయంతో యమునా నదిలో విద్యార్థిని కోసం గాలించారు. ఈ క్రమంలో అదృశ్యమైన ఆరు రోజుల తర్వాత ఆదివారం సాయంత్రం సిగ్నేచర్ బ్రిడ్జికి పది కిలోమీటర్ల దూరంలోని గీతా కాలనీ ఫ్లైఓవర్ సమీపంలో స్నేహ మృతదేహాన్ని గుర్తించారు. స్నేహ కొంత కాలంగా మానసిక ఒత్తిడిలో ఉన్నట్టు ఆమె స్నేహితులు తెలిపారు.

## ఉరుములు మెరుపుల వర్షాలకు 12మంది మృతి

### మరో ఏడుగురికి తీవ్రగాయాలు



**రాంచి,జూలై 14:** జార్ఖండ్‌లోని వివిధ జిల్లాల్లో ఉరుములు మెరుపులతోకురిసిన భారీ వర్షాలకుగాను 12 మంది చనిపోయారు. మరో ఏడుగురికి తీవరవస్థాయిలో గాయాలు కావడంతో వారిని ఆసుపత్రులకు తరలించారు. తమ పొలాల్లో పనిచేస్తున్నపుడే పిడుగులు పడిన శబ్దాలు భారీ వర్షాలకు ఎక్కువమంది చనిపోయారని ప్రభుత్వం ప్రకటించింది. గిరిధ్, డుంకా,జిల్లాల భారీస్థాయిలో దెబ్బతిన్నాయి. ఈ రెండుజిల్లాల్లోను ముగ్గురుచొప్పున చనిపోయార. చారాలో గీతాదేవి, అనితాదేవిలు పిడుగులుపడి చనిపోయారు. సవితాదేవి తీవ్రస్థాయిలో కాలినగాయాల పాలయ్యారు. గిరిధ్‌లో 18 ఏళ్ల దస్తగిర్ ఆలమ్ 50ఏళ్ల ఘూరియాదవ్‌లు చనిపోగా అశోక్‌మెహతో, ఆయన భార్య ప్రమీలాదేవిలకు తీవ్రగాయాలయ్యాయి. ఇక పశ్చిమ సింగ్‌భమ్‌జిల్లాలో భరిదా నరగామంలో కూడా 14 ఏళ్ల విద్యార్థి చనిపోయారు. గతజూన్ ఒకటవ తేదీనుంచి జార్ఖండ్‌లో 510 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. సగటు సాధారణ వర్షపాతంకంటే 61శాతం అదనపు వర్షపాతం నమోదయింది. అధిక వర్షాలు జనజీవనానికి తీవ్ర ఆటంకం కలిగించారు. వ్యవసాయ పనులకు విఘాతం కలిగింది. వరిసాగు తీవ్రంగా దెబ్బతిన్నది. 25శాతం నాట్లు వరదలకారణంగా కొట్టుకొనిపోయాయి. తుపాను తరహాలోనే భారీ స్థాయిలో వర్షాలు కురుస్తాయని, బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం ఉందని వెల్లడించారు. పశ్చిమ సింగ్భుమ్, సిండేగా, కుంటి, గుమ్లా జిల్లాల్లో ఇప్పటికే ఆరెంజ్ హెచ్చరికలు జారీచేసారు.రాంచి, లోహార్‌డాగా, గిరిధ్, దేవ్ ఘర్, ధన్‌బాద్,జంతారా, సరాయికేలా, తూర్పు సింగ్‌భుంజిల్లాల్లోకూడా ఎల్లో అలర్ట్ జారీ చేసారు.

## నెలరోజులుగా కేరళలోనే బ్రిటన్ ఫైటర్‌జెట్!

**తిరువనంతపురం, జూలై 14:** బ్రిటన్ నౌకాదళానికి చెందిన సూపర్ ఫైటర్‌జెట్ ఎఫ్-35 ఇంకా కేరళలోనే ఉంది. ఈ విమానం హైడ్రాలిక్ వ్యవస్థ విఫలం కావడంతో గతనెల 14వ తేదీ తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో ఎమర్జెన్సీ లాండింగ్ అయింది. గతవారం తిరువనంతపురం వచ్చిన 24 మంది సభ్యుల బ్రిటిష్ నిపుణుల బృందం ఈ ఫైటర్‌జెట్ రిపేర్లకు కసరత్తులు చేస్తోంది. 14మంది సాంకేతికనిపుణులు, మరో పదిమంది క్రూ సిబ్బంది ఉన్నారు. నెలరోజుల్లో అనేకసార్లు హైడ్రాలిక్‌సమస్య పరిష్కారానికి యత్నించినా అన్నీ విఫలం అయ్యాయి. ప్రస్తుతం ఈ విమానం సమీపంలో బ్రిటన్‌భద్రతా సిబ్బందినే ఉంచారు. భారత సిబ్బంది దూరంగా గస్తీకాస్తున్నారు. సాంకేతిక సిబ్బంది ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయితే కొన్నిభాగాలు విడదీసి భారీ విమానం అయిన సి-17గ్లోబ్‌మాస్టర్‌లోకి ఎక్కించి బ్రిటన్‌కు తరలించాల్సి ఉంటుంది. ఇది కేవలం లఖీద్‌మార్టిన్ ఇంజనీర్లకే సాధ్యం అని నిపుణులు చెపుతున్నారు.

## ఈశాన్యభారత్‌లో ఉల్ఫా వేర్పాటువాదులపై భారత్ మెరుపుదాడులు

**న్యూఢిల్లీ, గువాహటి, జూలై 13:** ఈశాన్య ప్రాంతంలోని వేర్పాటువాద గ్రూపులపై భారత సైన్యం సర్జికల్ దాడులకు దిగింది. మయన్మార్ లోని తమ శిబిరాలపై భారత సైన్యం డ్రోన్, క్షిపణిదాడులు చేసినట్టు నిషేధిత ఉల్ఫాఐ (యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోంఇండిపెండెంట్)ప్రకటించింది. ఈ దాడుల్లో ముగ్గురు సీనియర్ నాయకులను కోల్పోయామని, దాదాపు 19మంది గాయపడ్డారని వెల్లడించింది. మయన్మార్ సైన్యం సహకారంతో ఉల్ఫా, ఎన్ఎస్‌సీఎన్‌కే (నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగా లాండ్‌ఖప్లాంగ్) స్థావరాలపై ఆదివారం తెల్లవారుజామున భారత సైన్యం డ్రోన్ దాడులు చేసినట్టు సమాచారం. భారత సరిహద్దులోని మయన్మార్‌లో నాగా స్వయం పాలిత ప్రాంతమైన హోయత్ బస్తీలోని ఉల్ఫా తూర్పు కమాండ్ ప్రధాన కార్యాలయం, వక్తం బస్తీలోని 779 శిబిరంతోపాటు మరో రెండు శిబిరాలు లక్ష్యంగా రెండు గంటలకుపైగా దాడులు జరిగాయి. ఈ దాడులకు 300కుపైగా డ్రోన్లను వినియోగించినట్టు తెలిసింది. ఈ దాడుల్లో ఉల్ఫా అగ్ర కమాండర్ నయన్ మేధి అలియాస్ నయన్ అసోం మరణించినట్టు ఉల్ఫా తెలిపింది. కాగా, మయన్మార్‌లోని నిషేధిత ఉల్ఫాఐ శిబిరాలపై డ్రోన్‌దాడులు చేయలేదనిభారత సైన్యం ఆదివారం స్పష్టంచేసింది. ఉల్ఫాఐ చేసిన ప్రకటనను భారత సైన్యం ఓ ప్రకటనలో ఖండించింది.

## భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్ష్యాలుగా పరిగణించొచ్చు

### విడాకుల కేసులో స్పష్టం చేసిన సుప్రీంకోర్టు!



**న్యూఢిల్లీ, జులై14:** భార్యాభర్తల విడాకుల కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి కేసుల్లో భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్ష్యాలుగా పరిగణించవచ్చని వెల్లడించింది. వారి మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని ఆ రికార్డింగ్స్ స్పష్టం చేస్తాయని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై పంజాబ్, హర్యానా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును కోర్టు పక్కనపెట్టింది. పంజాబ్‌లోని బఠిండాకు చెందిన ఓ వ్యక్తి తన భార్య నుంచి విడాకులు కోరుతూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. తన పట్ల భార్య క్రూరంగా ప్రవర్తిస్తోందని ఆరోపించిన ఆయన అందుకు సాక్ష్యంగా వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణల రికార్డులను సమర్పించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఫ్యామిలీ కోర్టు విడాకుల కేసు విచారణను ప్రారంభించింది. అయితే దీన్ని సవాల్ చేస్తూ ఆమె పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించారు. తన సమ్మతి లేకుండా తనకు తెలియకుండా ఆ సంభాషణలను రికార్డ్ చేశారని వాటిని సాక్ష్యంగా పరిగణిస్తే తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లేనని వాదించారు. ఆమె అభ్యర్థనను అంగీకరించిన హైకోర్టు ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టింది. దీంతో ఆ భర్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ బి.వి.నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి కీలక వ్యాఖ్యలు చేసింది. భార్యాభర్తల మధ్య సంభాషణకు సంబంధించిన సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్ష్యాలుగా పరిగణిస్తే వైవాహిక బంధాలు ప్రమాదంలో పడతాయని, భాగస్వాములపై నిఘా పెట్టడాన్ని ప్రోత్సహించినట్లు అవుతుందని కొందరు వాదిస్తున్నారు. కానీ ఆ వాదన సమర్థనీయమైన దని మేం భావించడం లేదు. ఒకరిపై ఒకరు నిఘా పెట్టే పరిస్థితికి వచ్చారంటే వారి మధ్య వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందో అర్థం చేసుకోవచ్చు. పరస్పరం విశ్వాసం లేదని స్పష్టమవుతోంది. అందుకే ఆ రికార్డింగ్స్‌ను సాక్ష్యాలుగా పరిగణించుకోవచ్చు అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసిన అత్యున్నత న్యాయస్థానం ఈ విడాకుల కేసులో ట్రయల్ కోర్టు తమ విచారణ కొనసాగించవచ్చని తెలిపింది.

# సంక్షిప్తంగా

## నేషనల్ హెరాల్డ్ కేసులో తీర్పు రిజర్వు



**న్యూఢిల్లీ, జూలై 14:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ తదితరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాసిక్యూషన్ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌస్‌అవెన్యూ కోర్టు రిజర్వ్ చేసింది. ఈ నెల 29న దీనిపై తీర్పు వెలువరించనుంది. మనీలాండరింగ్‌కు ఇదొక 'క్లాసికల్ ఎగ్జాంపుల్' అంటూ ఇడి ఇంతకుముందు పేర్కొంది. కాంగ్రెస్ అగ్రనేతలు రూ. 2,000 కోట్ల మేరకు నేరపూరిత కుట్ర, ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించింది. యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఈ వివాదానికి కీలకంగా ఉంది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి సంయుక్తంగా 76 శాతం వాటా ఉంది. నేషనల్ హెరాల్డ్ వార్తా పత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులను అక్రమంగా యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాడుకుందని ఇడి ప్రధాన ఆరోపణగా ఉంది.

## విజయ్ బేసిక్ రాజకీయాలు తెలుసుకోవాలి



**చెన్నై,జూలై 14:** తమిళనాడు లో అజిత్ కుమార్ అనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు పోలీస్ కస్టడీలో మరణించిన ఘటన ఆ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. అధికార డీఎంకే (డిఎంకె) బాధ్యతారహిత్యంవల్లే కస్టోడియల్ డెత్స్ జరుగుతున్నాయని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటంతో ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. అజిత్ కుమార్ కస్టోడియల్ డెత్‌ను నిరసిస్తూ టీవీకే పార్టీ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టింది. టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. టీవీకే శ్రేణులు భారీ సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా విజయ్ అధికార డీఎంకేపై విమర్శలు గుప్పించారు. అజిత్‌కుమార్ కుటుంబానికి ముఖ్యమంత్రి స్టాలిన్ సారీచెప్పడంపై స్పందించారు. సారీ చెబితే సరిపోదని, బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్ చేశారు.

## స్వామినాధన్ స్మారక రూ.100ల నాణెం



**న్యూఢిల్లీ, జూలై 13:** ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న ప్రొఫెసర్ ఎం.ఎస్ స్వామినాథన్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ. 100 విలువ గల నాణెం విడుదల చేస్తూ కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. స్వామినాథన్‌ను భారతదేశ హరిత విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. అధిక దిగుబడినిచ్చే వంగడాలను ప్రవేశ పెట్టడంలో ఆయన చేసిన కృషి కారణంగా దేశం ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించగలిగింది. ఈ ప్రత్యేక నాణెం 44 మిల్లీమీటర్ల చుట్టుకొలతతో, 35 గ్రాముల బరువుతో ఉంటుంది. ఇది 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5 శాతం జింక్ మిశ్రమాలతో తయారయింది.

## చికెన్ ముక్క కోసం స్నేహితుని విందులో హత్య



**బెళగావి, జూలై 14:** పెళ్లి విందులో చికెన్ ముక్క కోసం స్నేహితుల మధ్య జరిగిన చిన్నపాటి గొడవ.. చివరకు హత్యకు దారితీసింది. విస్మయానికి గురిచేసే ఈ ఘటన కర్ణాటకలోని బెళగావిలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెళగావి జిల్లా యరగట్టి తాలూకాకు చెందిన అభిషేక్ కొప్పాడ్ అనే యువకుడికి కొద్ది రోజుల కిందట వివాహం జరిగింది. ఈ క్రమంలో అభిషేక్ తన ఫామ్‌లో స్నేహితులకు విందు ఏర్పాటు చేశాడు. ఈ విందుకు అతడి స్నేహితుడు వినోద్ హాజరయ్యాడు. విట్టల్ అనే వ్యక్తి వడ్డిస్తుండగా.. తనకు చికెన్ తక్కువైందని 'ఇంకొక ముక్క వేయమని' వినోద్ అడిగాడు. దీంతో విట్టల్, తోటి అతిథుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వివాదం చినికిచినికి గాలివానై పెద్ద గొడవకు దారితీసింది. ఘర్షణ పెరగడంతో చివరకు కోపంతో ఊగిపోయిన విట్టల్, పక్కనే ఉన్న ఉల్లిపాయలు కోసే కత్తి తీసుకుని వినోద్‌పై దాడి చేసి, విచక్షణా రహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన వినోద్ రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

15-7Pg6exHMNWJQE.qxd:15-7Pg6exHMNWJQE.qxd 01/01/01 8:54 AM Page 1



# కులగణనతోనే సామాజిక న్యాయం సాధ్యం

## - బిసిలపై దాడులను ఖండించిన డా ఎన్ మారేష్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డా మారేష్

**విజయవాడ, జూలై 14, ప్రభాతవార్త :** దేశంలో కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తమ విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధిసూచీలో ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాల్లో మన దేశ స్థానాన్ని మెరుగుపరుచుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా ఎన్ మారేష్ అన్నారు. 90ఏండ్ల తరువాత జరుగుతున్న ఈ కులగణన ద్వారా వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయం అందించడం సాధ్యవడుతుందన్నారు. కులగణన చేయడానికి నిర్ణయం తీసుకున్న ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌నుండి డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్‌ను ఏపికి తరలించాలన్నారు. కులగణన కోసం పలు మార్గదర్శకాలను ఆయన వెల్లడించారు. జనగణంలో కులగణన అంతర్భాగంగా వుండాలని, ప్రత్యేక ఫారం వుండకూడదని, సెన్సెస్ డిపార్ట్‌మెంట్లో శిక్షణ పొందిన వారిచే లెక్కింపు చేయాలని, ప్రతి కులానికి ఒక కోడ్ కేటాయించాలని, కేంద్ర, రాష్ట్రాల మధ్య తేడాలు రాకుండా బిసి లేదా ఓబిసి కాలం కొత్తగా ఏర్పాటు చేయాలన్నారు. బిసిలకు నియోజకవర్గా పునర్విభజనలో బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన పారదర్శకంగా జరగాలన్నారు. ఏపి బిసి సంఘం ఆధ్వర్యంలో విశాఖ, విజయవాడ, తిరుపతిల్లో సభలు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. 2029 ఎన్నికలకంటే ముందే చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా బిల్లులో బిసిలకు ప్రత్యేక కోటా ఇవ్వాలన్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో బిసిలపై దాడులను ఖండించారు. భవిష్యత్తులో దాడులు జరిగితే తీవ్ర చర్యలుంటాయన్నారు. కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, యార్లగడ్డ సందీప్, వీరబాబు, ఎల్లబాబు, సుబ్బారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మాత సన్నిధిలో చాగంటి కోటేశ్వరరావు దంపతులు



**ఇంద్రకీలాద్రి, జూలై 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో తీసుకోవాల్సిన ఫైర్‌సేఫ్టీ జాగ్రత్తలకు సంబంధించిన నివేదికను ఏపి ఫైర్‌సేఫ్టీ అధికారులకు సోమవారం ఇఓ వికె శీనా నాయక్‌కు అందించారు. జూలై 11న అగ్నిమాపక అధికారుల బృందం దుర్గమ్మవారి ఆలయాన్ని పూర్తిగా పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రతలను నివేదిక రూపొందించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతు భక్తుల భద్రత ప్రధాన ధ్యేయంగా చర్యలు తీసుకుంటామన్నారు. - దుర్గమ్మవారి సేవలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులు: దుర్గమ్మవారిని ప్రభుత్వ సలహాదారులు, ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులు సోమవారం దర్శించుకున్నారు వారికి ఇఓ ఆలయ మార్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశ్వీరచనాలు పలికారు. - వేదోక్తంగా గణపతి హోమం: దుర్గమ్మవారి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా గణేశ హోమం నిర్వహించారు. ఆలయంలో వేంచేసియున్న గణేశునికి సిద్ధి, బుద్ధి అమ్మవార్లకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్ పాల్గొన్నారు. - భక్తుల విరాళాలు: దుర్గమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి రు.1,20,000లను విరాళంగా సోమవారం నవీన్ కుమార్ ఘట్టమనేని తమ తల్లిదండ్రులు రాజగోపాల్, రుసూద్ర పేరిట ఇఓకు అందించారు. విజయవాడకు చెందిన కరిపినేని నాగేశ్వరరావు తమ తండ్రి జ్ఞాపకార్థం రు.1,11,116ల విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి ఇఓకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# కార్యకర్తలకు పెద్దపీట వేస్తాం : పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## - కూటమి హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లండి - యేడాదికే టిడిపిపై వ్యతిరేకత



**రొంపిచర్ల, జూలై 14, ప్రభాతవార్త :** గ్రామాల్లో వైఎస్ఆర్సీపీని బలోపేతం చేసిన కార్యకర్తలకు రాబోవు రోజులలో పెద్దపీట వేస్తామని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన సోమవారం రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు సమీపంలోని వీఎంఆర్ కళ్యాణ మండపంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్నారని ఆరోపించారు. కనీ విని ఎరుగని రీతిలో ఏడాదికే తెలుగుదేశం పార్టీ మీద వ్యతిరేకత వచ్చింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరం దాటిన ప్రజలు చేసేది ఏమీ లేదన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చంద్రబాబు రైతుల సమస్యలు కనబడడం లేదన్నారు. ఎప్పుడు అధికారం ఉన్న రైతులను విస్మరించడం చంద్రబాబు నైజం అన్నారు. రాష్ట్రంలో 40 శాతం ఓట్లు సాధించి 11 స్థానాలు గెలిచాం. మనం ఎలా ఓడిపోయామని కారణాలు అవసరం లేదని అన్నారు. ఈవీఎంల, కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీల, మూడు పార్టీలు కలసి పోటీ చేయడం వలన ఓడిపోయామా కారణాలు అవసరం లేదన్నారు. 40 శాతం వున్న ఓట్లను 60 శాతంకు పెంచుకోవాలని అన్నారు. తల్లికి వందనం పథకంలో విద్యార్థులకు రూ.13.200 కోట్లు నిధులు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రూ 3,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసి విద్యార్థులకు మోసం చేశారని ఆరోపించారు. ఉచిత బస్సు వలన మహిళలకు ఎలాంటి ఉపయోగం ఉండబోదని అన్నారు. బాబు షిరిడి మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయిలో నిర్వహించడం జరిగిందన్నారు. తాను ఎప్పుడు అధికారంలో ఉన్న ప్రజా సేవ చేసాం తప్ప దాడులు, దౌర్జన్యాలు, డబ్బులు వసూలు చేయడం చేయలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో పుంగనూరు నియోజకవర్గంలో త్రాగునీటి ట్యాంకులు మంజూరు అయితే వాటి నిర్మాణాలకు ఎవరికి ముందు రాకపోతే తానే ముందుకు వచ్చిన నష్టాల్లో ఉన్న త్రాగునీటి ట్యాంకు పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రతి ఇంటికి త్రాగునీటి అందించడమే తన ధ్యేయమన్నారు. గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు రాబోవు రోజుల్లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. టీడీపీ నాయకులు వైసీపీ కార్యకర్తలుపై చేస్తున్న దాడులకు ప్రతి దాడులు తప్పవన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. వారణాసివారిపల్లి చెందిన టీడీపీ నాయకులు పి.నాగరాజ, ఎం.మహేష్, వైఎస్ఆర్సీపీలోకి ఎమ్మెల్యే సమక్షంలో చేరారు.



# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్ డిఎస్పీ పార్థసారథి

## - 5తులాల బంగారం.. కిలో వెండి స్వాధీనం !

**కుప్పం, జూలై 14 ప్రభాతవార్త** ఆంధ్ర, తమిళనాడు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడే అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసినట్లు కుప్పం డిఎస్పీ పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూరు జిల్లాలోని కరంబూరు గ్రామానికి చెందిన శక్తివేలు (36) డ్రైవర్‌గా పనిచేస్తాడన్నారు. ఇతను తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి ఒంటరిగానే చోరీలకు పాల ్పడేవాడన్నారు. ఇతనిపై ఆంధ్ర, తమిళనాడులో సైతం కేసులు నమోదయ్యాయన్నారు. గత నెల 28వతేది రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు నరేష్, శ్రీనివాసులు తమిళనాడుకు వెళ్లి శక్తివేలు గురించి ఆరా తీసి అతన్ని అదుపులో తీసుకుని విచారించగా అతని చోరీల వ్యవహారం వెలుగుచూసిందన్నారు. నిందితుడి నుంచి 5తులాల బంగారం, కిలో వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈకేసును ఛేదించిన నేపథ్యంలో పోలీసు సిబ్బందికి క్యాష్ రివార్డులు అందజేశారు. కార్యక్రమంలో రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, గుడుపల్లె ఎస్సై శ్రీనివాసులు, రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

# గంజాయి కేంద్రంగా పేరొందిన ఏజెన్సీ ప్రాంతం అరకు కాఫీ బ్రాండ్ ఇమేజ్‌గా మారింది

## - హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ,జూలై14,ప్రభాతవార్తప్రతినిధి:** గంజాయి కేంద్రంగా పేరొందిన ఏజెన్సీ ప్రాంతంపై ఆ అపవాదు పోగొట్టి అరకు బ్రాండ్ ఇమేజ్ తిరిగి తీసుకొచ్చామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గంజాయిపై డేగ కన్ను ఉండాలనే లక్ష్యంతో ఈగల్ పేరు గంజాయ్ నిర్మూలన బృందానికి సీఎం చంద్రబాబు సూచించారని వివరించారు. ఈగల్ టీమ్ సభ్యులు సమర్థంగా పని చేస్తున్నారన్నారు. ప్రత్యేకంగా టీమ్‌లు ఏర్పాటు చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. అరకు, పాడేరు అంటే గంజా పండిస్తారనే స్థాయి నుంచి అరకు అంటే కాఫీకి ప్రపంచస్థాయి బ్రాండ్ అనే విధంగా చేశామన్నారు.. గంజాయిపై యుద్ధంలో భాగంగా ఏడాదిలో చేపట్టిన చర్యల వల్ల ఎన్నో మార్పులు తీసుకొచ్చాం. గత ప్రభుత్వ హాయాంలో గంజాయి సాగు ఓ కుటీర పరిశ్రమ ద్వారా ప్రోత్సహించారని ఆరోపించారు. స్కూల్ పిల్లల బ్యాగుల్లోకి కూడా గంజాయ్ వెళ్లిన సంఘటనలు గత ప్రభుత్వంలో చూశామన్నారు. రాష్ట్రం నుండి గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండే ఒక యజ్ఞాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో బాగంగా విద్య, వైద్య, ఎక్సైజ్, గిరిజన సంక్షేమం మరియు హోం శాఖల మంత్రులతో ప్రభుత్వం ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ నేతృత్వంలోఅమరావతి హెడ్ క్వార్టర్ తో పాటు రాజమహేంద్రవరం మరియు విశాఖపట్నం కేంద్రాలుగా ఈగల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా 26 జిల్లాల్లో ఈగల్ సెల్స్ ను ఏర్పాటు చేసి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని ప్రముఖ కేంద్రాల్లో చెక్ పోస్టులు, సిసి కెమెరాలు పెట్టి గంజాయి సాగును, రవాణాను నియత్రించడం జరిగిందన్నారు. గత ఏడాది కాలంలో దాదాపు 831 కేసులను బుక్ చేసి 2,114 మందిని అరెస్టు చేయడమే కాకుండా 23,770 కేజీల గంజాయిని, 27 లీటర్ల హాషిష్ ఆయిల్ ను సీజ్ చేయడం జరిగిందన్నారు.

# విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి చర్యలు తీసుకుంటాం : కలెక్టర్ వినోద్ కుమార్



**వి, అనంతపురం, జులై 14 :(ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద రూ.3.83 కోట్ల నిధులు విడుదల కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకంపై ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద 3.83 కోట్ల రూపాయల డబ్బులు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ అకౌంట్ లో జమ కావడం జరిగిందన్నారు. వేతనాలు లేకపోవడం వల్ల ఏప్రిల్ 6వ తేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగిందన్నారు. కార్మికుల జీతాలు పిఎఫ్ చెల్లింపు కోసం ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం ద్వారా డబ్బులు విడుదలకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రోజు ఎస్ఆర్ ఇన్ ఫ్రా కాంట్రాక్టర్ శివారెడ్డి అకౌంట్లోకి సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా డబ్బులు ప్రభుత్వం నుంచి చెల్లింపు చేయడం జరిగిందని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ కింద పని చేసే కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. అలాగే కళ్యాణదుర్గం, రాయదుర్గం బ్రాంచ్ లకు సంబంధించి మార్చి వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని, 2023 24 సంబంధించి ఎస్ఆర్ ఇన్ ఫ్రా వారు కార్మికులకు 16 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాలని, ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పీఎఫ్ బకాయిలు చెల్లించేందుకు వీలు కలుగుతుందని అధికారులు తెలిపారు.ప్రభుత్వం నుంచి డబ్బులు రావడంతో కార్మికులు వెంటనే మంగళవారం నుంచి విధుల్లోకి రావాలని, కార్మికులు విధుల్లోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొంతమంది కార్మికుల విధుల్లోకి వచ్చారని, మరికొంతమంది విధుల్లోకి రాలేదని, కార్మికులు విధుల్లోకి రాకపోతే ఎస్మా చట్టం ప్రయోగించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఏడాది జూన్ నుంచి ఇప్పటి వరకు శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం కింద ముగ్గురు కాంట్రాక్టర్లకు 16 కోట్ల రూపాయల డబ్బులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యు.ఎస్ డిఈ శిరీష, కార్యాలయం ఎస్ఈ పిఏ రామారావు పాల్గొన్నారు...

### మంత్రి జూపల్లి కృష్ణారావుతో బాలీవుడ్ నటుడు గగన్‌మాలిక్ భేటీ

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృ ష్ణారావును సోమవారం బేగంపేట టూరిజం ప్లాజాలో ప్రముఖ బాలీవుడ్ నటుడు, జీ టీవీ రామాయణంలో రాముడి పాత్రధారి, బుద్ధిజం ప్రచారకులు గగన్‌మాలిక్ మర్యా దపూర్వకంగా కలిశారు. గగన్‌మాలిక్‌ను బుద్ధవనం ప్రాజెక్ట్‌స్పెషల్ ఆఫీసర్‌గా మల్లేపల్లి లక్ష్మయ్య.. మంత్రి జూపల్లికి పరిచయం చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన బుద్ధవనానికి ప్రపంచ దేశాల్లో ప్రాచుర్యం కల్పించడం, వివిధ బౌద్ధదేశాలను బుద్ధ వనానికి రప్పించడం, వారి సాంస్కృతిక కేంద్రాలను బుద్ధవనంలో ఏర్పాటు చేయ డంతో పాటు ఈ యేడాది అక్టోబర్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన బౌద్ధభిక్షువులు సుమారు 100 మందితో గుల్బర్గా మీదుగా బుద్ధవనానికి పాదయాత్రగా రావడం అంశాలను చర్చించారు.

# నేడు తాడిపత్రిలో వైసిపి కార్యకర్తల సమావేశం

**అనంతపురం, జులై 14, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించేందుకు వైసీపీ సన్నాహాలు చేస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నియోజకవర్గ స్థాయి సమావేశాలు ముగిసాయి. వైసీపీ సీనియర్ నేత , జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి , అనంతపురం పార్లమెంటు పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి , తదితర నాయకులు అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం చర్యలను, ఏడాది కాలంలో వైఫల్యాలను వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఎండ కడుతూ వస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో మిగిలిన తాడపత్రి నియోజకవర్గంలో నియోజకవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వైసిపి జిల్లా నేతలతో పాటు, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళ వారం తాడపత్రి వెళ్ళడానికి సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తాడపత్రి నియోజకవర్గ కేంద్రంలో జరిగే వైసీపీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తదితరులు వెళ్తే పోలీసులు అనుమతి ఇస్తారా? లేక హౌస్ అరెస్ట్ చేస్తారా అన్నది సస్పెన్స్ గా ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తాడపత్రి లోకి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు అనుమతించడం రాష్ట్ర హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ వివిధ కారణాలు చెబుతూ పెద్దారెడ్డి తాడపత్రి కి వెళ్లేందుకు జిల్లా ఎస్పీ అనుమతి ఇవ్వడం లేదు. గత నెలలో పోలీసులకు తెలియకుండా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడపత్రి కి వెళ్లి తన స్వగృహానికి వెళ్ళినప్పటికీ అనుమతి లేదనే కారణంతో మళ్లీ తాడపత్రి నుంచి పెద్దారెడ్డిని అనంతపురానికి తీసుకొచ్చారు.. ఈ చర్యపట్ల వైసీపీ జిల్లా నేతలు అనంతపురంలో నిరసన వ్యక్తం ఇదిలా ఉండగా వైసీపీ ప్రభుత్వంలో జేసీ కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేయడంతో పాటు అనేక కేసులతో జీడి పాలు చేశారని, జెసి వర్గీయుడు రవీంద్రారెడ్డిని జిల్లా బహిష్కరణ చేశారని తాడపత్రిలో జెసి వర్గీయులు ఆరోపిస్తున్నారు.

# విరువూరు ఇసుక రీచ్‌లో యువకుడి హత్య

## - ఆర్థిక లావాదేవీలే కారణం



మోహన్‌చంద్ (ఫైల్‌ఫోటో)

**పొదలకూరు (నెలూరు), జూలై 14, ప్రభాత వార్త :** నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం విరువూరు గ్రామం వద్ద ఉండే ఇసుక రీచులో ఓ యువకుడు మృత దేహం వెలుగు లోకి రావడంతో కేసును ఛేధించిన పోలీసులు దారుణ హత్యగా నిర్ధారించారు. ఈ ఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా.. నెల్లూరు రూరల్ మండలం యనమలవారిదిన్నె గ్రామానికి చెందిన కాయల మోహన్ చంద్ అనే యువకుడు ఒక కార్ల కంపెనీలో సేల్స్ విభాగంలో పనిచేస్తుండేవాడని విక్రయాల సమయంలో కొంత మందితో పరిచయాలు ఏర్పడి స్నేహితులుగా మారారని ఈ క్రమంలో పొదలకూరు మండలం విరువూరు, మాముదూరుకు చెందిన ఐదుగురు యువకులతో స్నేహ బంధాలు ఏర్పడ్డాయని డెమో కార్లను ఈ యువకులకు ఇచ్చి విక్రయిస్తూ వచ్చిన సొమ్మును వాటాలు చేసుకునే వారని ఇటీవల రెండు కార్లను విరువూరుకు చెందిన యువకులు మోహన్ చంద్ వద్ద తీసుకున్నారని, ఒక కారును అమ్మేసుకున్నారని, ఆ కారు విషయం మోహన్ చంద్ ఆరా తీయగా బేధాభిప్రాయాలు ఏర్పడి వాధించుకున్నారని గత నాలుగు రోజుల క్రితం ఈ స్నేహితులు ఓ కార్యక్రమానికి చంద్‌ను ఆహ్వానించడంతో వారి మాటలు నమ్మి చందు విరువూరుకు వెళ్లాడని పోలీసులు చెప్పారు.


# స్వాతంత్ర్య సమరయోధుడు ఆదినారాయణరెడ్డి సతీమణి వికె పార్వతమ్మ అంత్యక్రియలకు తరలివచ్చిన వామపక్ష అభిమానులు

**అనంతపురం, జూలై 14, (ప్రభాతవార్త బ్యూరో)** స్వాతంత్ర సమరయోధులు సిపిఐ అగ్ర నాయకులు గుత్తి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి సతీమణి వీకే పార్వతమ్మ (100 రెండునెలలు )అంత్యక్రియలు ఘనంగా జరిగాయి. సోమవారం ఉదయం ఇక్కడి హరిచంద్ర ఘాట్ లో ఆమెకు ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు.వంద సంవత్సరాల రెండు నెలలు పాటు జీవించిన వీకే పార్వతమ్మ పార్టీ శ్రేణులను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని వెన్ను తట్టి ప్రోత్సహించేవారు. వికే దంపతులకు సంతానం లేదు. సంతానం కలిగితే పార్టీకి సేవలు చేయటం కష్టమవుతుంది అన్న భావనతో వారు పిల్లలను వద్దనుకున్నారు.పార్టీ కార్యకర్తలు నాయకులనే తమ పిల్లలు గా చూశారు. ఇప్పుడు రాష్ట్ర కేంద్ర నాయకత్వంలో సిపిఐ లో ఉన్నవారు అనేకమంది పార్వతమ్మ గారి ఆశీర్వాదాలు పొందిన వారే. వీకే ఆదినారాయణ రెడ్డి గారు తన జీవితాంతం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం రాయలసీమ జిల్లాలకు సాగునీటి కోసం,కృష్ణా జలాలను రాయలసీమ జిల్లాలకు మళ్ళించాలని సుదీర్ఘ పోరాటాలు నిర్వహించారు . ముఖ్యంగా 1989 నుండి 1994 వరకు అప్పటి ప్రభుత్వం సాగించిన ప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలను వాపక్ష పార్టీలను విద్యార్థి యువజన సంఘాలను కదిలించి వీరోచిత పోరాటం సాగించారు.ఆ పోరాటంలో శ్రీమతి పార్వతమ్మ ఆయనకు వెన్నంటి నిలిచారు. కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 1997 జులై 18న మరణించారు.

# తూర్పు ఇండొనేసియా ప్రాంతంలో భూకంపం

## రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.9గా నమోదు

**జకార్తా, జూలై 14:** ఇండోనేసియాలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.9గా నమోదైంది. అయినప్పటికీ ఎలాంటి సునామీ ముప్పు లేదని పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, తూర్పు మలుకు ప్రావిన్స్‌లోని తువాలుకు పశ్చిమాన 177 కి.మీ దూరంలో 80 కిమీ లోతులో భూకంపం కేంద్రీకృతమైంది. పశ్చిమ ఇండోనేసియాలో మధ్యా హ్నం 12:49 గంటల సమయంలో భూకంపం సంభవించింది. దీని ఫలితంగా తూర్పు ఇండోనేషియాలోని అనేక చిన్న పట్టణాల్లో ప్రకంపనలు సంభవించాయని ఆ దేశ విపత్తు ఉపశమన సంస్థ (ఇండోనేషియా డిజాస్టర్ మిటిగేషన్ ఏజెన్సీ) తెలిపింది. మరోవైపు జాతీయ విపత్తు ప్రతిస్పందన బృందాలు ఇప్పటికే రంగంలోకి దిగి, సహాయక చర్యలు ప్రారంభించాయి. అనేక ఇళ్లు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బ తిన్నాయని, నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



**రింగ్ ఆఫ్ ఫైర్**

సుమారు 27 కోట్ల జనాభా కలిగిన ఇండోనేషియా పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ అనే ప్రాంతంలో ఉంది. ఇది అత్యంత క్రియాశీల భూకంప కేంద్రాల జోన్. ఇక్కడ భూమి లోని క్రస్టులో వివిధ ప్లేట్లు కలుస్తాయి. కనుక ఇవి ఒకదానికొకటి ఢీకొనేటప్పుడు లేదా దూరంగా జరిగినప్పుడు భూకంపాలు, సునామీలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇండోనేసియాలో 2004లో 9.1 తీవ్రతతో ఏర్పడిన భూకంపం వచ్చింది. దీని తరువాత హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ అనేక దేశాల్లో తీవ్ర విషాదం నింపింది. ఒక్క ఇండోనేషియాలోనే ఈ సునామీ ధాటికి దాదాపు 2.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. 2018లోనూ ఆ దేశంలోని పాలూ ప్రాంతంలో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ తరువాత వచ్చిన సునామీ కారణంగా 2,200 మందికి పైగా మృతి చెందారు. ఇక 2021లో 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం వల్ల 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇంకా వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఎస్‌పి నేత వాంగ్మూలం

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యా పింగ్ కేసులో బాధితుల వాంగ్మూలం నమోదు కొనసాగుతోంది. ఇప్పటి వరకు కాంగ్రెస్, బిజెపి నేతలు వాంగ్మూలం ఇవ్వగా సోమవారం నాడు తొలి సారిగా బిఎస్‌పి నేత ఒకరు వాంగ్మూలమిచ్చారు. గత అసెంబ్లీ ఎన్ని కల్లో సూర్యాపేట నియోజకవర్గం నుంచి బిఎస్‌పి నుంచి పోటీచేసిన వట్టే జానయ్య ఫోన్ అప్పట్లో ట్యాపింగ్‌కు గురయ్యిందని గుర్తించిన సిట్ అధికా రులు దీనిపై ఆయనకు నోటీసు ఇవ్వడంతో సోమవారం నాడు ఆయన జూబ్లీహిల్స్ ఎసిపి కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇచ్చారు. అప్పట్లో జ రిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన సంభాషణలను సిట్ అధికారులు జానయ్యకు వినిపించి నాటి ఘటనలపై వివరాలు తీసుకున్నారు. విచారణ అనంతరం జానయ్య మీడియాతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ చాలా దుర్మార్గమైన చర్యగా తెలిపారు. అప్పట్లో మంత్రి జగదీష్ రెడ్డి తన ఫోన్ ను ట్యాపింగ్ చేయించాడని ఆరోపించారు. దీనికి సంబంధించిన తన వద్ద వున్న ఆధారాలను సిట్ అధికారులకు అందించారు. ఫోన్ ట్యాపింగ్‌పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.

### ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీగా వెంకటేశ్వరబాబు

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో అడిష నల్ ఎస్పీగా వెంకటేశ్వరబాబు సోమవారం పదవీబాధ్యాతలు స్వీకరించారు. ఇదే పోస్టులో పనిచేసిన భాస్కర్ పదవీవిమరణ పొందారు. ఖాళీగా ఉన్న ఈ పోస్టులోకి మెదక్ ఇంటెలిజెన్స్‌లో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న వెంకటేష్‌బాబు ఎక్సైజ్‌శాఖలోకి వచ్చారు.

# సహజనటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన సినీ నటి సరోజాదేవి

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** ప్రముఖ సినీనటి బి.సరోజాదేవి సహజ నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేవారని ఆమె మృతి సినిమా రంగానికి ఎంతోలోటని పిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తంచేశారు. ప్రముఖ సినీనటి, పద్మభూషణ్ పుర స్కారగ్రహీత బి.సరోజాదేవి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో తన సహజనటనతో కోట్లాది ప్రేక్షకుల అభిమానం చూరగొన్నారని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. సరోజాదేవి కుటుంబసభ్యులకు, ఆమె అభిమా నులకు సర్వశక్తిమంతుడైన దేవుడు విషాదసమయంలో వారి మనోధైర్యం పెంచేందుకు తోడ్పాటు నివ్వాలని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ ప్రగాఢ సంతాప సందేశంలో పేర్కొ న్నారు. సరోజాదేవి భారత సినీరంగానికి అందించిన సేవలు చిరస్మరణీ య మని వివరించారు. ఆమె నటనకు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయని, ఆమె మృతి సినీలోకానికి తీరనిలోటని అభిప్రాయపడ్డారు.

# ఎఐసిసి బిసి సలహా సమావేశాలకు తెలంగాణ నుంచి ఏడుగురికి ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** ఎఐసిసి బిసి సలహా మండలి బెంగుళూరు సమావేశాలకు హాజరుకావడానికి తెలంగాణ నుంచి ఏడుగురు బిసి నాయకులను ఆహ్వానించారు. మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు పిసిసి అధ్యక్షడు మహేష్‌కుమార్‌గౌడ్, వి.హనుమంతరావు ఎంపి అనిల్‌యాదవ్,మాజీ ఎంపి మధుయాష్కీలకు హాజరు కాబో తున్నారు. తెలంగాణలో జరిగిన కులగణనపై వివరించడంతో పాటు, రాబోయే రోజుల్లో విద్య, ఉద్యోగంతోపాటు అధికారంలో కూడా 42శాతం బిసిలకు వాటా ఇవ్వడానికి చేస్తున్న కృషిని వివరిం చనున్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ వీటిపై మాట్లా డుతారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాయకత్వంలో 24మందితో ఎఐసిసి ఓబిసి డిపార్టుమెంట్ సలహాకమిటిని వేశారు. పొన్నం ప్రభాకర్, మహేష్ కుమార్‌గౌడ్, హనుమంత రావులకు రాష్ట్రం నుంచిచోటు లభించింది. కొండా సురేఖ, వాకిటి శ్రీహరి అనిల్‌కుమార్, మధు యాష్కీలకు ప్రత్యేక ఆహ్వాని తులుగా మిగితా వారికి అవకాశం కల్పించారు.

11 page gntfff.qxd:15-7P g7exHMNWJQE.qxd 01/01/01 9:47 AM Page 1



# షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

## సమష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం : మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నదని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమష్టి కృషిలోనే పౌష్టిక తెలంగాణ సాధ్యపడుతుందని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దు తామన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌కు అనుగుణంగా అంగన్‌వాడీ సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు. రాష్ట్ర మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సేవల బలోపేతం, చిన్నారుల్లో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'తెలంగాణ పోషకాహార ప్రణాళిక' రూపొందిస్తామని, అంగన్‌వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీలీటర్ల విజయపాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు.

పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆధారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామన్నారు. తెలంగాణలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అంగన్‌వాడీల్లో ఎన్నో పోషకాలున్న కోడిగుడ్డు సరఫరాను నిలిపి వేయగా.. తెలంగాణలో చిన్నారులు గర్భిణులు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న రాష్ట్రంలో పోషకార లోపంతో పిల్లలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు విస్మృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహయక బృందాల సహకారాన్ని తీసుకుం టామన్నారు. అంగన్‌వాడీల్లో ఆహారంతోపాటు అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్‌కు సూచించారు. ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్‌వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. ఇక అంగన్‌వాడీ కేంద్రా లను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తిని తెలిపిన నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూర గాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. మొదటి విడతలో 4,500 అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ విత్తనాల కిట్లు పంపి ణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వీటిలో పాలకూర, తోటకూర, మెంతి కూర, టమాట, వంకాయ, బెండకాయ విత్తనాలు ఉన్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వీటిని పెంచి లబ్ధిదారులకు వండిపెట్టేలా చర్యలు తీసుకుం టామ న్నారు. ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వరంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళాసభ ఛైర్మన్, బాలరక్ష భారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

## ఫీజులు, స్కాలర్‌షిప్‌ల బకాయిలు తక్షణమే చెల్లించాలి

### ఫీజుల కోసం బ్యాంకు ట్రస్టు ప్రతిపాదన వద్దు

### ప్రభుత్వ చీఫ్‌సెక్రటరీతో బిసి నాయకుల చర్చలు

**హైదరాబాద్, జూలై 14 ప్రభాతవార్త:** ఫీజులు,స్కాలర్‌షిప్‌ల బకాయిలు వెంటనే చెల్లించాలని,ఫీజుల కోసం బ్యాంకు ట్రస్టు ప్రతిపాదన విరమించుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో సోమవారం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావును సచివాలయంలో కలిసి కోరారు. పేద విద్యార్థులకు విద్యా అవకాశాలను కల్పించేందుకు 100 బీసీ కాలేజ్ హాస్టళ్లు,120 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయాలి, కొనసాగుతున్న గురుకులాల్లో 30 సీట్ల చొప్పున పెంచాలని,6000 కోట్ల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా చీఫ్ సెట్రకరీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, జిల్లపెల్లి అంజి, బి.కృష్ణయాదవ్, మోడీ రాందేవ్, రాఘవేందర్, అశోక్ పాల్గొన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో బీసీ, ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత చదువులు మానేసి పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు, ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా ఇంకొక వైపు ఫీజుల స్కీములు ఎత్తివేయడానికి 'ట్రస్ట్ బ్యాంకు' ఏర్పాటు చేసి దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామని కొత్త నాటకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని, గట్టిగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. వసతి సౌకర్యం ఉన్నచోట అదనపు సెక్షన్లు ప్రారంభించాలని, ప్రతి క్లాసులో 20 సీట్ల చొప్పున అదనంగా పెంచాలని కోరారు. కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టళ్లు మంజూరు చేయాలని కృష్ణయ్య చీఫ్ సెక్రటరీకి విజ్ఞప్తి చేశారు.

## దోస్త్ దరఖాస్తు గడువును పొడిగించాలి

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డికి బిసి సంక్షేమ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2025 దరఖాస్తు గడువును పొడిగించాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్‌తో కలిసి .. జాజుల లింగంగౌడ్ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ దరఖాస్తు గడువు పొడిగించాలని దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ఎప్ సెట్ కౌన్సిలింగ్‌ను దృష్టి లో పెట్టుకొని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ దరఖాస్తు గడువు ను పొడిగించాలని కోరారు. పరిశీలిస్తామని కన్వీనర్ చెప్పారని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన జాతర

### బంద్ అయిన బలిని భవిష్యవాణిలో అడిగిన అమ్మ

### అధికారులతో చర్చించి నిర్ణయిస్తాం: మంత్రి పొన్నం

**హైదరాబాద్ (బేగంపేట), జూలై 14, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆషాఢ బోనాల జాతర అంగరంగ వైభవంగా జరి గిందని, ప్రజలు, అధికారులు సహకరించారని, జాతర ప్రశాంతంగా ముగిసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రంగం కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.అమ్మ వారి ఆషాడ బోనాల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ,విదేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకుని సాక,బోనాలు సమర్పించారని,గడచిన ఏడాది కంటే ఈ ఏడాది అధికసంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారని ఆయన తెలియజేసారు. భవిష్యవాణిలో ఈ యేడాది రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని చెప్పారన్నారు. రంగం భవిష్యవాణిలో దేవాలయానికి సంబంధించి కొన్ని సూచనలు చేసారని,శాస్త్రీయంగా అన్ని రకాల పూజలు జరిగాయన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎలాంటి లోపం రానివ్వమని అన్నారు. 1815లో ఏర్పడిన ఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయంలో ఆషాఢ బోనాల జాతర సందర్భంగా బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసామన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. 60, 70 సంవత్సరాల క్రితం బంద్ అయిన బలిని ప్రస్తావించారు. దేవాదాయ శాఖ అధికారులను సంప్రదించి నిర్ణయం తీసుకుంటాం. అకాల మరణాలు, అగ్నిప్రమాదాల నివారణకు అమ్మవారి ఆశీర్వాదం అడిగామని, జాతరకు సహకరించిన అన్ని శాఖల అధికారులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలకు మంత్రి పొన్నం కృతజ్ఞతలు తెలియజేసారు.

## సిటీ టాస్క్‌ఫోర్స్‌లో మరోఅదనపు డిసిపి నియామకం



ఇక్బాల్ సిద్ధిఖీ

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్‌లో మరో అదనపు డిసిపిని నియమించారు. ఈ విభాగంలో ఇప్పటి వరకు ఒక డిసిపితో పాటు మరో అదనపు డిసిపి మాత్రమే వుండగా కొత్తగా నియామకమైన అదనపు డిసిపితో అధికారుల సంఖ్య మూడుకు చేరింది. టాస్క్‌ఫో ర్స్‌కు పూర్తిస్థాయి యూనిట్ అధికారిగా నాన్ కేడర్ ఎస్‌పిగా వున్న వైవిఎస్ సుధీంద్ర (ఈయన గ్రూప్ వన్ అధికారి) వున్నారు. ఆయన ప్రస్తుతం ఉ త్తర, పశ్చిమ, దక్షిణ పశ్చిమ, మధ్య మండలాలను నేరుగా పర్యవేక్షిస్తున్నారు. సుధీంద్రకు సహాయకుడుగా పాతబస్తీలోని పురానిహవేలిలో గల సిటీ కమిషనర్ కార్యాలయం కేంద్రంగా పనిచేసే టాస్క్‌ఫోర్స్ విభాగం అదనపు డిసిపిగా అందె శ్రీనివాస్ వున్నారు. ఈయన 1991 బ్యాచ్ ఎస్ఐగా సి టీ పోలీసు విభాగంలో చిరపరిచితమైన అధికారి. పోలీసు శాఖలో విశేష అనుభవం వున్న అధికారి. ఈయన పరిధిలో తూర్పు, దక్షిణ, దక్షిణ, తూ ర్పు మండలాలు వున్నాయి. ఇక కొత్తగా నియామకమైన అదనపు డిసిపి సిటీ పోలీసు విభాగంలో చిరపరిచితమైన మరో అధికారి ఇక్బాల్ సిద్ధిఖీ. 1989 బ్యాచ్ ఎస్ఐగా పోలీసు శాఖలో సుధీర్ఘ అనుభవం ఆయన సొంతం. ఇంతకు ముందు సిటీ పోలీసు విభాగంలో పలుచోట్ల పనిచేసి మంచి పేరు గడించారు. ప్రస్తుతం సిసిఎస్ అదనపు డిసిపిగా వున్నారు. ఇక్బాల్ సిద్ధిఖీకి పశ్చిమ, దక్షిణ, పశ్చిమ మండలాలను కేటాయించారు. ఈయన ఎక్కడ నుంచి విధులు నిర్వహిస్తారనేది ఇంకా నిర్ధారణ కాలేదు. సికింద్రాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయం లేదా ఎసి గార్డ్స్‌లోని పశ్చిమ మండల డిసిపి కార్యాలయంలో కొత్త కార్యాలయం ఏర్పాటు చేసి అక్కడి నుంచి విధులు నిర్వహించే వీలుందని తెలిసింది. రెండు మూడు రోజుల్లో టాస్క్ ఫోర్స్ కొత్త అదనపు డిసిపి ఇక్బాల్ సిద్ధిఖీ బాధ్యతలు చేబట్టనున్నారు.

## అందరూ కలిసి పని చేయండి

### -ఎక్కడా చెత్త కనిపించకూడదు
### -శానిటేషన్ సిబ్బంది సమీక్షలో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు తూర్పు, జులై 14 (ప్రభాతవార్త) :** నగరంలో శానిటేషన్ అత్యంత ప్రాధాన్యమని, ఈ విషయంలో ఎలాంటి రాజీలేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శానిటేషన్ అధికారులతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో శానిటేషన్ విధులకు ఆటంకం కల్పిస్తోన్న అంశాలపై ఆరా తీశారు. అదే సమయంలో సిబ్బందికి ఫీల్డులో ఎదురవుతున్న ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యుత్‌శాఖ వారు కొమ్మలు నరికివేసిన వాటిని శుభ్రం చేయడంలో కొంత అసౌకర్యం కలుగుతుందని శానిటేషన్ సిబ్బంది ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మైక్రో ప్యాకెట్స్ నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని సూచించారు. గ్రాస్ కటింగ్‌కు అవసరమైన ఆయిల్ నిర్వహణపై సమగ్ర వివరాలని ఇవ్వాలని చెప్పారు. ప్రతి వార్డులోనూ శానిటేషన్ నిర్వహణకు ఒక ప్రత్యేక టీం ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు. శానిటేషన్ నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ ఉండకూడదని స్పష్టం చేశారు.

## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

**బాపట్ల, జులై14, ప్రభాతవార్త:** అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులు సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆయన పోలీస్ అధికారులను ఆదేశించారు.కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 68 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. సమస్యలు చట్టపరంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణిత గడువులోగా చట్టపరిధిలో విచారించి పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మరో మహమ్మారి రాబోతోంది..

### అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి.. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి
### బాలలను విచ్చలవిడిగా వదిలేస్తున్నారు
### నా రూపాన్ని ప్రతిష్ఠించండి లేదంటే రక్తం కక్కుతారు: రంగం(భవిష్యవాణి)లో స్వర్ణలత



భవిష్యవాణి వినిపిస్తున్న స్వర్ణలత

**హైదరాబాద్ (బేగంపేట), జూలై 14, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో మరో మహ మ్మారి విజృంభించనుంది. అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. బాలలను విచ్చలవిడిగా వదిలేస్తున్నారు. నా రూపాన్ని ప్రతిష్టించండి. లేదంటే రక్తం కక్కుతారు అంటూ అమ్మవారు రంగం (భవిష్యవాణి) కార్యక్రమంలో స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. సికింద రాబాద్ ఉజ్జయినీ మహాకాళీ బోనాల ఉత్సవాల్లో రెండో రోజు ప్రధాన ఘట్టమైన రంగం (భవిష్యవాణి) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ఎదురుగా పచ్చికుండపై నిల్చుని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదేనన్నారు. రాబోయే రోజుల్లో మరో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమా దాలు కూడా సంభవిస్తాయని తెలి పారు. భక్తులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ యేడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పాడిపంటలు బాగా పండుతాయని చెప్పారు. బాలబాలికలను మీరు (తల్లిదండ్రులు) విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాపాడు కుంటున్నానని, ఈసారి చాలా సంతో షంగా పూజలు చేసారు. మీ అందరినీ సంతోషంగా చూస్తాను. మీ అరికాలిలో ముల్లు నా నాలుకతో తీస్తాను. కాలం మీరితే ఎవరు ఏది అనుభవిం చాలో అది అనుభవిస్తారు. నేను మాత్రం అడ్డురాను అంటూ స్వర్ణలత భవిష్యవాణి వినిపిం చారు. నా ప్రజలందరూ సంతోషంగా, ఆనందంగా సాకలతో ఘనంగా నన్ను వేడుకున్నారు. సంతోషంగా జాతర చేసారు. ప్రతియేటా ఏదో ఒక ఆటంకం చేస్తూనే ఉన్నారు. నన్ను లెక్క చేయ డం లేదు. ప్రతియేటా చెప్తున్నా.. నా కోరిక నెరవేర్చడం లేదు. నా బిడ్డలం దరినీ నా కడుపులో పెట్టి కాపాడుకుంటాను. బండి అంత కాకపోయినా గోరం తైనా ఇయ్యరా బాలకా. నా పూజలన్నీ సక్రమంగా జరపాలి. నాకు రక్తం చూపించమని అడుగుతున్నా, నాలుగు కాళ్లది కాకున్నా చిన్నదైనా చూపించరా బాలకా. నేను కోపం చూపడం లేదు. సక్రమంగా పూజలు జరిపించండి. కన్నెర్ర జేస్తే రక్తం కక్కుకు ఛస్తారు. నాది మాత్రం తప్పకుండా ఉంటుంది. ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారు. కొద్దిగైనా నాకు రక్తం చూపించండి. వాగ్దానం తీసుకుంటున్నారు. నా రూపానికి కూడా అడ్డు పడుతున్నారని, ఈ యేడు జరిపించకపోతే వారు రక్తం కక్కుకుని ఛస్తారు. నన్నుకొలిచే వారిని చల్లంగా చూసుకుంటా. తోడు నీడై నిలబడతా. రాష్ట్రాన్ని, దేశాన్ని మహమ్మారి వెంటాడుతుంది. జాగ్రత్తగా ఉండండి. ముందే హెచ్చ రిస్తున్నా. ఈ యేడాది నాకు ఐదు వారాల పాటు పప్పుబెల్లాలతో సాక, సమర్పించండి. పసుపు, కుంకుమలతో ఆనందపర్చండి. కోరిందల్లా కొంగు బంగారం చేస్తా. నా రూపాన్ని నిలబెట్టి నాకు రక్తం చూపించకపోతే అల్ల కల్లోలం చేస్తా. ఎవరు ఆపినా ఆగను. ప్రాణానికి హానీ చేయను. రక్తం చిందిస్తాను అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

## నిందితునిపై పోక్సో కేసు నమోదు

# బాలికపై అత్యాచారయత్నం

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), జూలై 14, ప్రభాతవార్త:** యుకెజి చదువుతున్న బాలికపై స్కూల్ డ్రైవర్ అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. దూలపలిలోని ఓ ప్రైవేట్ హైస్కూల్‌లో యుకెజి చదువుతున్న నాలుగేళ్ల చిన్నారిని రోజుమాదిరిగా స్కూల్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ ఈ నెల 4న ఇంటి నుండి స్కూల్ కు తీసుకొచ్చాడు. అనంతరం స్కూల్‌లో మధ్యాహ్నం సమయంలో బాలికపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అత్యాచార యత్నం చేశాడు. దీంతో బాలిక భయాం దోళనకు గురై ఆరోజు ఇంటికివెళ్లి తిరిగి స్కూలుకు వెళ్లలేదు. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో సోమవారం ఉదయం చిన్నారి తల్లిదండ్రులు స్కూలుకు చేరుకొని ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. స్కూల్ డ్రైవర్ స్కూల్‌కి రాక పోవడంతో ఫోన్‌చేసి ప్రిన్సిపాల్ పిలిపించాడు. ఫోన్‌చేసిన గంట తర్వాత డ్రైవర్ ద్విచక్రవాహనంపై స్కూల్‌కి రావడంతో అప్పటికే కోపోద్రిక్తంగా ఉన్న తల్లిదండ్రులు, ఇతర పిల్లల తల్లిదండ్రులు డ్రైవర్ కనిపించడంతో ఒక్కసారిగా దాడికి దిగారు. దీంతో స్కూల్ యాజమాన్యం అప్పటికే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు డ్రైవర్‌ను దాడి నుండి తప్పించి పోలీసువ్యాన్‌లో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా ఇదే విషయంపై తల్లిదండ్రులతోపాటు మిగతా విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యంపై సంఘటన జరిగి ఇన్నిరోజులు కావస్తున్నా ఎందుకు స్పందిం చలేదని ప్రశ్నించడంతో తమకేమీ తెలియదంటూ తప్పుకునే ప్రయత్నం చేశారు. కాగా పోలీసులు స్కూల్లో ఉన్న సిసిటివి పుటేజి హార్డ్‌బాక్సును స్వాధీనం చేసుకొని బాధిత తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం నమోదు చేసినట్లు సిఐ విజయవర్ధన్ తెలిపారు.

## వరంగల్‌లో మహిళా డాక్టర్ ఆత్మహత్య

### అనాథలైన చిన్నారులు



డాక్టర్ ప్రత్యూష

**హన్మకొండ బ్యూరో, జూలై 14, ప్రభాతవార్త:** హనుమకొండ జిల్లాకు చెందిన యువ డాక్టర్ ప్రత్యూష సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో కలకలం రేపింది. తన భర్త సైతం డాక్టర్ కావడం అత నికి మరో స్త్రీతో అక్రమ సంబంధం ఉందని అనుమానంతో ఆత్మహత్యకు పాల్పడిందని అనుకుంటున్నారు. ప్రత్యూష తండ్రి మాత్రం తన బిడ్డను అల్లు డు వేధించి కొట్టేవాడని, మరో స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అని పోలీస్ ఫిర్యాదు పేర్కొన్నాడు. మొత్తానికి ఏదేమైనా యువడాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య ఇద్దరు చిన్నారులను అనాథలుగా చేసింది. డాక్టర్ ఆత్మ హత్య స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై యుఎస్‌పిసి దశలవారీగా పోరాటం

### 23 నుంచే ఉద్యమం ప్రారంభం
### ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు
### 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహాధర్నా
### యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ నిర్ణయం

**హైదరాబాద్, జూలై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలతోపాటు విద్యారంగ సమస్యలపై ఉద్యమబాట పట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) నిర్ణయించింది. ఈ నెల 23 నుంచి ఉద్యమ కార్యాచరణను ప్రారంభించాలని ఆగస్టు 23న హైదరాబాద్‌లో మహాధర్నా చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) స్టీరింగ్ కమిటీ సమావేశం ఎం సోమయ్య అధ్యక్షతన జరిగింది. యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, ఎ. వెంకట్, చకినాల అనిల్‌కుమార్, నన్నెబోయిన తిరుపతి, టి లింగారెడ్డి, యస్ హరికిషన్, బి కొండయ్య, యం సైదులు, డి రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలను అమలు పరచడం లేదని.. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు.

ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 పిఎస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డిఎడ్, బిఎడ్ అర్హతలున్నప్రతి ఎస్‌జిటికి పిఎస్‌హెచ్‌యం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2, 3, 9, 10లను రద్దు చేసి జిఒ 11, 12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుఎస్‌పిసి స్టీరింగ్ కమిటీ తీర్మానించిందని నాయకులు తెలిపారు. ఈ నెల 23, 24 తేదీల్లో మండల తహసీల్దార్ల ద్వారా ముఖ్యమంత్రికి మెమోరాండాలు ఇవ్వాలని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

# 11 స్టేషన్లలో పునరాభివృద్ధి పనుల పురోగతి భేష్


### రైల్వే కార్యకలాపాల భద్రతపై జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సమీక్ష

**హైదరాబాద్ (తార్నాక), జూలై 14, ప్రభాతవార్త :** రైలు కార్యకలాపాల భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, భద్రతపై సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అదేవిధంగా మధ్య రైల్వేలో చేపట్టిన స్టేషన్ పునరాభివృద్ధి పనుల పురోగతిపై కూడా సమీక్షించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అద నపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ అన్ని ప్రధాన విభాగాధి పతులతో పాటు పాల్గొన్నారు. సికిందరాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు మరియు నాందేడ్ వంటి ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జోన్‌లోని 119 స్టేషన్లలో సుమారు రూ. 6744 కోట్లతో చేపట్టిన పునరాభివృద్ధి పనుల స్థితిగతులపై సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సమీక్ష నిర్వహించారు (వీటిలో, బేగంపేట, వరంగల్ కరీం నగర్ అనే 3 స్టేషన్లలో పనులు పూర్తయ్యాయి ఇటీవల ప్రధానమంత్రిచే ప్రారంభించబడ్డాయి). ప్రధాన కార్యాలయం ఆరు డివిజన్ల సంబంధిత అధికారులు పునరాభివృద్ధి కోసం గుర్తించిన స్టేష న్లపై వాటి డివిజన్, ప్రాజెక్ట్ ఖర్చు, పూర్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్న తేదీ, పని యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన వివరణాత్మక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జోన్ వ్యాప్తంగా 11 స్టేషన్లలో ప్రధానంగా చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతి స్థితిపై జీఎం ప్రశంసించారు. ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి పనుల వేగంతో కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని భద్రతా మార్గదర్శకాలను పాటించాలని మరియు పనుల నాణ్యతను తప్పకుండా నిర్ధారించాలని కూడా ఆయన అధికారులకు సూచించారు. ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పని ప్రదేశాలలో సరైన భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

సమావేశంలో, జోన్ అంతటా లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద అనుసరిస్తున్న భద్రతా జాగ్రత్తలను సంజయ్ కుమార్ సమీక్షించారు. గుర్తించబడిన ప్రమాదలకు అవకాశం గల లెవెల్ క్రాసింగ్ గేట్లపై ఆయన ప్రత్యేక దృష్టి సారించాలని క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, సిబ్బందికి కౌన్సిల్ ఇవ్వాలని, అన్ని భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్‌ల భద్రత, పరికరాల లభ్యత మొదలైన వాటికి సంబంధించి జోన్ చేపట్టిన వివిధ భద్రతా డ్రైవ్‌ల స్థితిని కూడా జనరల్ మేనేజర్ సమీక్షించారు. అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాక్ భద్రత, విద్యుత్ మరియు సిగ్నలింగ్, మెకానికల్ వస్తువులు,వర్షాకాలంలో పాటించవలసిన జాగ్రత్తలపై జీఎం సుచనలు చేశారు.

### అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : శ్రీవాత్సవ

**అడ్డగుట్ట :** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజీవ్ కుమార్ శ్రీ వాత్సవ రైల్వే ఇంజనీర్లకు,కాంట్రాక్టర్లకు సూచించారు. సోమవారం ఆయన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, స్టేషన్ బుకింగ్ కౌంటర్లు, పార్కింగ్,సర్క్యులేటింగ్ ఏరియాల్లో చేపడుతున్న అభివృద్ధి చర్యలపై అధికారులు, ఇంజనీర్లతో చర్చించారు. రైల్వే స్టేషన్ పున నిర్మాణ ప్రణాళికలు,పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిఎంకు వివరించారు. అదే విధంగా ప్లాట్ ఫారమ్ 1 నుంచి, ప్లాట్ నెం 10 వరకు ఇరువైపుల జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు.






సమీక్ష సమావేశంలో అధికారులకు సూచనలు ఇస్తున్న జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

15-7pg10.qxd:15-7pg10.qxd 01/01/01 7:50 AM Page 1



# ఒకే టెస్ట్‌లో 400 పైగా రన్స్


గ్రహం గూచ్


శుభ్‌మన్ గిల్


మార్క్ టేలర్


కుమార్ సంగక్కర

## వరల్డ్ టాప్ 1, 2లో గూచ్, గిల్

**న్యూఢిల్లీ:** అత్యంత ప్రతిష్టాత్మకమైన టెస్ట్ క్రికెట్ ఫార్మాట్లలో బ్యాట్స్‌మెన్‌లు సత్తా చూపిస్తుంటారు. ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం, అత్యంత కఠినమైన పరిస్థితులలో బ్యాట్స్‌మెన్‌ల నైపుణ్యంతో ఒకే టెస్ట్‌లో 400 పరుగుల మార్కును అధిగమించిన రికార్డు సాధించారు. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ గ్రాహం గూచ్ ఒకే టెస్ట్‌లో 400 కంటే ఎక్కువ రన్స్ చేసి చరిత్ర సృష్టించిన టాప్ 4 బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. 1973-1997 వరకు గూచ్ 118 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 42.6 సగటు, 49.2 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో రికార్డు స్థాయిలో 8,900 పరుగులు చేశాడు. లండన్‌లో 1990 జూలైలో ఇండియా సిరీస్ ఫస్ట్ టెస్ట్ మ్యాచ్‌లో గూచ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి 43 బౌండరీలు, 3 హై ఫ్లయింగ్ సిక్సర్లతో సహా 333 రన్స్ చేశాడు. కపిల్ దేవ్, అనిల్ కుంబ్లే దాడిని ఎదుర్కొని అద్భుతంగా రాణించి 2వ ఇన్నింగ్స్‌లో 113 బంతుల్లో 123 పరుగులు చేశాడు. మొత్తం 456 పరుగుల్లో గూచ్ 247 రన్స్ భారీ తేడాతో భారత్ ఓటమికి కారణమయ్యాడు. ఇక ఈ జాబితాలో 2వ ప్లేస్‌లో భారత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 34 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 42.7 సగటు, 62.7 స్ట్రైక్ రేట్‌తో 2,578 పరుగులు సాధించాడు. గిల్ ప్రస్తుత ఇంగ్లాండ్‌లో 2వ టెస్ట్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. తొలిఇన్నింగ్స్‌లో 269రన్స్, 2వ ఇన్నింగ్స్‌లో 161 పరుగులతో ఒకే టెస్ట్‌లో అత్యధిక రన్స్ చేసి వరల్డ్‌లో 2వఆటగాడిగా నిలిచాడు. అదనంగా ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్‌పై 430 రన్స్ చేసిన తర్వాత, ఒకే టెస్ట్‌లో 400పరుగుల బెంచ్‌మార్క్‌ను దాటిన తొలి భారత్‌కెప్టెన్‌గా కూడా రికార్డు సాధించాడు. అలాగే 1996 వరల్డ్ కప్ రన్నరప్ ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మార్క్ టేలర్ 3వ స్థానంలో ఉన్నాడు. 1989-1999 వరకు తన కెరీర్‌లో మార్క్ 104 టెస్ట్‌లలో 43.5 సగటు, 41.5 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 7,525 పరుగులు సాధించాడు. పాకిస్తాన్‌పై మార్క్ 426 పరుగులు చేశాడు. కాగా శ్రీలంక మాజీ క్రికెటర్ కుమార్ సంగక్కర ఉన్నాడు. 2000-2015 వరకు అన్ని ఫార్మాట్లలో లంకకు ప్రాతినిధ్యం వహించాడు. ఆల్ టైమ్‌లో అత్యంత ఫలవంతమైన వికెట్ కీపింగ్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా సంగక్కర మొత్తం 134 టెస్ట్ మ్యాచ్‌లుఆడి 57.4 సగటు 54.2 స్ట్రైక్ రేట్‌తో రికార్డు స్థాయిలో 12,400 రన్స్ సాధించాడు. బంగ్లాదేశ్‌పై, సంగక్కర 2వ ఇన్నింగ్స్‌లో 144 బంతుల్లో 105 రన్స్‌చేసి, అదే మ్యాచ్‌లో ట్రిపుల్ సెంచరీ మరియు సెంచరీ చేసిన రెండవ ఆటగాడిగా నిలిచాడు.



## మహిళల ఆసియా కప్‌లో..
# భారత్ శుభారంభం

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్ డివిజన్2 తొలి మ్యాచ్‌లో కజకిస్తాన్‌ను ఓడించి, భారత మహిళల బాస్కెట్‌బాల్ జట్టు నాలుగు సంవత్సరాల తర్వాత కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లోకి తిరిగి వచ్చింది. 2023 ఆసియా క్రీడల తర్వాత తొలిసారిగా దక్షిణాసియా వెలుపల పోటీ పడుతున్న ఆ జట్టు నెమ్మదిగా అటను ప్రారంభించినా ఆ తర్వాత వేగం పెంచింది. దీంతో కజకిస్తాన్‌పై 85-68 తేడాతో విజయాన్ని సాధించి అద్భుతమైన పునరాగమనం చేసింది. పుష్ప సెంథిల్ కుమార్ 23 పాయింట్లతో స్కోరింగ్ చార్టులలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. 76.92 శాతం మార్పిడి రేటుతో పది 2పాయింటర్లను తగ్గించింది. ఆమెకు తన సహచరులు శ్రీకళా రాణి, సత్య కృష్ణమూర్తి నుండి మద్దతు లభించింది. వారు చెరో 15 పాయింట్లు సాధించారు. ఇదే సమయంలో కజకిస్తాన్ ఆట అద్భుతంగా ప్రారంభించి మొదటి క్వార్టర్ (20-14) తర్వాత 6 పాయింట్ల ఆధిక్యంలో ఉంది. భారత ఆటగాళ్ల నుండి కొన్ని సాధారణ ఫౌల్‌లు జరిగిన ఫలితంగా కజకిస్థాన్‌కు బహుళ ఫ్రీత్రోలు వచ్చాయి. అయితే, భారత జట్టు స్వల్ప సమయంలో బలంగా పుంజుకుని తరువాతి రెండు క్వార్టర్లలో ఆధిపత్యం చెలాయించింది. వరుసగా 12 మరియు 16 పాయింట్ల తేడాతో రెండింటినీ గెలుచుకుంది, చివరి క్వార్టర్‌కు వెళ్లే ముందు 22 పాయింట్ల భారీ ఆధిక్యాన్ని పొందింది. చివరి క్వార్టర్‌లో 21-16 తేడాతో గెలిచిన కజకిస్తాన్ చివరి దశలో పుంజుకున్నప్పటికీ, ఈ ఆధిక్యం భారత్ విజయం సాధించడానికి సరిపోయింది.

## షూటింగ్ ప్రపంచ కప్‌లో..
# ముగిసిన భారత్ పోరు
### నీరు, సంధు జోడీలు విఫలం





**న్యూఢిల్లీ:** షూటింగ్ ప్రపంచ కప్ 2025లో భారత్ పోరు ముగిసింది. లక్షయ్ షెయో రాన్ (22,19,25)-నీరు దండా (25,24, 25) జంట మూడవ సిరీస్‌ను షూట్ చేసి నప్పటికీ, ట్రాప్ మిక్స్‌డ్ టీమ్ పతక రౌండ్లలో విఫలమైన తర్వాత అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ ప్రపంచ కప్ షాట్‌గన్‌లో భారత్ ప్రచారం ముగించింది. వారు అర్హత రౌండ్‌లో సాధ్యమయ్యే 150లో 140 పాయింట్లు సాధించి 54 జతలలో 10వ స్థానంలో నిలిచారు. ఇక భారత రెండోజత జోరావర్ సింగ్ సంధు (21,23,24)-ప్రీతి రాజక్ (23,24, 23) కలిసి 138 పాయింట్లతో 22వ స్థానంలో నిలిచారు. ఆస్ట్రేలియా, గ్రేట్ బ్రిటన్ మరియు రెండు స్పానిష్ జట్లు అర్హత పోటీలలో 143 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాయి. గత నికోసియా షాట్‌గన్ ప్రపంచ కప్‌లో ట్రాప్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత జంట కైనన్ చెనై మరియు సబీరా హారిస్ కాంస్య పతకం గెలుచుకున్నారు. జాతీయ క్రీడల ఛాంపియన్ నీరు దండా తొలిసారిగా ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుని, చివరి రోజు మహిళల ట్రాప్‌లో నాల్గవ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం న్యూఢిల్లీ ప్రపంచ కప్ ఫైనల్ విజేత అలెస్సియా ఇజ్జీ (ఇటలీ)పై షూట్‌ఆఫ్ (21) గెలవడం ద్వారా ఆరో మరియు చివరి అర్హత స్థానాన్ని పొందిన నీరు చివరికి అధిక బిబ్ సంఖ్య కారణంగా నిష్క్రమించింది. కాగా స్ట్రేలియాకు చెందిన లైటిషా స్కాన్లాన్ 45 హిట్‌లతో స్వర్ణం గెలుచుకుంది. ఒక రోజు ముందు మహిళల ట్రాప్‌లో నీరూ తన అద్భుతమైన నాల్గవ స్థానం నుండి తన 75 లక్ష్యాలలో ఒక లక్ష్యాన్ని మాత్రమే కోల్పోగా, లక్ష్యయ్ రెండవ సిరీస్‌లో ఒక చిన్న తప్పు చేసింది, అక్కడ అతను ఆరు లక్ష్యాలను మిస్ చేశాడు, చివరికి పోడియం ముగింపులో ఒక షాట్ కోల్పోయింది.

# ఛాంపియన్‌గా ముంబై ఇండియన్స్



### 5 రన్స్ తేడాతో ఓడిన వాషింగ్టన్

**న్యూఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2025 ఎడిషన్ విజేతగా ముంబై ఇండియన్స్ న్యూయార్క్ అవతరించింది. ఓవరాల్‌గా పొట్టి క్రికెట్‌లో ముంబై ఇండియన్స్‌కు ఇది 13వ టైటిల్. ఈ సీజన్‌లో నికోలస్ పూరన్ నేతృత్వంలో ముంబై బరిలోకి దిగింది. పూరన్ ముంబై ఫ్రాంచైజీ తరపున మూడో టైటిల్ సాధించాడు. అయితే ముంబైకు అత్యధికంగా 6 టైటిళ్లు అందించిన ఘనత భారత్ కెప్టెన్ రోహిత్ శర్మకు దక్కింది. మ్యాచ్ విషయానికి వస్తే డల్లాస్ వేదికగా హోరా హోరీగా జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ వాషింగ్టన్ ఫ్రీడంను 5 పరుగుల తేడాతో చిత్తు చేసింది.
ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 180 పరుగులు చేసింది. డికాక్ 77 పరుగులతో మెరుపు అర్ధ సెంచరీ చేసి సత్తా చాటి ముంబైకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ముంబై ఇన్నింగ్స్‌లో మోనాంక్ పటేల్ 28, తజిందర్ డిల్లాన్ 14, పూరన్ 21, పోలార్డ్ 0, బ్రేస్‌వెల్ 4, కన్వర్‌జీత్ సింగ్ 22 (నాటౌట్), ట్రిస్టన్ లస్ 2 (నాటౌట్) పరుగులు చేశారు. వాషింగ్టన్ బౌలర్లలో లోకి ఫెర్గూసన్ 3, నేత్రావల్కర్, మ్యాక్స్‌వెల్, జాక్ ఎడ్వర్డ్స్, హోలాండ్ తలా వికెట్ తీశారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్య ఛేదనకు దిగిన వాషింగ్టన్ చివరి వరకూ గెలుపు కోసం పోరాడింది. రచిన్ రవీంద్ర (70). గ్లెన్ ఫిలిప్స్ (48 నాటౌట్), జాక్ ఎడ్వర్డ్స్ (33) వాషింగ్టన్‌ను గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. చివరి ఓవర్‌లో వాషింగ్టన్ గెలుపునకు 12 పరుగులు అవసరం కాగా, 22 ఏళ్ల కుర్ర పేసర్ రుషి ఉగార్కర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మ్యాక్స్‌వెల్, గ్లెన్ ఫిలిప్స్ లాంటి విధ్వంసకర బ్యాటర్లను సైలెంట్ చేసి ముంబైకి అద్భుత విజయాన్ని అందించాడు. చివరి ఓవర్లో ఉగార్కర్ మ్యాక్స్‌వెల్‌ను (15) ఔట్ చేసి కేవలం 6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఫలితంగా ముంబై రెండోసారి ఛాంపియన్‌షిప్‌ను చేజిక్కించుకుంది.

## వింబుల్డన్ మహిళల డబుల్స్‌లో..
# కుడెర్మెటోవా, మెర్టెన్స్ జోడీకి టైటిల్



**న్యూఢిల్లీ:** వింబుల్డన్ ఛాంపియన్‌షిప్-2025ను వరల్డ్ నెంబర్ 8 సీడ్లు వెరోనికా కుడెర్మెటోవా-ఎలిస్ మెర్టెన్స్ జోడీ గెలుచుకుంది. సెంటర్ కోర్టులో జరిగిన ఉత్కంఠ భరితమైన ఫైనల్‌లో మహిళల డబుల్స్ టైటిల్‌ను ఈ జోడీ కైవసం చేసుకుంది. 2 గంటల 23 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో వారు నెంబర్ 4 సీడ్లు హ్సీహ్ సువీ-జెలెనా ఒస్టాపెంకోలను 3-6, 6-2, 6-4 తేడాతో ఓడించి నాటకీయ పునరాగమనం చేశారు. తొలి సెట్‌ను కోల్పోయిన తర్వాత, కుడెర్మెటోవా-మెర్టెన్స్ దృఢత్వాన్ని ప్రదర్శించారు. రెండవ సెట్‌లో హ్సీహ్ సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసి మ్యాచ్‌ను సమం చేశారు. కుడెర్మెటోవా నెట్ ప్లే, మెర్టెన్స్ స్థిరమైన బేస్‌లైన్ స్థిరత్వం వారికి అనుకూలంగా ఊపును మార్చడం ప్రారంభించాయి. అయితే, మూడవ సెట్‌లో సీహ మరియు ఒస్టాపెంకో 4-2 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో మరోమలుపు తిరిగింది. కుడెర్మెటోవా ఛాంపియన్‌షిప్ పాయింట్‌పై వాలీ విజేతతో విజయాన్ని నమోదు చేసింది, చివరికి ఆమె మొదటి గ్రాండ్‌స్లామ్ డబుల్స్ టైటిల్‌ను గెలుచుకుంది. 2021 వింబుల్డన్ ఫైనల్‌లో ఓడిపోయిన కుడెర్మెటోవాకు ఈ విజయం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. అదే సమయంలో ఆమె భాగస్వామి మెర్టెన్స్ తన 5వ మేజర్ డబుల్స్ టైటిల్, వింబుల్డన్‌లో తన 2వ టైటిల్‌ను గెలుచుకుంది.

# దిగివచ్చిన రిటైల్ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జూలై 14:** మే నెలలో 2.82శాతంగా ఉన్న భారత్ రిటైల్ ద్రవ్యోల్బణం జూన్ నెలలో 2.1శాతానికి తగ్గింది. అదేవిధంగా సిపిఐ బాస్కెట్‌లో ప్రధాన భాగమైన ఆహార ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. ప్రధానంగా కూరగాయలు, పండ్లు, పప్పు ధాన్యాల ధరలు తగ్గడం విశేషం. ప్రపంచ ముడి చమురు ధరలు సాపేక్షంగా స్థిరంగా ఉన్నాయి. పెట్రోలియం ఉత్పత్తుల ధర, తయారీ,లాజిస్టిక్స్ కోసం ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణం నియంత్రణకు దోహదపడ్డాయి. జూన్ 2024లో ద్రవ్యోల్బణం రేటు సాపేక్షంగా ఎక్కువగా ఉంది. ఇది జూన్ 2025 డేటాకు అనుకూలమైన బేస్‌ను సృష్టిస్తుంది. ఇది సంవత్సరానికి ద్రవ్యోల్బణ సంఖ్య తగ్గడానికి దారితీసింది. ద్రవ్యోల్బణం దాని లక్ష్యం కంటే చాలా తక్కువగా ఉండడంతో, ఆర్థిక వృద్ధిని ప్రేరేపించడానికి ఆర్‌బిఐ మరింత వడ్డీ రేటు కోతలను పరిగణనలోకి తీసుకునేందుకు మరింత వెసులుబాటును కలిగి ఉంది. వ్యాపారాలు, పెట్టుబడులకు సానుకూలంగా తక్కువ ద్రవ్యోల్బణం వ్యాపారాలు లాభాల మార్జిన్‌లను నిర్వహించడానికి,




పెంచడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించగలదు. ఇది దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలదని అప్‌స్టాక్స్ తెలిపింది. ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు కూడా దోహదం చేస్తాయి. ఇది ఆర్‌బిఐకి సవాలుగా నిలుస్తుంది. భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల పరిణామం, ఇది మరింత స్థిరమైన ఆర్థిక వాతావరణాన్ని సూచిస్తుంది. అయితే ఆర్‌బిఐ అప్రమత్తంగా ఉండి, సంభావ్య ప్రమాదాలను పరిష్కరించడానికి, స్థిరమైన ధర స్థిరత్వం, ఆర్థిక వృద్ధిని నిర్ధారించడానికి దాని విధానాలను స్వీకరించాల్సిన అవసరం ఉంది.

# ఎస్క్రో ఖాతాలో రూ.4,800 కోట్లు: జేన్ స్ట్రీట్ డిపాజిట్

**వాషింగ్టన్, జూలై 14:** అమెరికా ట్రేడింగ్ సంస్థ జేన్‌స్ట్రీట్ సెబి ఆదేశాల మేరకు రూ.4,843 కోట్ల సొమ్మును ఎస్క్రో ఖాతా లో జమ చేసినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. అయితే ఆ సంస్థ ఇక్కడి మార్కెట్లలో ఇప్పుడే ట్రేడింగ్ చేసే అవకాశం లేదని తెలుస్తోంది. కాకపోతే, సెబి ఆదేశాలను మాత్రం న్యాయ స్థానంలో సవాలు చేసే అవకాశాలున్నా యి. ఇప్పటికే జూలై 3వ తేదీన ఆ సంస్థ మార్కెట్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సెక్యూరిటీల కొను గోళ్లు, అమ్మకాలకు పాల్పడ కుండా నిషేధం విధించింది. దీంతో పాటు జేన్ స్ట్రీట్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరగ కుండా బ్యాంకులు, కస్టోడియన్స్, డిపాజిటర్లు, రిజి స్ట్రార్‌లు, ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లకు ఆదేశాలు జారీచేసింది. నియంత్రణ సంస్థ నిబంధనల ప్రకారం నగదు డిపాజిట్ చేయడంతో భారత మార్కెట్ల లో తిరిగి ట్రేడింగ్‌ను మొదలు పెట్టేందుకు మార్గం సుగమమం అయింది.




అయితే సెబి అభ్యంతరం తెలిపిన వ్యూహాన్ని మాత్రం ఆ సంస్థ అమలు చేయకూడదని పేర్కొంది. దీంతో పాటు ఈ సంస్థ భవిష్యత్తు కార్యకలాపాలను జాగ్రత్తగా గమనించాలని స్టాక్ ఎక్చేంజీలను సెబి ఆదేశించింది. ప్రొఫైటరీ ట్రేడింగ్ సేవల సంస్థ అయిన జేన్ స్ట్రీట్ గ్రూపు రెండు వేల సంవత్సరంలో ఏర్పాటైంది. అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లో ఈ సంస్థ కార్యాలయాల్లో 2,600 మంది సిబ్బంది పని చేస్తున్నారు. జేన్ స్ట్రీట్ భారత మార్కెట్లలో దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబి నిర్ధారించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే, నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించారు. మన దేశంలో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్ తరగతి కిందకు వచ్చే ఈ సంస్థ, నగదు, ఫ్యూచర్స్, ఆప్షన్స్ విభాగాల్లో ట్రేడింగ్ చేసే క్రమంలో ఎఫ్‌పిఐ నిబంధనలను ఉల్లంఘించినట్లు సెబి గుర్తించింది. దాదాపు 21 సందర్భాల్లో లావాదేవీలు సాగించి, భారీ మొత్తాలు ఆర్జించినట్లు నిర్ధారించింది. దీనిపై సెబి దర్యాప్తును కొనసాగిస్తోంది. ఈ సంస్థ రూ.4,843 కోట్ల సొమ్మును జరిమానాగా చెల్లించాలని సెబి ఆదేశం చింది. దేశీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో సెబి ఇంత పెద్ద మొత్తాన్ని పెనాల్టీ రూపంలో రాబట్టాలని నిర్ణయించడం ఇదే ప్రథమం.

# వాణిజ్యం

## ఎన్ఎస్ఇకి గ్లోబల్ 4 ర్యాంక్

**ముంబై, జూన్ 14:** ఈ యేడాది తొలి అర్ధభాగంలో ఐపిఒ నిధుల సేకరణలో గ్లోబల్‌లోనే ఎన్ఎస్ఇ 4వ స్థానాన్ని దక్కించుకుంది. ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, ఎన్ఎస్ఇ ఐపిఒ నిధుల సేకరణలో 5.51 బిలియన్ డాలర్లను అందించింది. ఎన్ఎస్ఇ యొక్కఅద్భుతమైన ప్రదర్శన నాస్‌డాక్ గ్లోబల్ మార్కెట్, ఎన్వైఎస్ఇ, నాస్‌డాక్ గ్లోబల్ సెలెక్ట్ మార్కెట్ల కంటే కొంచెం వెనకబడి ఉంది. ఇవి అమెరికాకు చెందిన 3 ఎక్చేంజీలు, ఇవి మొదటి అర్ధభాగం-25లో సమిష్టిగా 28.95 బిలియన్ డాలర్లను సేకరించాయి. ఇది ప్రపంచ మొత్తంలో 46.73శాతం ప్రాతినిధ్యం వహిస్తుంది. అయితే ఐపిఒల సంఖ్యపరంగా, ఎన్ఎస్ఇ ఈ కాలంలో 73ఐపిఒలను నిర్వహించడం ద్వారా అన్ని




గ్లోబల్ ఎక్చేంజీలను అధిగమించింది. నాస్‌డాక్ గ్లోబల్‌యొక్క 66ని అధిగమించింది. ఎన్ఎస్ఇ యొక్క ప్రపంచ ర్యాంక్ దాటి, భారతదేశం యొక్క మొత్తం ఐపిఒ కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. 2న25 మొదటి ఆరు నెలల్లో భారతీయ ఎక్చేంజీలలో మొత్తం 119 ఐపిఒలు ప్రారంభించబడ్డాయి. సమిష్టిగా 51,150 కోట్లు సేకరించాయి. 2024 ఇదే కాలంలో 157 లిస్టింగ్‌ల నుంచి వచ్చిన 37,682 కోట్లతో పోలిస్తే, సేకరించిన మూలధనంలో ఇది సంవత్సరానికి గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది. లిస్టింగ్‌ల సంఖ్య కొద్దిగా తగ్గినప్పటికీ, సేకరించిన నిధుల పెరుగుదల పెద్ద ఆఫర్‌ల ఉనికిని, పెరిగిన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూపిస్తుంది. ముఖ్యంగా ఎన్ఎస్ఇ ద్వారా, దేశ ఆర్థిక స్థితిస్థాపకతను మాత్రమే కాకుండా ప్రపంచ పెట్టుబడి దృశ్యంలో దాని పెరుగుతున్న ప్రాముఖ్యతను కూడా ప్రతిబింబిస్తుంది. భారతీయ ఈక్విటీల పట్ల పెట్టుబడిదారుల ఆకలి బలపడడం, దేశ మూలధన మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నప్పుడు, భారతదేశం ప్రపంచంలోని ప్రముఖ ఐపిఒ గమ్యస్థానాలలో తన స్థానాన్ని కొనసాగించే అవకాశం ఉంది.

# ఒక్క బిట్‌కాయిన్..రూ.కోటి నాలుగు లక్షలు!

**న్యూఢిల్లీ, జూలై 14:** పర్సనల్ ఫైనాన్సింగ్ కేటగిరీలో బిట్ కాయిన్ సరికొత్త పెట్టుబడి ఎంపికగా మారిపోయింది. దీంతో క్రిప్టో కాయిన్ రేటు తన సుదీర్ఘ ప్రయాణంలో లక్ష20వేల డాలర్ల జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. అయితే ఇన్వెస్టర్లలో వచ్చిన అవగాహన, క్రిప్టోల వైపు వారి అడుగులు పెద్ద మార్పుగా పరిగణిస్తున్నట్లు ప్రముఖ క్రిప్టో ఎక్చేంజీ సంస్థ పేర్కొంది. ఒకప్పుడు ఇంట్రాడే ట్రేడింగ్ కోసం క్రిప్టోల్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు ప్రస్తుతం దానిని ఒక వ్యూహాత్మక దీర్ఘకాలిక అసెట్ క్లాస్ కింద పరిగణిస్తున్నట్లు వాలెట్ చేరికల్లో పెరుగుదల సూచిస్తోందని క్రిప్టో ఎక్చేంజీ వెల్లడించింది. ప్రస్తుతం వచ్చిన మార్పులు బిట్ కాయిన్ వేగంగా సంపద సృష్టికి పునాది స్తంభంగా మారుతుందనే లోతైన మార్కెట్ నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొంది. ఇటీవల బిట్ కాయిన్ తన టెక్నికల్ రెసిస్టెన్స్ లెవెల్ లక్షా10వేల డాలర్ల మార్కును అధిగమించడం మరింత ర్యాలీకి కారణంగా మారింది. దీనికి తోడు ఎథెరియం, సోలానా, కార్డానో,సుయి వంటి ఇతర కాయిన్స్ కూడా క్రిప్టో ఇన్వెస్టర్ల నుంచి మంచి ఆదరణను పొందుతున్నాయి. డేటా ప్రకారం ఈ యేడాది బలమైన ట్రెండ్ కొనసాగే అవకాశంఉందని ఊహించబడింది. ఈ క్రమంలో చిన్న చిన్న ఒడుదుడుకులు ఉన్నప్పటికీ క్రిప్టోల ప్రాభల్యం పెట్టుబడుల



ప్రపంచంలో సుస్థిరంగా ముందుకు సాగుతుందని కూడా భావిస్తోంది. ఈ క్రమంలో చాలా మంది ఇన్వెస్టర్లలో ఉండే అనుమానం బిట్‌కాయిన్ ర్యాలీ ఇంకెంత వరకు చేరుకుంటుంది అన్నదు. దీనికి జియోటస్ సిఇఒ విక్రమ్ సుబ్బురాజ్ అంచనాలను చూస్తే ఇకపై బిట్‌కాయిన్ ధర లక్షా35వేల డాలర్ల రేటు వద్ద నిరోధాన్ని ఎదుర్కొంటుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో క్రిప్టో ఇటిఎఫ్ పెట్టుబడులు పెరిగితే ఒక్కో బిట్‌కాయిన్ రేటు ఏకంగా లక్షా50వేల డాలర్ల వరకు చేరుకునే అవకాశం ఉందని కూడా విక్రమ్ చెబుతున్నారు.


# ఓలా ఎలక్ట్రిక్ నష్టం రూ.428కోట్లు

**ముంబై, జూలై 14:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.428 కోట్ల నికర నష్టాన్ని కంపెనీ నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.347 కోట్లతో పోలిస్తే నష్టం మరింత పెరిగింది. అయినప్పటికీ కంపెనీ షేర్లు రాణిస్తుండడం గమనార్హం. ఓలా నష్టాలు పెరిగినప్పటికీ.. లాభదాయకత దిశగా కంపెనీ అడుగులు వేస్తోందన్న సంకేతాలు స్టాక్‌లో పాజిటివ్ రియాక్షన్‌కు కారణమైంది. ఓలా ఎలక్ట్రిక్ గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1644 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఈ ఏడాది ఆ మొత్తం రూ.828 కోట్లకు తగ్గింది. అయితే, గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంతో (క్యూ4) పోలిస్తే ఈ మొత్తం పెరగడం ఓలా షేర్ల పెరుగుదలకు మరో కారణం. గత త్రైమాసికంలో రూ.611 కోట్లుగా ఉన్న ఆదాయం జూన్‌తో (క్యూ1) ముగిసిన త్రైమాసికానికి 35.5 శాతానికి పెరిగింది. క్యూ4లో 51,375 యూనిట్లను విక్రయించిన ఓలా, సమీక్షా త్రైమాసికంలో 68,192 యూనిట్లను విక్రయించినట్లు తెలిపింది. జూన్ నెలలో పాజిటివ్ ఎబీటా సాధించినట్లు కంపెనీ తెలిపింది. ప్రాజెక్ట్ లక్ష్యలో భాగంగా చేపట్టిన చర్యల వల్ల నిర్వహణ ఖర్చులు నెలకు రూ.178 కోట్ల నుంచి రూ.105 కోట్లకు తగ్గుముఖం పట్టాయని ఓలా పేర్కొంది. మొత్తం ఖర్చులు నెలకు రూ.150 కోట్లుగా ఉండగా.. రూ.130 కోట్లకు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3.25 లక్షల నుంచి 3.75 లక్షల వావానాలను విక్రయించాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని, తద్వారా రూ.4200 రూ.4700 కోట్ల ఆదాయం సమకూరుతుతుందని పేర్కొంది. క్యూ2 నుంచి తమ జనరేషన్3 స్కూటర్లకు పీఎల్ఐ ప్రయోజనాలు అందుతాయని, తద్వారా స్థూల మార్జిన్లు 3540 శాతం మేర పెరుగుతాయని అంచనా వేస్తోంది. పూర్తి ఏడాదికి 5 శాతం ఎబీటా సాధిస్తామని ధీమా వ్యక్తం చేసింది. ప్రస్తుతం అమ్ముడవుతున్న మొత్తం వాహనాల్లో జనరేషన్3 మోడళ్లే 80 శాతం వరకు ఉంటున్నాయని కంపెనీ తెలిపింది. ఈ స్కూటర్ల వల్ల మార్జిన్లు పెరగడంతో పాటు వారెంటీ క్లెయిమ్‌లు కూడా తగ్గుముఖం పడతాయని తెలిపింది. 200స్టోర్లలో ప్రస్తుతం రోడ్‌స్టర్ ఎక్స్ మోటార్ సైకిల్ లభిస్తోంది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 14:** దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజూ నష్టాల్లో ముగి శాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ట్రేడ్ వార్ భయాలు సూచీలను పడేశాయి. యూరోపియన్ యూనియన్, మెక్సికోపై ఆగస్టు 1 నుంచి 30 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించడం ఇందుకు కారణం. దీనికి తోడు త్రైమాసిక ఫలితాలు నిరుత్సాహకరంగా ఉండడం మరో కారణం. ముఖ్యంగా ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఈ క్రమంలోనే నిఫ్టీ 25,100 దిగువకు చేరింది. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ షేర్లు రాణించడం విశేషం. సెన్సెక్స్ ఉదయం 82,537.87 పాయింట్ల వద్ద స్వల్పలాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 82,010.38 వద్ద కనిష్ఠాన్ని తాకినసూచీ.. చివరికి247.01 పాయింట్ల నష్టంతో 82,253.46 వద్ద ముగిసింది. నిఫ్టీ 67.55 పాయింట్ల నష్టంతో 25,082.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఏషియన్ పెయింట్స్, టెక్‌మహీంద్రా, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎటర్నల్, టైటాన్, సన్‌ఫార్మా, ఐటీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.44 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,385 డాలర్ల వద్ద ట్రేడయింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps